www.manatelangana.news

Mana Telangana

మన తెలంగాణ

హైదరాబాద్ | సంపుటి 6 | సంచిక: 272 | శనివారం | 24 మార్చి, 2018

...అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం

Published from: **Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad**

పేజీలు: 12 + టాబ్లాయిడ్ | వెల రూ. 5.00





ఐదు వేల ఎకరాలకు ఒక క్లస్టర్ : గుత్తా సుఖేందర్‌రెడ్డి

మన తెలంగాణ/నల్లగొండ ప్రతినిధి : 5వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి, ఆ క్లస్టర్‌కు ఒక వ్యవసాయ అధికారిని నియమించి వారి ద్వారా ఆ క్లస్టర్‌కు సంబంధించిన రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మన్, ఎంపి గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని రైతు సమాఖ్య సమితి గ్రామ కో ఆర్డినేటర్ల ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టరేట్ కార్యాలయ ఉదయాదిత్య సమావేశ మందిరంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌తో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చేందుకు రైతు సమాఖ్య సమితీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతు వేదికల వద్ద భూసార పరీక్ష, మొబైల్ యూనిట్లను పెట్టి పరీక్షలు నిర్వహించేందుకు కూడా అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. గతంలో రైతులకు ఎరువుల కొరత ఉండేదని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రైతులపై ఎక్కువ శ్రద్ధ చూపడం వల్ల ముందుగానే ఎరువులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర గౌరవ్ ఉప్పల్, జిల్లా రైతు సమాఖ్య సమితి అధ్యక్షులు రామ్‌చందర్‌నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి.నర్సింహ్మారావు, అధికారులు పాల్గొన్నారు.



శంషాబాద్ ఎయిర్‌పోర్టు దశాబ్ది ఉత్సవాలు





ప్రారంభించిన ముఖ్యమంత్రి కెసిఆర్

4650 కోట్లతో 'ఎయిర్‌పోర్టు ఎక్స్‌ప్రెస్' మెట్రోరైల్ కనెక్టివిటీ : మంత్రి కెటిఆర్ వెల్లడి

మన తెలంగాణ / హైదరాబాద్ : శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి హైదరాబాద్ మెట్రో రైల్ మార్గాన్ని నిర్మించనున్నామని, ఇందుకోసం రూ. 4,650 కోట్లను ఖర్చు చేయనున్నట్లు పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ తెలిపారు. ప్రస్తుతం నగరంలో నడుస్తున్న హైదరాబాద్ మెట్రో రైల్ మూడు మార్గాలను విమానాశ్రయానికి నడిచే 'ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ కనెక్టివిటీ'తో అనుసంధానించనున్నామని తెలిపారు. రెండేళ్ల వ్యవధిలోనే ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ కనెక్టివిటీని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వినియోగంలోకి వచ్చి పదేళ్ళు పూర్తయిన సందర్భంగా శుక్రవారం సాయంత్రం జరిగిన 'దశాబ్ది ఉత్సవాల'లో కెటిఆర్ పై విధంగా తెలిపారు. విమానాశ్రయానికి నిమిషాల్లోనే చేరుకునే విధంగా రహదారులను కూడా అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. విమానాశ్రయం పరిసర ప్రాంతాలు వివిధ రకాలుగా అభివృద్ధి చెందుతున్నాయని, నూతన పరిశ్రమలు చాలా వస్తున్నాయని, సమీప భవిష్యత్తులో హెచ్‌ఎండిఏ సంయుక్త సహకారంతో ఒక 'డ్రై పోర్టు'ను ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదన కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉందని, త్వరలోనే దీనిపై ప్రభుత్వం ప్రకటన చేస్తుందన్నారు.

మెగా ఎగ్జిబిషన్ కన్వెన్షన్ సెంటర్‌కు సిఎం శంకుస్థాపన :

శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి కెసిఆర్ విమానాశ్రయం విస్తరణ పథకానికి పునాదిరాయి వేశారు. మెగా ఎగ్జిబిషన్ కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మంత్రి కెటిఆర్, జిఎంఆర్ గ్రూపు ఛైర్మన్ జి మల్లికార్జునరావు, కేంద్ర పౌరవిమానయాన శాఖ కార్యదర్శి రాజీవ్ చౌబే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జోషి, ఎంపి, ఎంఎల్‌ఏలు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ ప్రసంగిస్తూ, శంషాబాద్ విమానాశ్రయం పదేళ్లు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని, ప్రతి ఏటా 18 మిలియన్ల ప్రయాణికులను వారివారి గమ్యస్థానాలకు చేరుస్తోందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో హైదరాబాద్ అనతికాలంలోనే శరవేగంగా అభివృద్ధి చెందిందని, పౌర విమానయాన రంగం కూడా వృద్ధి చెందిందని, ఇటీవలే 'వింగ్స్ ఇండియా' ఏవియేషన్ సదస్సు కూడా విజయవంతంగా జరిగిందని కెటిఆర్ గుర్తుచేశారు. పౌర విమానయాన రంగ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ప్రస్తుతం ఎయిర్ ట్రాఫిక్ ఫ్యూయల్ (ఏటిఎఫ్)పై 16%గా ఉన్న 'వ్యాట్' ను ఒక శాతం తగ్గిస్తామని తెలిపారు. అంతర్జాతీయ ఉత్తమ విమానాశ్రయాల్లో తొలి ఎనిమిదింటిలో హైదరాబాద్ విమానాశ్రయం ఒకటిగా ఎంపిక కావడం, ఇప్పుడు దాన్ని 40 మిలియన్ ప్రయాణీకులను తట్టుకునేలా విస్తరింపజేయడానికి జిఎంఆర్ గ్రూపు ప్రణాళిక రూపొందించడం అభినందనీయమని కెటిఆర్ వ్యాఖ్యానించారు.

ఎయిర్‌పోర్ట్ సిటీకి అంకురార్పణ :

జిఎంఆర్ గ్రూప్ సంస్థల ఛైర్మన్ జిఎం రావు మాట్లాడుతూ 'పిపిపి' విధానంలో భారతదేశపు మొట్టమొదటి గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టు శంషాబాద్ ఎయిర్‌పోర్టేనని, బంగారు తెలంగాణగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు.

హైదరాబాద్ ఎయిర్‌పోర్టు స్థిరంగా వృద్ధి చెందడంతో పాటు సేవల నాణ్యత, నిర్వహణలో రాజీపడబోమన్నారు. అందుకే శంషాబాద్ ఎయిర్ పోర్టు అంతర్జాతీయంగా టాప్ –3 ఎయిర్‌పోర్టుల్లో ఒకటిగా నిలిచిందన్నారు. గడచిన పదేళ్ల ప్రయాణంలో హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు అతి చిన్న ట్రావెల్ పాయింట్ నుండి ఓ భారీ ఎయిర్‌పోర్టు స్థాయికి ఎదిగిందన్నారు. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణను పరిపూర్ణం చేసేందుకు ఇప్పుడు హైదరాబాద్ ఎయిర్‌పోర్టు సిటీని సైతం ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. భారతదేశపు మొట్టమొదటి స్మార్ట్ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు సిటీ కూడా ఇదేనని, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ద్వారా శంషాబాద్ ఎయిర్‌పోర్టు చుట్టుపక్కల ప్రాంతాల్లోనే కాకుండా సిరిసిల్లతో పాటు ఇతర జిల్లాల్లోనూ విద్యార్థులకు విద్యాభ్యాసం, ఇతర సామాజిక కార్యక్రమాల్లో తమ వంతు సేవలనందిస్తామన్నారు. జిఎంఆర్ ఫౌండేషన్ నిర్వహించే శిక్షణా కార్యక్రమాలకు సంబంధించి మూడు అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకుంటున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి కె. తారక రామారావు , రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర రెడ్డి, రాజేంద్రనగర్ ఎంఎల్‌ఏ ప్రకాశ్ గౌడ్, మహేశ్వరం ఎంఎల్‌ఏ తీగల కృష్ణారెడ్డి తదితరులు హాజరయ్యారు.

పార్టీ ఫిరాయింపులకు కారణమదే

మన తెలంగాణ / హైదరాబాద్ : టిఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఎంఎల్‌ఏల పార్టీ ఫిరాయింపులకు కారణమని సిఎం కెసిఆర్ చెప్పడం ఆయన నైతిక రాజకీయ పతనానికి నిదర్శనమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. అధికారం, ధనబలంతోనే ఎంఎల్‌ఏల పార్టీ ఫిరాయింపులు జరిగాయని ఆయన ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. రాజ్యసభ ఎన్నికలలో అధికారిక ప్రకటన ప్రకారం ఇప్పటికీ ఫిరాయింపుదారులందరూ వారు గెలిచిన పార్టీల పేరుతోనే కొనసాగడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి రాజకీయ అనైతిక చర్యలకు మూల్యం చెల్లించకతప్పదని, ఇందుకోసం ప్రజాస్వామ్య పరిరక్షణకు తెలంగాణవాదులు నడుం బిగించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వివిధ పార్టీల నుండి 30 శాతం మంది ఎంఎల్‌ఏలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టులాంటిదన్నారు.

దుబాయ్‌లో సిద్దిపేటవాసి మృతి

మంత్రి చొరవతో స్వస్థలానికి మృతదేహం

మన తెలంగాణ/సిద్దిపేట టౌన్ : సిద్దిపేట కాళ్లకుంట కాలనీకి చెందిన వడ్లూరి బాలయ్య(50) దుబాయ్‌లో గుండెపోటుతో వారం రోజుల క్రితం మృతి చెందాడు. విషయం మంత్రి హరీశ్‌రావుకు తెలియడంతో వెంటనే స్పందించడమే కాకుండా ఎంతో చొరవ చూపి అధికారులతో మాట్లాడి బాలయ్య మృతదేహాన్ని సిద్దిపేటకు రప్పించారు. శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు.

సిద్దిపేట మున్సిపల్ సిగలో మరో మణిహారం

మన తెలంగాణ/సిద్దిపేట ప్రతినిధి : స్పెషల్ గ్రేడ్ మునిసిపాల్టీ సిద్దిపేటకు మరో అరుదైన గౌరవం లభించింది. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణతో పాటు తడి, పొడి చెత్త విడిగా సేకరణపై అవగాహన కల్పిస్తున్నందుకు మునిసిపాల్టీకి చెందిన శ్రీసాయితేజ స్లమ్ సమాఖ్యకు ఎస్‌ఎల్‌ఎఫ్ ఎక్స్‌లెన్స్ జాతీయ పురస్కారం లభించింది. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి హర్దీవ్ సింగ్‌పురి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

నేరాల తగ్గుదలకు జైళ్లశాఖ నూతన సంస్కరణలు

మన తెలంగాణ/మాదన్నపేట్ : తెలంగాణ జైళ్లశాఖ మరో 100 పెట్రోల్ బంక్‌లను, వెయ్యి గ్రామాల్లో జైళ్లశాఖ తయారు చేసిన వస్తువుల ఔట్‌లేట్‌లను ఏర్పాటు చేసి 3వేల ఉద్యోగాలను కల్పిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర జైళ్లశాఖ డిజి వినయ్‌కుమార్ సింగ్ శుక్రవారం విలేకరులకు తెలిపారు.

www.manatelangana.news
Mana Telangana

మన తెలంగాణ

హైదరాబాద్ | సంపుటి 6 | సంచిక: 272 | శనివారం | 24 మార్చి, 2018

...అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం

Published from: **Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad**

పేజీలు: 12 + టాబ్లాయిడ్ | వెల రూ. 5.00

పంచాంగం

శ్రీచాంద్రమాన
విళంబినామ సంవత్సరం
ఉత్తరాయణం, వసంత ఋతువు
చైత్ర మాసం
తిథి శుక్ల సప్తమి ఉ.9.54 వరకు
తదుపరి అష్టమి
నక్షత్రం మృగశిర ప.3.35 వరకు
తదుపరి ఆరుద్ర
వర్జ్యం రా.11.24-12.54 వరకు
దుర్ముహూర్తం
ఉ.6.02- 7.39 వరకు
రాహుకాలం
ఉ.9.00-10.30 వరకు
యమగండం ప.1.30-3.00 వరకు
శుభ సమయాలు లేవు

త్రీఆర్‌ఎస్

మూడూ గులాబీలే


బండా ప్రకాశ్ (33ఓట్లు)


సంతోష్ కుమార్ (32 ఓట్లు)


లింగయ్య యాదవ్ (32 ఓట్లు)

రాజ్యసభ ఎన్నికల్లో ఎదురులేని విజయం

కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్ ఓటమి



మన తెలంగాణ/ హైదరాబాద్ : మూడు రాజ్యసభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో టిఆర్‌ఎస్ అభ్యర్థులు విజయదుంధుభి మోగించారు. కాంగ్రెస్ అభ్యర్థిపై ముగ్గురూ భారీ విజయం సాధించారు. ఉద్యమకాలం నుండి అధినేత వెన్నంటే ఉన్న టిఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి జోగినిపల్లి సంతోష్‌కుమార్‌తో పాటు, బండా ప్రకాశ్, బడుగుల లింగయ్య యాదవ్‌లు రాజ్యసభ సభ్యులుగా శుక్రవారం ఎన్నికయ్యారు. వీరికి ఎంపిలుగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ వి.నరసింహాచార్యులు సర్టిఫికెట్‌ను అందజేశారు. కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్ కంటే టిఆర్‌ఎస్ అభ్యర్థులు మూడింతలకు పైగా ఓట్లు సాధించారు. మొత్తం 117 ఓట్లు ఉండగా, 108ఓట్లు పోలయ్యాయి. ఇందులో స్వతంత్ర సభ్యుడు దొంతి మాధవరెడ్డి ఓటు చెల్లదని ఎన్నికల సంఘం నిర్ధారించింది. దీంతో చెల్లిన 107ఓట్లలో గెలుపు కోటా కింది 27 ఓట్లను నిర్ధారించారు. టిఆర్‌ఎస్ అభ్యర్థుల్లో బండా ప్రకాశ్‌కు 33 ఓట్లు, సంతోష్ కుమార్‌కు 32 ఓట్లు, బడుగుల లింగయ్య యాదవ్‌కు 32 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌కు కేవలం పది ఓట్లే లభించడంతో ఓటమి పాలయ్యారు. బరిలో ఉన్న నలుగురు అభ్యర్థులకూ మొదటి ప్రాధాన్యత ఓట్లే లభించాయి. ఈ గెలుపుతో రాజ్యసభలో టిఆర్‌ఎస్ బలం రెట్టింపైంది. ప్రస్తుతం పెద్దల సభలో టిఆర్‌ఎస్‌కు ముగ్గురు ఎంపిలు ఉండగా, వారికి మరో ముగ్గురు తోడవడంతో ఆ సంఖ్య ఆరుకు చేరుకుంది.

తొలి ఓటు ఈటల, తుది ఓటు జీవన్‌రెడ్డి :అటు శాసనసభ కొనసాగుతుండడం, మరోవైపు కమిటీ హాల్‌లో ఓటింగ్ జరగడంతో శాసనసభ ప్రాంగణమంతా శుక్రవారం తరువాయి 6లో

ఆప్ ఖుష్

20 మంది ఆప్ ఎంఎల్‌ఎలపై వేటును రద్దు చేసిన ఢిల్లీ హైకోర్టు

- ఎన్నికల సంఘం సిఫార్సును తీవ్రంగా తప్పపట్టిన ఉన్నత న్యాయస్థానం
- సహజ న్యాయ సూత్రానికి విఘాతం కలిగిందని వ్యాఖ్య
- కేంద్రం నోటిఫికేషన్ అనుచితమని మొట్టికాయ



న్యూఢిల్లీ : లాభదాయక పదవుల కేసులో 20 మంది ఆప్ ఎమ్మెల్యేలకు ఊరట దక్కింది. వారి అనర్హత వేటు ఉత్తర్వులను కొట్టివేస్తున్నట్లు ఢిల్లీ హైకోర్టు శుక్రవారం తెలిపింది. వారిపై వచ్చిన ఆఫీసు ఆఫ్ ప్రాఫిట్ కేసులను తిరిగి విచారించాలని హైకోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. లాభదాయక పదవులు పొందారనే కారణం తో ఎమ్మెల్యేలపై వేటు కు కేంద్రం వెలువరించిన నోటిఫికేషన్ అనుచితం అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ అనర్హత నిర్ణయం చట్టపరంగా చెడు సంప్రదాయంగా ఉంటుందని న్యాయమూర్తులు తరువాయి 6లో

20 నుంచి పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ

మన తెలంగాణ/ హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన విజయవంతం అయ్యిందని, ఏప్రిల్ 20 నుంచి పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు డిప్యూటీ సిఎం మహమూద్ అలీ తెలిపారు. శుక్రవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు శ్రీనివాస్ గౌడ్, విద్యాసాగరరావు, కౌసర్ మొహియుద్దీన్, రమేష్ తదితరులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, భద్రతా ప్రమాణాలతో పాసుపుస్తకాలను తయారు చేస్తున్నామని, దేవాదాయ, వక్ఫ్ బోర్డుకు చెందిన భూములను ఎవరు సాగు చేస్తున్నా వక్ఫ్ బోర్డు సంస్థ,ఆయా దేవాలయాలను మాత్రమే పట్టాదారుగా నమోదు చేస్తామన్నారు. భూరికార్డుల సమగ్ర సర్వేను ముఖ్యమంత్రి కెసిఆర్ తరువాయి 6లో

కాంగ్రెస్ పార్టీ అవిశ్వాసం



- మోడీ ప్రభుత్వంపై 27న అవిశ్వాస తీర్మానానికి స్పీకర్‌కు నోటీసు అందజేసిన ఖర్గే
- చర్చకు వచ్చి తీరుతుందని ధీమా
- ప్రధానికి ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదని విమర్శ

మనతెలంగాణ/న్యూఢిల్లీ: మోడీ ప్రభుత్వంపై ఈ నెల 27న కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడానికి సిద్ధమయింది. తీర్మానానికి సంబంధించి అనుమతి కోరుతూ స్పీకర్ సుమిత్రా మహాజన్‌కు మల్లికార్జున ఖర్గే నోటీసులు అందించారు. ఆ తరువాత కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జె.డి.శీలం మాట్లాడుతూ తాము పెట్టబోయే అవిశ్వాస తీర్మానం చర్చకు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదని విమర్శించారు.కావాలనే అవిశ్వాస తీర్మానాలు సభలో చర్చకు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. బయట సభల్లో గొప్పగా నీతులు చెప్పే మోదీ సభా సంప్రదాయాల్ని ఎందుకు గౌరవించడం లేదని మండిపడ్డారు. అదెవిధంగా మోడీ తరువాయి 6లో

కార్తికి బెయిల్ మంజూరు 10


టోటెం డైరెక్టర్ల అరెస్టు, డిసి ఎండిపై సిబిఐ కేసు 6

కుంచెపోటు



ఆ లోక్‌పాల్ గాయాలు మాకింకా మానలేదు, జర జాగ్రత్త..!

" వెలిగే దీపమే ఇతర దీపాలను వెలిగించినట్టు, నిరంతరం నేర్చుకునేవారే ఇతరులకు జ్ఞానాన్ని పంచగలరు.
– రవీంద్రనాథ్ ఠాగూర్ "



ఎస్‌సి, ఎస్‌టి చట్టం నిర్వీర్యం కారాదు

సంపాదకీయం

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల(అత్యాచారాల నిరోధక చట్టం) 1989ను సంబంధిత తరగతులు వ్యక్తిగత కక్ష సాధింపులకు, ప్రత్యర్థులను వేధించటానికై విరివిగా దుర్వినియోగం చేస్తున్నారన్న అభియోగంతో సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఏకీభవిస్తూ కొద్దిరోజుల క్రితం ఇచ్చిన తీర్పు దురదృష్టకరమైంది. ఫిర్యాదులనుంచి పబ్లిక్ సర్వెంట్స్‌ను రక్షించే నిమిత్తం చట్టంలోని సెక్షన్ 18ని సవరించాలని ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై రాజకీయపక్షాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఆ తీర్పుపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవు పిటిషన్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. దుర్వినియోగం పేరుతో చట్టం కోరలు తొలగించిన తీర్పుపై కాంగ్రెస్ పార్టీ వెంటనే స్పందించింది. ఆ తీర్పును త్రోసిపుచ్చుతూ పార్లమెంట్ చట్టం చేయాలని కర్నాటక ఎన్నికల పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. అటు తర్వాత బిజెపి ఎంపిల బృందమొకటి న్యాయశాఖమంత్రిని కలిసి రెవ్యూపిటిషన్ కోరాయి.

ఏ సామాజిక పరిస్థితుల నేపథ్యంలో ఎస్‌సి/ఎస్‌టి(అత్యాచారాల నిరోధక)చట్టం ఆమోదించబడిందో, ఆ పరిస్థితుల్లో గుణాత్మక మార్పు వచ్చిందా, లేదా అని తులనాత్మక సమీక్ష చేయకుండా, కేవలం దుర్వినియోగం జరుగుతుందనే పేరుతో చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న తీర్పు ఆమోదయోగ్యం కాదు. అదే కొలమానమైతే అనేక చట్టాలను సవరించటమో, రద్దు పరచటమో చేయాల్సి ఉంటుంది. చట్టంలోని సెక్షన్ 18 నిందితులకు యాంటిసిపేటరీ బెయిలును నిషేధించింది. అయితే ఆ నిషేధం సంపూర్ణమైంది కాదని, ప్రాథమికంగా నేరారోపణలు బలంగా లేనివారికి ముందస్తు బెయిల్ ఇవ్వవచ్చునని కోర్టు భావించింది. అంతేగాక దళితునిపై లేక గిరిజనునిపై అత్యాచారం జరిగిందన్న ఫిర్యాదు అందినంతమాత్రాన నిందితుణ్ణి అరెస్టు చేయరాదంది. నిందితులు ప్రభుత్వోద్యోగులైతే నియమిత అథారిటీ నుంచి లిఖితపూర్వక అనుమతి పొందకుండా అరెస్టు చేయరాదంది. అదే ప్రైవేటు వ్యక్తులైతే, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ నుంచి అట్టి అరెస్టుకు ఆమోదం ఉండాలంది. చట్టానికి ఈ విధమైన సవరణ చేసినట్లయితే అది ఎవరికి అనుకూలిస్తుందో ఊహించటం కష్టం కాదు. చట్టం అమలు తీరును పరిశీలించినట్లయితే క్రిమినల్ కేసుల్లో 90శాతం న్యాయస్థానాల స్క్రూటినీకి నిలవక కొట్టివేయబడుతున్నాయి. ఇందుకు ముఖ్య కారణం దర్యాప్తు చేసే పోలీసు వ్యవస్థ నిర్లక్ష్యం, తాత్సారం, పక్షపాతం, అవినీతి. దళితులను, గిరిజనులను కొట్టేది, తిట్టేది, హత్యచేసేది, మానభంగాలకు పాల్పడేది, సాంఘిక బహిష్కరణకు గురిచేసేది సాధారణంగా కులాధిక్యత నరనరాన జీర్ణించిన అగ్రవర్ణాలు, వారిని అనుసరించే కొందరు బిసిలు. రాజకీయ వ్యవస్థపై వారి పట్టు, పోలీసు అధికారులతో వారీ దోస్తీ లోకవిదితం. తరతరాలుగా కులవివక్షకు గురవుతూ, అణచివేతకు గురవుతూ, అవకాశాలకు దూరంగా ఉంచబడిన దళితులు, గిరిజనులు అటువంటి ఆధిక్యపెత్తందారీ వ్యవస్థతో పోరాడి నెగ్గుకు రాగలరా? అయితే రిజర్వేషన్‌లు, ఇతరత్రా ప్రోత్సాహంవల్ల ఆ తరగతుల్లో విద్యావంతులు, ఉద్యోగులు పెరుగుతున్నారు. వారు తమ తాతలు, తండ్రుల్లా అణిగిమణిగి జీవించటానికి సిద్ధంగా లేరు. అత్యాచారాలపై పోరాడదలచిన ఈ తరంవారికి చట్టం అండగా ఉంది. చట్టం దుర్వినియోగం కావటం లేదని చెప్పటం మా ఉద్దేశం కాదు. అయితే బలహీనుల పక్షాన నిలబడాల్సిన చట్టం కోరలు పీకేస్తే దాని ప్రయోజనం నిర్వీర్యమవుతుంది. సామాజిక అణచివేతలు, అత్యాచారాలు నిర్భయమవుతాయి.

సామాజికంగా పూర్తి న్యాయం చేయలేకపోయినా దౌర్జన్యాలకు, దురాగతాలకు కొంతలో కొంత నిరోధకంగా పనిచేస్తున్న చట్టాన్ని పటిష్టం చేయాలిగాని దుర్బలం చేయటం తగదు. దళితులు, ఆదివాసీలపై కొత్తరకం వివక్ష, నేరాలను ఈ చట్టం కిందకు తెస్తూ2015లో చట్టాన్ని సవరించటం గుర్తు చేసుకోదగింది. బలవంతుల దాష్టీకాలనుంచి బలహీనులకు రక్షణ కల్పించే చట్టాన్ని యథాతథంగా కొనసాగించే నిమిత్తం కేంద్రప్రభుత్వం సుప్రీంకోర్టు ముందు రెవ్యూ పిటిషన్ దాఖలు చేయాలి. సీనియర్ న్యాయవాదులతో బలమైన వాదనలతో కోర్టును మెప్పించి ద్విసభ్య ధర్మాసనం తీర్పును రద్దు చేయించాలి లేదా పార్లమెంటు చట్టం ద్వారా ఆ తీర్పును రద్దు చేయాలి.


ఆధార్ డేటా సురక్షితమేనా?

చూపు

కేంబ్రిడ్జ్ అనలిటికా స్కాండల్ బయటపడిన తర్వాత కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ తీవ్రస్వరంతో ఫేస్‌బుక్ సియిఒ మార్క్ జుకర్ బెర్గ్ కు హెచ్చరికలు జారీ చేశారు. భారతీయులకు సంబంధించిన డాటా లీకేజి, దొంగతనం ఏదన్నా జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుంది జాగ్రత్త అన్నారు. ఈ హెచ్చరికలు విన్న నెటిజన్లు విరగబడి నవ్వుకుంటున్నారు. ఇటాలియన్ మెరైన్ల విషయంలో ప్రభుత్వం ఏం చేసింది? స్విస్ బ్యాంకుల్లో నల్లడబ్బు విషయంలో ఏం చేసింది? పనామా లీక్స్ విషయంలో ఏం చేసింది? విజయ్ మాల్యా ఎక్కడ? లలిత్ మోడీ ఏమయ్యాడు? నీరవ్ మోడీ ఏం చేస్తున్నాడు? వంటి ప్రశ్నలు అడుగుతున్నారు.

కేంబ్రిడ్జ్ ఎనలిటికా అమెరికా ఎన్నికల్లో 5 కోట్ల మంది ఓటర్ల ప్రొఫైలింగ్ చేయడం ద్వారా ట్రంప్ ఎంపికవ్వడానికి అవసరమైన వ్యూహాలతో ప్రచారం చేసింది. విజయాలు సాధించానని చెప్పుకుంది. బీహారులో 2010 ఎన్నికల్లో కూడా జనతాదళ్ (యు) కోసం పనిచేసినట్లు చెప్పుకుంది. జనతాదళ్ (యు) అప్పుడు కూడా బిజెపికి మిత్రపక్షమే అన్నది మరిచిపోరాదు. కాంగ్రెసు, బిజెపి పార్టీలు ఆరోపణలు చేసుకుంటున్నాయి. కేంబ్రిడ్జ్ ఎనలిటికాను కాంగ్రెసు 2019 ఎన్నికల్లో ఉపయోగించుకోవాలనుకుంటుందని రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. ఆయన వద్ద ఉన్న ఆధారాలు కేవలం కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు. కాని విచిత్రమేమంటే కేంబ్రిడ్జ్ ఎనలిటికాకు భారతదేశంలో పనిచేసి పెట్టే ఓవ్లెనో బిజినెస్ ఇంటిలిజెన్స్ సంస్థ క్లయింటుల్లో బిజెపి కూడా ఉంది. ఆ సంస్థకు అధిపతి అమ్రిష్ త్యాగి. ఈయన జనతాదళ్ (యు) నాయకుడు కెసి త్యాగి కుమారుడు. బిజెపి ఆరోపణలను కాంగ్రెసు తిప్పికొడుతు బిజెపి అబద్దాలు ప్రచారం చేస్తుందని ఆరోపించింది. కేంబ్రిడ్జ్ అనలిటికా స్వయంగా 2010లో బిజెపి, జనతాదళ్ (యు)ల కోసం పనిచేశానని చెప్పుకుంది. అలా అని కాంగ్రెసుకు ఈ వ్యవహారంతో అస్సలు సంబంధం లేదనుకుంటే పొరబాటు. ఈ కంపెనీ క్లయింటుల జాబితాలో కాంగ్రెసు కూడా ఉంది. అసలు సమస్యతో సంబంధం లేని విచిత్రమైన, హాస్యాస్పదమైన మాటలు కూడా రాజకీయ నాయకులు ప్రజలను మభ్యపెట్టడానికి చెబుతుంటారు. రవిశంకర్ ప్రసాద్ పనిలో పనిగా రాహుల్ గాంధీ ట్విట్టర్ ఫాలోవర్లు ఈ మధ్య పెరిగారని దానికి కారణం కేంబ్రిడ్జి ఎనలిటికా కావచ్చంటూ మాట్లాడడం చాలా పెద్ద జోక్. కేంబ్రిడ్జ్ ఎనలిటికా ట్విట్టర్ ఫాలోవర్లను, ఫేక్ ఫాలోవర్లను సంపాదించి పెట్టే పని చేస్తుందా? బిజెపి కొన్ని ప్రశ్నలు కాంగ్రెసును అడిగి వాటికి జవాబులు చెప్పమంటుంది. కాంగ్రెసు కొన్ని ప్రశ్నలు బిజెపి ని అడిగి వాటికి జవాబు చెప్పమంటుంది. ఎవ్వరూ జవాబులు చెప్పరు.

భారతదేశంలో రాజకీయ చర్చలన్నీ ఇలాగే ముగుస్తుంటాయి. అసలు సమస్య పరిష్కారం కోసం కాదు, ప్రజలను మభ్యపుచ్చడానికి ప్రయత్నించడం, సమస్యపై తాత్కాలిక పూతలు రాసి మరుగున పడేలా చేయడమే జరుగుతుంది. ఎందుకంటే సమస్యను పరిష్కరించడం కష్టమే కాదు, దాని వల్ల రాజకీయ ప్రయోజనాలేవీ కనబడనపుడు ఈ పార్టీలు సమస్యను పక్కదారి పట్టించి తమ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తాయి. కేంబ్రిడ్జ్ ఎనలిటికా విషయంలో బిజెపి కాంగ్రెసులు చేస్తున్నది ఇదే. అమెరికా ఎన్నికల్లో ఫేస్ బుక్ ద్వారా కేంబ్రిడ్జి ఎనలిటికా సేకరించిన సమాచారాన్ని ఎన్నికల ప్రచారానికి ఉపయోగించుకున్న పద్ధతి అనైతికమన్న ఆరోపణల నేపథ్యంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సాటిలేని సేవలు అందిస్తామని చెబుతున్న వారందరి మాటలను అనుమానించవలసి ఉంటుంది. ఫేస్ బుక్ నుంచి సమాచారాన్ని కేంబ్రిడ్జి ఎనలిటికా అక్రమ మార్గాల ద్వారా సంపాదించలేదు. చట్టబద్ధమైన పద్ధతుల్లోనే సంపాదించుకుంది. ఉపయోగించిన తీరే అనైతికమన్న ఆరోపణలు. అమెరికాలో ఆన్‌లైన్ వాడకం చాలా ఎక్కువ. సోషల్ మీడియా వాడకం చాలా ఎక్కువ. ఫేస్ బుక్ వాడే వాళ్ళు చాలా ఎక్కువ. అక్కడ ఓటర్లందరి పర్సనల్ వివరాలు ఫేస్ బుక్కులో దొరికిపోతాయి.



కాని భారతదేశంలో పరిస్థితి వేరు. ఇక్కడ నిరక్షరాస్యత ఎక్కువ. ఇంటర్నెట్ వాడకం అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల కన్నా చాలా తక్కువ. గ్రామీణ ప్రాంతాల్లో మరీ తక్కువ. ఇటీవలి కాలంలో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వాడకం భారతదేశంలోనూ పెరిగినప్పటికీ, దేశంలోని అధిక జనాభాను ప్రభావితం చేసే స్థాయిలో లేదు. అమెరికా మాదిరి పరిస్థితి ఇక్కడ లేదు. కేంబ్రిడ్జ్ ఎనలిటికా ఇక్కడ చేశానని చెప్పుకుంటున్న ఒకే ఒక్క ఎన్నికల వ్యూహనిర్మాణం 2010 బీహారు ఎన్నికలు. అంతకు మించి కేంబ్రిడ్జి ఎనలిటికా భారతదేశంలో చొచ్చుకు వచ్చిందేమీ లేదు. ఫేస్ బుక్ కారణంగా భారతదేశంలో పౌరుల వ్యక్తిగత వివరాల సమాచారం ఈ కంపెనీలు సంపాదిస్తున్న మాట నిజమే కాని, అలా లభించే సమాచారం భారత ఓటర్ల సంఖ్యతో పోల్చుకుంటే చాలా తక్కువ.

పౌరులకు అసలు వ్యక్తిగత గోప్యతా హక్కు అనేది మౌలిక హక్కే కాదని సుప్రీంకోర్టులో కేంద్రప్రభుత్వం వాదించింది. ఆధార్‌ద్వారా ప్రభుత్వం పౌరుల వ్యక్తిగత సమాచారం గుప్పెట్లో పెట్టుకొంటున్నదన్న దానికి పార్లమెంటులో ఆర్థికమంత్రి అయితే ఏంటన్నట్లు మాట్లాడారు. అసలు పౌరులకు తమ శరీరంపై మౌలికమైన హక్కేమీ ఉండదని ఈ దేశ అటార్నీ జనరల్ గా రోహ్తగీ సుప్రీంకోర్టులో ఈ ప్రభుత్వం అభిప్రాయాలను ప్రకటించారు. దేశంలో డాటా ప్రొటెక్షన్ పరిస్థితేమిటంటే, ఆధార్ డాటా చాలా భద్రంగా ఉందని ప్రభుత్వం చెప్పిన కొంతకాలానికే గత సంవత్సరం ట్రిబ్యూన్ పత్రిక ఈ ప్రకటనలోని డొల్లతనాన్ని బయటపెట్టింది. ఐదొందల రూపాయలిస్తే చాలు ఎవరి ఆధార్ వివరాలైనా కొనుక్కోవచ్చని వాట్సప్ వేదికగా నడుస్తున్న రాకెట్ గురించి బయటపెట్టింది. అలాగే ఆధార్ యూజర్ల వ్యక్తిగత వివరాలను దాదాపు 200 ప్రభుత్వ వెబ్ సైటుల్లో హ్యాకర్లు పోస్టు చేసిన సంఘటన కూడా ఉంది.

ఆధార్ డాటా ప్రభుత్వం ఎంత భద్రంగా దాచిపెడుతుందో చెప్పడానికి మన అటార్నీ జనరల్ వేణుగోపాల్ గారు సుప్రీంకోర్టులో చెప్పిన మాటలు విని నెటిజన్లు విరగబడి నవ్వుకుంటున్నారు. 13 అడుగుల ఎత్తు, ఐదడుగుల వెడల్పున్న బలమైన గోడల మధ్య ఆధార్ డాటాను దాచి పెట్టారంట. ఈయనగారు ఫైర్ వాల్ కు ఫిజికల్ వాల్ కు మధ్య తేడా తెలియకుండా చేసిన వ్యాఖ్యలివి. దశాబ్దకాలంగా ఆధార్ డాటా సేకరిస్తున్న ప్రభుత్వం అందులోని వ్యక్తిగత సమాచారానికి ఇప్పటి వరకు బలమైన భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు కనిపించడం లేదు. ఒకవైపు అటార్నీ గారు ఆధార్ డాటాను మేం బలమైన గోడల మధ్య భద్రంగా దాచేశామని చెప్పిన రోజునే మన కేంద్రమంత్రి రవిశంకర్ గారు ఫేస్ బుక్ అధిపతికి హెచ్చరికలు కూడా జారీ చేశారు.

* ఉమైర్

టిడిపి గడుసుతనం



టంకశాల అశోక్
9848191767

లోక్‌సభలో తమ అవిశ్వాస తీర్మానం చర్చకు రానందుకు తెలుగుదేశం పార్టీ వారు టిఆర్ఎస్‌ను నిందించటం కేవలం గడుసుతనం. వారికి తమ తీర్మానం చర్చకు రావాలనే ఆతురత ఉండటాన్ని అర్థం చేసుకోవచ్చు. కాని అదే సమయంలో ఇతర రాష్ట్రాలకు, పార్టీలకు తమ సమస్యల గురించి అంతే ఆతురత ఉంటుందన్నది వారు అర్థం చేసుకోలేని విషయమా? ఎంత మాత్రం కాదు. అయినప్పటికీ టిఆర్ఎస్‌నుగాని, అన్నా డిఎంకెను గాని నిందించటంలో కనిపించేది వారి స్వార్థం. టిడిపి ఒక్కటే కాదు. సీమాంధ్ర ధనిక వర్గాలు మొదటినుంచి కూడా ప్రపంచంలో అన్నీ తమ ప్రయోజనాలకు అనుగుణంగా జరగాలని, అందరూ వారి అవసరాలను వదులుకుని తమకు అనుకూలంగా నడుచుకోవాలని ఆలోచించటం మామూలూ పోయింది. ఆ విధమైన స్వభావం నేటికీ మారలేదు. పైగా హోదా, ప్యాకేజీ విషయమై స్వయంగా వారే రకరకాల డ్రామాలు ఆడుతున్నారు గతం నుండి కూడా.

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామన్న బిజెపి ఇపుడది సాధ్యం కాదంటున్నది గనుక నరేంద్రమోడీ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానానికి నోటీ సు ఇచ్చింది తెలుగుదేశం. దీనంతటిలో మనకు పేచీ ఉండవలసింది ఏమీ లేదు. పైగా, ఆ రాష్ట్రానికి ప్రత్యే క హోదా ఇవ్వటమే సమంజసమని టిఆర్ఎస్ బహిరంగంగా మద్దతు ప్రకటించగా, తెలంగాణకు చెందిన ఇతర వర్గాలు కూడా సానుభూతి చూపుతున్నాయి. ఇది, టిడిపి అవిశ్వాస తీర్మానాన్ని ఇవ్వ టం కన్న, ప్రస్తుత పార్లమెంటు సమావేశాలు మొదలుకావటం కన్నా ముందునుంచీ ఉన్న వైఖరి. వాస్తవానికి ఉమ్మడి రాష్ట్ర విభజన జరిగి నాలుగు సంవత్సరాలు అవుతున్నా తెలంగాణను వీలైనన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం పట్ల అనుకూలంగా ఉండవలసిన అవసరం ఏమీ లేదు. అయినప్పటికీ ఉదార భావంవల్ల కొంత, ఒక తోటి తెలుగు రాష్ట్రం నష్టపోకూడదనే ఆలోచనతో మరికొంత, ఇది రాష్ట్రాల హక్కులనే ఫెడరల్ దృష్టితో ఇంకొంత టిఆర్ఎస్ ఇటువంటి వైఖరి తీసుకుంది. మోడీ ప్రభుత్వ ప్రోద్బలంతో పార్లమెంటులో ఇట్లా వ్యవహరించే వారైతే అసలు ఆ డిమాండ్‌కు మద్దతు ప్రకటించ వలసిన అవసరం ఏముంటుంది?

వాస్తవానికి హోదా ప్రశ్నపై మొదటినుంచి కేంద్రంతో దోబూచులాడింది టిడిపి ప్రభుత్వ మన్నది ఈ నాలుగేళ్లలో అడుగడుగునా కన్పించిన విషయం. హోదా సాధ్యం కాదన్నది రాష్ట్రం విడిపోయిన తొలి నాళ్లలోనే అర్థమైంది అందరికీ. కాని ఆ మాటను తమవైపు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సూటిగా చెప్పే సాహసం టిడిపి, బిజెపి ప్రభుత్వాలకు లేకపోయింది. ఆ ప్రశ్నపై అవును, కాదని స్పష్టంగా చెప్పకుండా గజిబిజిగా మాట్లాడుతూ రెండేళ్లు గడిపారు. తర్వాత ప్యాకేజీ అనే కొత్త అంశంపై నాటకంలో రెండవ అంకం మొదలుపెట్టారు. దాని స్వరూప స్వభావాలు ఏమిటో కూడా ప్రజలకు ఎన్నడూ స్పష్టంగా వివరించలేదు. అది వివరాలు చెప్పలేని బ్రహ్మ పదార్థం ఏమీ కాదు. అయినప్పటికీ ఢిల్లీ వారు ఒకటి అంటారు, అమరావతి వారు మరొకటి అంటారు. ఇవాళ అన్నది రేపు అనరు, రేపన్నది ఎల్లుండి చెప్పరు. ప్యాకేజీ అనే దానిలో ఏమేమి ఉంటా యి, అవి ఏయే దశలలో ఏ మేరకు అందుతాయి, అందుకు వర్తించే నిబంధనలు, షరతులు ఏమిటి అనేది సమగ్రంగా కాగితాలపై రాసి, టిడిపి ప్రభుత్వంతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అన్ని రాజకీయ పార్టీలకు సర్క్యులేట్ చేసి, తర్వాత కొద్ది సమయం ఇచ్చి ఢిల్లీలో సమావేశం ఏర్పాటు చేసి చర్చించినట్లయితే విషయం ఒక పద్ధతి ప్రకారం ముందుకు సాగే అవకాశం ఉండేది. అటువంటి ప్యాకేజీ వివరాలపై సమావేశంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావచ్చు గాక. మరిన్ని డిమాండ్లు వస్తుపరంగా కాని, నిబంధనలపరంగా కాని రావచ్చుగాక. చివరకు స్థూలమైన అంగీకారం ఏదైనా ఒకవేళ వస్తే మంచిదయేది. ఒకవేళ రాకపోయినప్పటికీ కనీసం వ్యవహారాలు ఒక పద్ధతి ప్రకారం నడిచేవి. అందులో పారదర్శకత ఉండేది. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అన్ని విషయాలపై స్పష్టత కన్పించేది.

> టిఆర్ఎస్ లేవనెత్తుతున్న రిజర్వేషన్ తదితర అంశాలు తెలంగాణకు తక్కువ ముఖ్యమైనవేమీ కాదు. అందుకు టిడిపి మద్దతు ఉందా మరి? అయినప్పటికీ ఇతరులంతా తమకు ముఖ్యమైన వాటిని వదులుకుని, టిడిపి నాలుగేళ్లుగా నడుపుతున్న హోదా–ప్యాకేజీ కపటపు ఎత్తుగడలకు కలిసి వచ్చే విధంగా వ్యవహరించాలన్నమాట. ఇటువంటి ప్రచారాలు గోబెల్స్ వలె సాగితే కొందరైనా నమ్మే అవకాశం ఉన్నందున వాటిని తీవ్రంగా ఖండించటం అవసరం.

కాని ఇటువంటిది ఏమీ చేయక తెలుగుదేశం, బిజెపి ప్రభుత్వాలు రెండూ కూడా అధికార క్రీడలు, రాజకీయ క్రీడలు సాగించాయి. ఇప్పటికీ సాగిస్తున్నాయి. రెండూ కలిపి ప్రజలను మభ్యపెట్టాయి. ప్రత్యేక హోదా తప్పనిసరి కాదు, ప్యాకేజీ చాలునన్న మాటను పదిరకాలుగా అటుఇటు తిప్పి మాట్లాడింది చంద్రబాబు ప్రభుత్వమే. తమవద్ద ప్రజలనుంచి, ప్రతిపక్షాలనుంచి వత్తిడి వచ్చినపుడు హోదా అంటారు. వత్తిడి తగ్గినపుడు ప్యాకేజీ అంటారు. తిరిగి ప్యాకేజీకి సంబంధించి, వత్తిడి లేనపుడు ఇంచుమించు సంతృప్తి వ్యక్తపరుస్తారు, వత్తిడి వస్తే అసలేమీ రావటం లేదు శూన్యమంటారు. ఈ రంగు ల రాట్నం రాజకీయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు గమనించలేదనుకోవటం ఆత్మవంచన అవుతుంది.

విషయమేమంటే, అటుఇటుగా నాలుగేళ్లపాటు నడిచిపోయిన ఈ నాటకం మిగిలిన ఏడాది కూడా నడిచిపోతుందని టిడిపి, బిజెపి ఆశించాయి. కాని, మొదటి నుంచి గల వైఎస్ఆర్ కాంగ్రెస్ వత్తిడి, ప్రజల మనోభావాలు ఉండనే ఉండగా ఇటీవల పవన్ కళ్యాణ్ తదితరుల రంగప్రవేశంతో విషయం నాటకీయమైన మలుపు తిరిగింది. దానితో వత్తిడి భరించలేకుండా మారింది. అపుడిక విధిలేని పరిస్థితులలో చంద్రబాబు ఇతరుల కన్న తానే ఎక్కువ హంగామా చేసి హోదా ఆందోళన ఖ్యాతిని సంపాదించాలనుకున్నారు. ఏప్రిల్ 6న తమ ఎంపి లు రాజీనామా చేయగలరని జగన్మోహనరెడ్డి ప్రకటించటంతో కలవరపడిన చంద్రబాబు అంతకన్న ముందే కేంద్రంలోని తమ మంత్రులతో రాజీనామా చేయించారు. కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ విలేకరుల సమావేశాన్ని మిషగా చూపి ఎన్‌డిఎ నుంచి బయటకు వచ్చారు. తర్వాత జగన్‌పార్టీ, చంద్రబాబు పార్టీల మధ్య అవిశ్వాస తీర్మానం ఒక పోటీ రాజకీయంగా మొదలైంది. ఈ తీర్మానం ఇచ్చిన పేరుతో ప్రజలను తమవైపుతిప్పుకోవాలన్నది ఇరువురి తాజా తాపత్రయం.

ఇంతకూ ఇదంతా వారి రాజకీయం గనుక మనకు సమస్య కానక్కరలేదు. మంచిగాని, చెడుగాని, నిజాయితీ ఉన్నా లేకున్నా ఎవరి అధికార క్రీడలు ఆడుకునే స్వేచ్ఛ వారికి ఉంటుంది. కాని అందుకు కలసి రావటం లేదంటూ టిఆర్ఎస్‌నుగాని, మరొకరిని గాని నిందించే హక్కు ఎక్కడినుంచి వస్తుంది? వారిది హోదాపై అయినా, ప్యాకేజీపై అయినా మొదటినుంచి సూత్రబద్ధంగా, నిజాయితీతో సాగు తూ వస్తున్న వ్యవహారం అయితే మరొక విధంగా ఉండేది. కాని, పైన వివరించుకున్నట్లు వారిది ఈ రెండు అంశాలపై అడుగడుగునా రాజకీయమే అయినపుడు, ఈ నిందలలో కన్పించేది కపట ధోరణి మాత్రమే.

అయినా 1956 నుంచి 2014వరకు సీమాంధ్ర ధనిక వర్గాలు తెలంగాణ పట్ల ఇదే క్రీడను, కపటపు స్వభావాన్ని ప్రదర్శించాయి. హోదా లేక ప్యాకేజి అన్నది విభజన వల్ల ఉత్పన్నమైన సమస్య అనేది నిజమే. కాని అదే విధంగా విభజనవల్ల తెలంగాణకు ఉత్పన్నమైన సమస్యల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్నదేమిటి? ఇతరత్రా సీమాంధ్ర ధనిక వర్గాల వైఖరి ఏమిటి? ఆ సమస్యలు కేంద్రం వల్ల వస్తున్నవి అయితే టిడిపి ప్రభుత్వాన్ని అనగలది లేదు. కాని చంద్రబాబు ప్రభుత్వం స్వయంగా సృష్టిస్తున్న సమస్యలు, పెడుతున్న అర్థంలేని పేజీల జాబితా చాలా పొడవైనదే. ఇదంతా బుద్ధిపూర్వకంగా విస్మరిస్తున్న ఆ పార్టీ వారు ఢిల్లీలో, అమరావతిలో టిఆర్ఎస్‌పైన దుష్ప్రచారాలు సాగిస్తున్నారు. ఇదే గడుసుతనం అంటే. ఇంతకూ ఆ తీర్మానంపై చర్చ జరిగినా, తీవ్రమైన విమర్శలతో ప్రజల మద్దతు సంపాదనకు టిడిపి, వైఎస్ఆర్‌సిపిలు పోటీపడటం మినహా జరిగేది ఏమీ ఉండదని వేరే చెప్పనక్కరలేదు.నాటకంలో అది మరో భాగమవుతుంది.

పోతే, మొదటనే అనుకున్నట్లు, టిఆర్ఎస్ లేవనెత్తుతున్న రిజర్వేషన్ తదితర అంశాలు తెలంగాణకు తక్కువ ముఖ్యమైనవేమీ కాదు. అందుకు టిడిపి మద్దతు ఉందా మరి? అయినప్పటికీ ఇతరులంతా తమకు ముఖ్యమైన వాటిని వదులుకుని, టిడిపి నాలుగేళ్లుగా నడుపుతున్న హోదా–ప్యాకేజీ కపటపు ఎత్తుగడలకు కలిసివచ్చే విధంగా వ్యవహరించాలన్నమాట. ఇటువంటి ప్రచారాలు గోబెల్స్ వలె సాగితే కొందరైనా నమ్మే అవకాశం ఉన్నందున వాటిని తీవ్రంగా ఖండించటం అవసరం.

చిక్కుముడుల చేనేత బడ్జెట్



కోడం పవన్‌కుమార్
9848992825

అదే బడ్జెట్... అవే అంకెలు... గందరగోళంలో 'చేనేత' పరిశ్రమ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ ముసాయిదాలో కేటాయిస్తున్న వందల కోట్ల రూపాయల అంకెలు చేనేత కార్మికులను ప్రతి ఏటా వెక్కిరిస్తున్నాయి.అంకెలు అంకెలుగానే ఉండి బతుకు చిక్కుముడులు విప్పకుండానే వెళ్ళిపోతున్నాయి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న బడ్జెట్‌లో చేనేత పరిశ్రమకు కేటాయించిన నిధులు ఏమాత్రం ఆశాజనకంగా ఉండటం లేదు. 2013–14 కేంద్ర బడ్జెట్‌లో రూ.157 కోట్ల స్వల్ప మొత్తాన్ని కేటాయించి, 2016–17 నాటికి చేనేతను మరింత సంక్షోభంలోకి నెట్టింది. గత ఏడాది రూ.604 కోట్లు కేటాయించగా, తాజా బడ్జెట్‌లో కేవలం రూ.386.09 కోట్లు కేటాయించారు. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ ప్రభావంతో కుదేలైన చేనేత, దీన్ని ఆదుకోవడానికి బడ్జెట్‌లో కేటాయింపులు లేకపోవడంతో మరిన్ని కష్టాలు ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. పెరిగిన ఉత్పత్తి ధరలు, నూలు సరఫరా పథకాల్లో కోతలు, పట్టు, పత్తి నూలు, ఇతరత్రా ముడిసరుకుల ధరలు అనూహ్యంగా పెరిగిపోయాయి.14 నుంచి 60శాతం వడ్డీ రేట్లు చెల్లిస్తూ భారంగా బతుకులీడుస్తున్న చేనేత కార్మికులకు తక్కువ వడ్డీతో రుణం ఇవ్వాలన్న డిమాండ్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. దీనికితోడు 2006లో కేంద్రప్రభుత్వం తయారుచేసిన 'జాతీయ చేనేత విధానం' ముసాయిదాను ఇంతవరకు చట్టసభల్లో ప్రవేశపెట్టకపోవడం బాధాకరమైన విషయం.

మూడంచెల వ్యవస్థలో నడుస్తున్న వస్త్రోత్పత్తి రంగంలో కింది స్థాయిలో ఉన్న చిన్న పరిశ్రమలు పెట్టుబడికి ఇతరులపై ఆధారపడటం, ఉత్పత్తి చేసిన వస్త్రాన్ని మార్కెంటింగ్ చేసే అవగాహన లేకపోవడంతో చాలావరకు చిన్న పరిశ్రమలు మూతపడు తున్నాయి. కేంద్ర, రాష్ట్ర సంయుక్త భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్ పార్కులు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. వీటిని ఆదుకుని ఆర్థిక చికిత్స చేసేందుకు రాష్ట్ర ఇండస్ట్రియల్ హెల్త్ క్లీనిక్ (టిఎస్ఐహెచ్‌సి) పరిధిలోకి తీసుకువచ్చింది. పార్కు ఏర్పాటు, మౌలిక వసతుల కల్పన, యంత్రాల దిగుమతిలో జరిగిన జాప్యంతో యజమానులపై బ్యాంకు రుణాలు భారంగా మారాయి. దీనికి రాష్ట్రప్రభుత్వం రెండు దఫాలుగా చేయూత అందించింది. అయినప్పటికీ సిరిసిల్ల వంటి టెక్స్‌టైల్ పార్కుల్లో రూ.12 కోట్ల బకాయిలతో 26 యూనిట్లు మూతపడ్డాయి. కేంద్ర ప్రభుత్వం టెక్స్‌టైల్ రంగానికి కేటాయించిన నిధులను ఆర్థిక సంక్షోభంలో ఉన్న చిన్న పరిశ్రమలకు మళ్లిస్తే, వస్త్రోత్పత్తి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వేలాదిమంది కార్మికులకు ఉపాధి మెరుగుపడుతుంది. 2017లో దేశవ్యాప్తంగా ఎనిమిది ప్రాంతాల్లో ప్రారంభించిన 'పవర్ టెక్స్' పథకంలో రాష్ట్రం నుంచి సిరిసిల్లకు స్థానం లభించింది. 2020 వరకు మూడేళ్లపాటు కొనసాగే ఈ పథకానికి ఇప్పటివరకు ఎలాంటి నిధుల కేటాయింపు జరుగలేదు. పథకం ప్రారంభంలో దేశవ్యాప్తంగా 1.25లక్షల మరమగ్గాల ఆధునికీకరణకు కేంద్రం నుంచి రూ.282కోట్ల నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. వీటితోపాటు రూ.2 కోట్ల రాయితీతో వార్పిన్ యూనిట్, మరో రూ.2 కోట్లతో కామన్ ఫెసిలిటీ సెంటర్ (సిఎఫ్‌సి) ఏర్పాటు, వివిధరకాల రాయితీలు ప్రకటించింది. పథకం ప్రారంభించి ఏడాది కావస్తున్నా ముందడుగు పడలేదు. ఇటీవల రాష్ట్ర మంత్రి కెటిఆర్ సిరిసిల్లలో 'సమగ్ర పవర్‌లూం క్లస్టర్ డెవలప్‌మెంట్ స్కీం (సిపిసిడిఎస్)'ను మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఒకవేళ మంజూరైతే సీపీసీడీఎస్‌కు కేటాయింపు ఉందా, లేదా అనేది సంశయం. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి శాఖలవారీగా నిధుల కేటాయింపులు జరిపితే లబ్దిదారులకు స్పష్టత వచ్చేది. అలాంటి ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేయలేదు.

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ విషయానికొస్తే, 'అంకెలు బారెడు బట్ట మూరెడు' అన్నట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2014–15లో రూ.144.57 కోట్లు కేటాయించగా, ఖర్చు చేసింది రూ.92.2కోట్లు. 2015–16లో రూ.197.83 కోట్లు కేటాయించగా, రూ.142.18 కోట్లు ఖర్చు చేశారు. అలాగే 2016–17లలో రూ.83.05 కోట్లు కేటాయించి, రూ.52.20 కోట్లు ఖర్చు చేశారు. 2017–18లో మాత్రం రూ.1526 కోట్లు కేటాయించి, రూ.1471 కోట్లు ఖర్చు చేశారు. తాజా బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం రూ.1,559 కోట్ల నిధులను ప్రకటించింది.

ఈ కేటాయింపుల్లో చేనేత, జౌళి పార్కులు, సంక్షేమ పథకాల అమలుకు పెద్దపీట వేశారు. ఇప్పటికే వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు, సిరిసిల్లలో చేపట్టిన దుస్తుల తయారీ పార్కుకు అదనపు సౌకర్యాలు, వసతులు కల్పించ నున్నారు. ఈ రెండింటి వ్యయం రూ.1400 కోట్లు కాగా, ఇప్పటి వరకు రూ.200 కోట్లు వెచ్చించారు. మిగిలిన నిధులను 2018– 19 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లోంచి తీసుకుంటారు. మిగిలిన రూ.359 కోట్ల బడ్జెట్‌లో నూలు, రంగులు, రసాయనాల సబ్సిడీ పథకం, మరమగ్గాల కార్మికులకు లక్ష రూపాయల వరకు రుణ మాఫీ పథకం, మరమగ్గాల నవీకరణ, బతుకమ్మ చీరలు తదితర సంక్షేమ పథకాలకు సర్దవలసి ఉంటుంది. కాబట్టి చేనేతకు ఇది ఏమంత ఆశాజనకమైన బడ్జెట్ కాదు. ప్రతి మరమగ్గం కార్మికుడికి నెలకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వేతనం వచ్చేలా చర్యలుంటాయని ప్రకటించిన ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌లో ఏ విభాగానికి ఎంత ఖర్చు చేస్తామన్నది వివరించలేదు. దీంతో అంకెల గారడీ తప్ప చేనేత సంక్షేమం ఎక్కడా కనిపించడం లేదు. చేనేత సమగ్రాభివృద్ధికి 'కొండా లక్ష్మణ్ బాపూజీ మిషన్' ఏర్పాటు చేస్తామన్న హామీ ఆచరణలో లేకుండా పోయింది. చేనేత మరమగ్గాల కార్మికుల సమస్యల అధ్యయనం కోసం ప్రత్యేకంగా కమిటీ వేసి సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తామన్నది అమలు కాలేదు.

ముఖ్యమంత్రి కెసిఆర్, సంబంధిత మంత్రి కెటిఆర్‌లు పదే పదే ఇచ్చిన హామీలు ఒక్కటీ ఆచరణకు నోచుకోలేదు. చేనేత, జౌళి రంగాలకు వేర్వేరుగా బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి మరిచిపోయారు. జియో ట్యాగింగ్ చేసిన మగ్గాల లెక్క తేలలేదు, ప్రత్యేక పాలసీ ప్రకటించలేదు. ఇప్పటి వరకు సుమారు 284 మంది చేనేత కార్మికులు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారు. వీరికి ఎక్స్‌గ్రేషియా అందలేదు. సరైన సమయంలో ఆర్డర్లు ఇవ్వక పోవడంతో రాజీవ్ విద్యా మిషన్(సర్వశిక్షా అభియాన్) కింద పాఠశాలల విద్యార్థులకు యూనిఫారాలు, బతుకమ్మ చీరలను ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవలసి వచ్చింది. అది కార్మి కుల ఉపాధిని దెబ్బతీసింది. పలు సమీక్షల అనంతరం క్షేత్ర స్థాయిలో కార్యాచరణ, పనుల పురోగతి లేకపోవడంతో కార్మికుల జీవనస్థితిలో ఎలాంటి మార్పు లేకుండాపోతున్నది.



లోకాయుక్తలను ఎప్పటిలోగా నియమిస్తారు?

న్యూఢిల్లీ : లోకాయుక్తలను ఇప్పటి వరకు నియమించకపోవడానికి కారణాలను తెలియజేయాలని 12 రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. జమ్మూ కశ్మీర్, తెలంగాణ, త్రిపుర, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, పుదుచ్చేరి, తమిళనాడు, అరుణాచల్ ప్రదేశ్, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు ఈ ఆదేశాలిచ్చింది. ఎప్పటిలోగా లోకాయుక్తలను నియమిస్తారో చెప్పాలని కూడా ఆదేశించింది. న్యాయవాది, ఢిల్లీ బిజెపి నేత అశ్విని కుమార్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ ఆదేశాలిచ్చింది. లోకాయుక్తలను నియమించడంతోపాటు ఆ వ్య వస్థలు సమర్థవంతంగా ప ని చేయడానికి వీలుగా తగిన నిధులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని పిటిషనర్ కోరారు. లోక్‌పాల్ మరియు లోకాయుక్త చట్టం, 2013లోని సెక్షన్ 63 ప్రకారం ప్రతి రాష్ట్రం లోకాయుక్త వ్యవస్థను ఏర్పాటు చేయవలసి ఉంది.

సోనియాకు స్వల్ప అస్వస్థత



న్యూఢిల్లీ : యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను ఢిల్లీలోని ఆసుపత్రికి తరలించారు. నిర్మాణంలో ఉన్న తన సొంతిటిని పరిశీలించేందుకు ఇటీవల సోనియా గాంధీ, ఆమె కుమార్తె ప్రియాంక వాద్రా సిమ్లాకు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఛరబ్రా వెళ్లారు. గురువారంనాడు అర్ధ రాత్రి సమయంలో సోనియా అస్వస్థతకు గురవడంతో ఆమె వెంట ఉన్న డాక్టర్ ఢిల్లీలోని ఇందిరాగాంధీ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి ఫోన్ చేసి అంబులెన్స్ పంపమని కోరారు. అంబులెన్స్ వచ్చే లోపే సోనియా తన కారులో బయల్దేరారు. కొంతదూరం వెళ్లాక వైద్యుల బృందం అంబులెన్స్‌లో వచ్చి ఆమెను ఢిల్లీకి తీసుకెళ్లారు. ప్రస్తుతం సోనియా గాంధీ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

'చంద్రయాన్' ప్రయోగం వాయిదా

చెన్నై : చంద్రునిపైకి పంపడానికి ఉద్దేశించిన 'చంద్రయాన్–2' ప్రయోగం వాయిదా పడింది. ఏప్రిల్‌లో దీన్ని ప్రయోగించాల్సివుండగా మరి కొన్ని పరీక్షలు చేయాలని నిపుణులు సూచించడంతో ప్రయోగాన్ని అక్టోబర్‌కు వాయిదా వేసినట్టు ఇస్రో తెలిపింది. నిపుణులు తమను కలిసి, కొన్ని సూచనలు చేశారని, దీంతో ఈ ప్రయోగాన్ని అక్టోబరుకు మార్చినట్టు ఇస్రో చైర్మన్ కె.శివన్ తెలిపారు. 'చంద్రయాన్–2ను ఏప్రిల్‌లో ప్రయోగించడం లేదు, దీన్ని అక్టోబరుకు వాయిదా వేశాం' అని ఆయన పేర్కొన్నారు. ఈ ఉపగ్రహాన్ని ఏప్రిల్‌లో ప్రయోగించనున్నట్టు కేంద్ర మంత్రి, స్పేస్ డిపార్టుమెంట్ ఇన్‌చార్జి జితేంద్ర సింగ్ ఫిబ్రవరిలో చెప్పిన విషయం విదితమే.

అన్నా హజారే ఆమరణ దీక్ష



న్యూఢిల్లీ : సామాజిక కార్యకర్త అన్నా హజారే మరోసారి ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. ఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఆయన శుక్రవారం దీక్షకు కూర్చున్నారు. ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అందరు రాజకీయ నేతలూ మోసగాళ్లేనని అభివర్ణించారు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పాలకులకు ఏ మాత్రం పట్టడంలేదన్నారు. నా తుదిశ్వాస వరకు పోరాడుతూనే ఉంటానని హజారే స్పష్టంచేశారు.తన దీక్షకు నిరసనకారులు రాకుండా అడ్డుకునేందుకు రైళ్లు రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వంపై హజారే తీవ్రంగా మండిపడ్డారు. 'మీరు రైళ్లు రద్దు చేశారు. వాళ్లను హింస దిశగా ప్రేరేపిస్తున్నారు. నాకోసం కూడా బలగాలను రంగంలోకి దించారు. నాకు రక్షణ అవసరం లేదని మీకు ఎన్నో లేఖల్లో చెప్పాను. మీ రక్షణ నన్ను కాపాడదు' అని హజారే వ్యాఖ్యానించారు. అవినీతి కేసుల విచారణ కోసం లోక్‌పాల్‌ను నియమించాలని చాలా రోజులుగా డిమాండ్ చేస్తున్నా కేంద్రం పట్టించుకోకపోవడంపై హజారే అసంతృప్తి వ్యక్తంచేశారు.

కల్‌బుర్గి కేసు ఎన్ఐఎ దర్యాప్తు చేయలేదు

న్యూఢిల్లీ : 2015లో హత్యకు గురైన ప్రముఖ హేతువాది ఎంఎం కల్‌బుర్గి కేసును ఎన్ఐఎ దర్యాప్తు చేయలేదని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం నాడు సుప్రీంకోర్టుకు తెలియజేసింది. సంచలనం కలిగిన ఈ హత్య కేసును సిట్‌చే దర్యాప్తు చేయించాలని కోరుతూ కల్‌బుర్గి భార్య ఉమాదేవి దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. కేంద్ర తరపున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ (ఎఎస్‌జి) పింకీ ఆనంద్ మాట్లాడుతూ కల్‌బుర్గి కేసును ఎన్ఐఎ దర్యాప్తు చేయలేదని అన్నారు. ఈ మేరకు ఎఎస్‌జి సమర్పించిన నివేదికను అనుమతించిన ఎఎం ఖన్విల్కర్, డివై చంద్రచూడ్‌లతో కూడిన ధర్మాసనం పిటిషన్‌పై తదుపరి విచారణను జులై మొదటి వారానికి వాయిదా వేసింది.

ఎంపిలతో కలిసి రాహుల్ ఆందోళన

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ శుక్రవారం నాడు పార్టీ ఎంపిలతో కలిసి పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం ఎదుట ఆందోళనకు దిగారు. ఎంపిలతో కలిసి కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన నినాదాలు చేశారు. ఎస్‌సి, ఎస్‌టి (అత్యాచారాల నిరోధక) చట్టంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు విషయంలో కేంద్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేస్తూ ఆయన ఈ ఆందోళనకు దిగారు. దళితుల హక్కుల పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నడుం బిగించారు.., ఎస్‌సి, ఎస్‌టిలపై అత్యాచారాలను ఆపండి..అంటూ ఎంపిలు నినాదాలు చేశారు. కొంతమంది ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారాల నిరోధక చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, బాధ్యతగల ఉద్యోగులను సైతం ఈ చట్టం సాయంతో వేధిస్తున్నారని, ఈ నేపథ్యంలో కేసు నమోదైన వెంటనే ప్రభుత్వ ఉద్యోగులను నేరుగా అరెస్టు చేయొద్దని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు చెప్పింది. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ చట్టాన్ని నీరుగార్చే యత్నాలు జరుగుతున్నాయని, సుప్రీం తీర్పు ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారాల నిరోధక చట్టం సామర్థ్యాన్ని తగ్గించేలా ఉందని, ఈ నేపథ్యంలో సుప్రీంలో రివ్యూ పిటిషన్ వేయాలని, చట్టంలో సవరణలు తీసుకువచ్చి, వారి హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దళితుల హక్కుల సంరక్షణకోసం రాహుల్‌గాంధీ ఎల్లప్పుడూ ముందుంటారని పార్టీ ఎంపిలు, ఇతర మద్దతుదారులు తెలిపారు.

ఫ్రాన్స్‌లో ముగ్గురి కాల్చివేత, ఐసిస్ ఉగ్రవాది హతం

ట్రెబ్స్: ఫ్రాన్స్‌లో ఐసిస్ ఉగ్రవాదులు రెచ్చిపోయారు. శుక్రవారం దేశ నైరుతి ప్రాంతంలోని ట్రెబ్స్ పట్టణంలో సాయుధుడైన ఓ ఉగ్రవాది సూపర్ యు స్టోరులో ఇద్దరిని కాల్చి చంపాడు. సూపర్ మార్కెట్‌లో పలువురిని బందీలుగా చేసుకున్నారు. ఉగ్రవాదులు బయటకు వెళ్తూ 'అల్లా హో అక్బర్' అంటూ అరిచినట్లు ప్రత్యక్ష సాక్షి తెలిపారు.ఈ ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు ఆ ఉగ్రవాదిని కాల్చి చంపారు. అంతకు ముందు కర్కాసొన్నే పట్టణంలో జరిగిన మరో ఘటనలో ఉగ్రవాదుల కాల్పులను తిప్పికొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ రెండు ఘటనలకు సారూప్యత ఉందా లేదా అనేది తెలియాల్సి ఉంది. సూపర్ మార్కెట్ ఉన్న ప్రాంతం ప్రజలు సందర్శించేందుకు నిషేధిత ప్రాంతమని స్థానిక అధికారులు ట్వీట్ చేశారు. ప్రధానమంత్రి ఎడ్వర్డో ఫిలిప్పె ఉగ్రవాదుల దాడిని తీవ్ర సంఘటనగా పేర్కొన్నారు. 2015 జనవరిలో వ్యంగ్య మ్యాగజైన్ చార్లీ హెబ్డోపై దాడి చేసి ఉగ్రవాదులు 12 మందిని చంపారు. ఆ ఘటన తర్వాత పోలీసులు దేశంలో అత్యంత అప్రమత్తత ప్రకటించినప్పటికీ ఈ ఘటన చోటు చేసుకుంది.





టిఆర్ఎస్ పెద్ద సంబురం

రాజ్యసభ గెలుపుతో గులాబీ పార్టీలో జోష్

మన తెలంగాణ/ హైదరాబాద్ : రాజ్యసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో పార్టీ కార్యకర్తల్లో ఆనందం మిన్నంటింది. ముఖ్యంగా అందరికీ తలలో నాల్కలా ఉండే టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్ పెద్దల సభకు అడుగిడుతుండడంతో వారి ఆనందానికి అవధులు లేవు. సంతోష్‌తో పాటు బడుగుల లింగయ్య యాదవ్, బండా ప్రకాశ్‌ల గెలుపు ఖరారవడంతో రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం సాయంత్రం నుండే సంబురాలు ప్రారంభించారు. తెలంగాణ భవన్ వద్ద బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. కెసిఆర్ జిందాబాద్ టిఆర్ఎస్ జిందాబాద్ నినాదాలు మిన్నంటాయి. సాయంత్రంనుండే పెద్ద సంఖ్యలో కార్యకర్తలు శాసనసభ ఎదుట ఉన్న గన్‌పార్క్ వద్దకు చేరుకున్నారు.

స్పీకర్ శుభాకాంక్షలు: ఫలితాలను ప్రకటించిన తరువాత గెలుపొందిన ముగ్గురు అభ్యర్థులు శాసనసభ స్పీకర్ ఎస్.మధుసూదనాచారిని ఆయన ఛాంబర్‌లో కలిసారు. వారి ముగ్గురిని శాలువాతో సత్కరించి స్పీకర్ అభినందనలు తెలియజేశారు.

మంత్రుల అభినందనలు: కౌంటింగ్ ముగిసిన వెంటనే ఒక్కొక్కరుగా మంత్రులు అసెంబ్లీకి చేరుకున్నారు. ముందుగా విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి, నల్లగొండ జిల్లా ప్రజా ప్రతినిధులతో కలిసి శాసనసభకు వచ్చారు. రాజ్యసభ ఎంపిలుగా ఎన్నికైన సంతోష్‌కుమార్, బండా ప్రకాశ్, లింగయ్యయాదవ్‌లను ఆలింగనం చేసుకొని సంతోషాన్ని పంచుకున్నారు. తరువాత ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, టిఆర్ఎస్ లోక్‌సభ పక్ష నాయకులు ఎ.పి. జితేందర్‌రెడ్డి, హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, విప్ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పలువురు ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సిలు వారి ముగ్గురిని అభినందించారు. అనంతరం మంత్రులు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు.

కాంగ్రెస్ తెలివి తక్కువతనం బైటపడింది : జగదీశ్‌రెడ్డి
కాంగ్రెస్ పార్టీ తెలివి తక్కువ తనం రాజ్యసభ ఎన్నికలలో బయట పడింది. తన పార్టీ ఓట్లను తమ పార్టీ నిలబెట్టిన అభ్యర్థికి వేయించుకోలేని పరిస్థితులలో కాంగ్రెస్ ఉంది. శాసనసభ్యులపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి చేసిన ఫిర్యాదు తప్పు అని ఎన్నికల సంఘం నిర్ధారించింది. ఇండిపెండెంట్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వేసిన ఓటు విషయంలో రిటర్నింగ్ అధికారి సూమోటోగా స్వీకరించారు. ఇసిని సంప్రదించాక ఆ ఓటు పక్కన పెట్టారు. కాంగ్రెస్ పార్టీకి నాయకత్వ లేమి తాజాగా జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కొట్టొచ్చినట్టు కనపడింది.

బలహీనవర్గాల ఆశాజ్యోతి కెసిఆర్: ఈటల రాజేందర్
సిఎం కెసిఆర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. తెలంగాణ రాష్ట్రం బడుగు, బలహీనవర్గాల నిలయమైంది. రాజకీయాల్లో ఆ వర్గాలకు సముచిత న్యాయం కల్పిస్తూ ఏనాడు ప్రాతినిధ్యం వహించని ముదిరాజ్‌లకు, యాదవ్‌లకు రాజ్యసభకు అవకాశం కల్పించారు. ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లు, సంక్షోభాలు వచ్చినప్పుడు కెసిఆర్‌కు వెన్నంటి ఉంటూ తోడ్పాటును అందించిన వ్యక్తి సంతోష్ ఉద్యమంలో వెనక ఉండి నడిపిన ప్రముఖుల్లో ఒకరు.

అమరులకు నివాళి

సిఎంకు కృతజ్ఞతలు

మన తెలంగాణ/ హైదరాబాద్: రాజ్యసభకు సభ్యులుగా ఎన్నికైన జోగినపల్లి సంతోష్‌కుమార్, బండా ప్రకాశ్, లింగయ్య యాదవ్‌లు నేరుగా అసెంబ్లీ నుండి గన్‌పార్క్ వద్దకు చేరుకున్నారు. అక్కడ అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. పెద్ద సంఖ్యలో వచ్చిన టిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు వారిని పూలమాలలతో ముంచెత్తారు. అనంతరం వారు ప్రగతి భవన్‌కు వెళ్ళారు.అక్కడ సిఎం కెసిఆర్‌ను కలిసి కృత జ్ఞతలు తెలిపారు.

బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తా : సంతోష్‌కుమార్
మా అధినేత సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు. నాపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తాను. నా గెలుపునకు ప్రత్యక్షంగా సహకరించిన ఎంఎల్‌ఏలు, మంత్రులు, పరోక్షంగా సహకరించిన ఎంపిలు, ఎంఎల్‌సిలకు శిరస్సువంచి నమస్కరిస్తున్నాను.మా కార్య కర్తలకు, ఉద్యమకారులందరికీ కృతజ్ఞతలు. మా కర్తవ్యాన్ని తప్పక నిర్వర్తిస్తాం. మీరు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా



నిబద్ధతతో కచ్చితంగా నిర్వహిస్తాను.

ఎవరు చేయని పని సిఎం చేశారు : బడుగుల
లేక లేక మా పేద వర్గాలకు భారతదేశంలో ఏ నాయకుడు చేయని విధంగా సిఎం కెసిఆర్ రాజ్యసభకు అవకాశం కల్పించారు. సంఖ్యా బలం లేనప్పటికీ, ఓడిపోతాడనితెలిసినా పేద వర్గాలకు చెందిన బలరాం నాయక్‌నే కాంగ్రెస్ పోటీ పెట్టింది.

సిఎంకు రుణపడి ఉంటా : బండా ప్రకాశ్
బిసి వర్గాలన్నీ సిఎంకు కృతజ్ఞతలు చెబుతున్నాయి. కేవలం చేపలు, గొర్రెలు పంచడమే కాదు రాజకీయ జీవితం కూడా ఇచ్చారు. వారికి ఎల్లప్పుడు రుణపడి ఉంటా.

'పెద్ద'న్న బిజెపి

• ఎగువ సభలో పెరిగిన బలం • యుపిలో బిఎస్‌పి, ఎస్‌పి క్రాస్ ఓటింగ్



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలలో 58 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ముగిసింది. పలు రాష్ట్రాలలో క్రాస్ ఓటింగ్ ఆరోపణలు వెలువడ్డాయి. పది రాష్ట్రాలలో 33 మంది అభ్యర్థులు పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక మిగిలిన 25 ఖాళీ స్థానాలకు ఆరు రాష్ట్రాలలో శుక్రవారం పోలింగ్ జరిగింది. ఓటింగ్ ఉదయం తొమ్మిది గంటలకు ఆరంభం అయి మధ్యాహ్నం నాలుగు గంటలకు ముగిసింది. ఎగువ సభలో అధికార ప్రతిపక్షాల బలాబలాల బేరీజుకు కీలకమైన ఈ ఎన్నికల ప్రక్రియపై జాతీయ స్థాయిలో ఆసక్తి నెలకొంది. నాలుగు గంటలకు పోలింగ్ పూర్తి అయిన తరువాత ఐదు గంటలకు ఓట్ల లెక్కింపు మొదలైంది. తొలుత నాలుగు రాష్ట్రాల ఫలితాలు వెలువడ్డాయి తెలంగాణ, ఉత్తరప్రదేశ్ , ఛత్తీస్‌గఢ్, కర్నాటక, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాలలో పోలింగ్ జరిగింది. రాజ్యసభ తాజా ఎన్నికల ఫలితాలతో ఎగువ సభలో అధికార బిజెపి అదనంగా డజన్ సీట్లను దక్కించుకుని అత్యధిక స్థానాల పార్టీగా తన బలం నిరూపించుకునే దశకు చేరింది. అయితే ఇప్పటికీ 245 సభ్యుల ఎగువ సభలో ఆధిక్యత దిశలో బిజెపి ఇంకా దూరంలోనే ఉంది. రాష్ట్రాల అసెంబ్లీ సభ్యులు పరోక్ష ఓటింగ్ పద్ధతిలో ఎగువ సభ సభ్యులను నిష్పత్తి ప్రాతినిధ్య పద్ధతి ప్రాతిపదికన ఎన్నుకుంటారు.

వివిధ రాష్ట్రాల నుంచి ఎన్నికైన సభ్యుల సంఖ్య
తెలంగాణ 3, ఆంధ్రప్రదేశ్ 3, బీహార్ 6, ఉత్తరప్రదేశ్ 10, జార్ఖండ్ 2, రాజస్థాన్ 3, ఒడిషా 3, పశ్చిమబెంగాల్ 5, మహారాష్ట్ర 6, మధ్యప్రదేశ్ 5, కర్నాటక 4, ఉత్తరాఖండ్ 1, ఛత్తీస్‌గఢ్ 1, హర్యానా 1, హిమాచల్ ప్రదేశ్ 1, గుజరాత్ 4. తెలంగాణలో టిఆర్ఎస్ అభ్యర్థులు బి ప్రకాశ్, జె సంతోష్ కుమార్, బి లింగయ్య యాదవ్‌లు ఎన్నికయ్యారు. కీలకమైన బెంగాల్‌లో ఐదు స్థానాలలో పోటీ జరగగా అధికార టిఎంసి నలుగురు అభ్యర్థులను నిలబెట్టింది. ఐదో సీటుకు కాంగ్రెస్ అభ్యర్థి సింఘ్వీకి మద్దతు ఇచ్చింది. రాష్ట్రంలో నాలుగు స్థానాలు టిఎంసికి రాగా , కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ మనూ సింఘ్వీ గెలుపొందినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. టిఎంసి నుంచి నదిముల్ హక్, సుభాషిష్ చక్రవర్తి, అబిర్ విశ్వాస్‌చ సంతూన్ సేన్ ఎన్నికయ్యారు. వామపక్ష కూటమి మద్దతు ఉన్న సిపిఎం అభ్యర్థి రబిన్ దేబ్ ఐదో స్థానానికి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. దేబ్‌కు 30 ఓట్లు వచ్చాయి.

కర్నాటకలో మూడు కాంగ్రెస్‌కు ఒకటి బిజెపికి
కర్నాటకలో అధికార కాంగ్రెస్ మూడు రాజ్యసభ స్థానాలను గెల్చుకుంది. బిజెపి ఒక్క స్థానం దక్కించుకుంది. కాంగ్రెస్ నుంచి డాక్టర్ ఎల్ హనుమంత య్య, డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్, జిసి చంద్రశేఖర్ గెలుపొందారు. ఇక బిజెపి నుంచి రాజీవ్ చక్రధర్ విజయం సాధించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి టిడి పి నేత సిఎం రమేష్ వరుసగా రెండోసారి కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

యుపిలో ఆలస్యంగా లెక్కింపు
పలు ఫిర్యాదుల నేపథ్యంలో పరిశీలనల అనంతరం ఉత్తరప్రదేశ్‌లో కౌంటింగ్ ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభం అయింది. ఎన్నికల సంఘం నుంచి అనుమతి వచ్చిన తరువాత యుపిలో లెక్కింపు ప్రక్రియ ఆరంభం అయింది. అన్ని రాష్ట్రాలతో పోలిస్తే యుపిలోనే అత్యధికంగా పది రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఏకైక రాజ్యసభ స్థానం పోటీలో బిజెపి విజయం సాధించింది. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సరోజ్ పాండే గెలిచారు. సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి లేఖ్‌రాం సాహును ఓడించారు. పాండేకు 51 ఓట్లురాగా , సాహూకు 36 వచ్చాయి. ఇక పది రాష్ట్రాలలో 33 మంది అభ్యర్థులు పోటీ లేకుండా ఈ నెల 15న ఎన్నికయ్యారు. వీరిలో ఏడుగురు కేంద్ర మంత్రులు ఉన్నారు. సీనియర్ మంత్రులు రవిశంకర్ ప్రసాద్, ప్రకాశ్ జవదేకర్ వంటి వారు వీరిలో ఉన్నారు. అత్యధిక స్థానాలు ఉన్న ఉత్తరప్రదేశ్‌లో అట్టహాసంగా పోలింగ్ జరిగింది. లక్నోలో పలువురు సమాజ్‌వాది పార్టీ నేతలు సందడిగా కన్పించారు. బిజెపి నేత నరేష్ అగర్వాల్ కుమారుడు ఎస్‌పి ఎమ్మెల్యే అయిన నితిన్ అగర్వాల్ ఓటింగ్ తరువాత బిజెపి ఎమ్మెల్యేతో కరచాలనం చేశారు. యుపిలో బిఎస్‌పి ఎమ్మెల్యే అనిల్ సింగ్ బిజెపి అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేయడం కీలకంగా మారింది. అంతరాత్మ ప్రభోదంతో తాను బిజెపికి ఓటు వేశానని సింగ్ తెలిపారు.



శుక్రవారంనాడు హైదరాబాద్‌లో జరిగిన ఎంపి అసదుద్దీన్ ఓవైసీ కూతురు నిశ్చితార్థానికి హాజరైన సిఎం కెసిఆర్, డిప్యూటీ సిఎం మహమూద్ అలీ

కార్తికి బెయిల్



న్యూఢిల్లీ : ఐఎన్ఎక్స్ మీడియా అవినీతి కేసులో నిందితుడిగా ఉన్న సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి చిదంబరం కుమారుడైన కార్తి చిదంబరానికి ఢిల్లీ హైకోర్టు శుక్రవారం నాడు బెయిల్ మంజూరు చేసింది. రూ.10 లక్షల పూచీకత్తును సమర్పించాలని ఆదేశించింది. అలాగే, సిబిఐ అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదని షరతు విధించింది.అయితే ఇప్పటికే ఆయన పాస్‌పోర్టును అధికారులకు అప్పగించినట్టు కార్తి తరపు న్యాయవాదులు చెప్పారు. బెయిల్‌పై విడుదల అయిన తర్వాత కేసుకు సంబంధించిన సాక్ష్యాలను తారుమారు చేయడానికి ఎలాంటి ప్రయత్నం చేయరాదని సూచించింది. మనీలాండరింగ్ ఆరోపణలతో సిబిఐ ఫిబ్రవరి 28న యునైటెడ్ కింగ్‌డమ్‌ను నుంచి తిరిగి వస్తుండగా చెన్నై విమానాశ్రయంలో అరెస్ట్ చేసిన సంగతి విదితమే. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా ఈ కేసులో విచారణ జరుపుతోంది. సిబిఐ 12రోజులు పాటు కార్తిని తమ కస్టడీలో ఉంచి విచారణ జరిపింది. అయితే ఆయన విచారణకు సహకరించడంలేదని బిపిఐ గతంలో పలుమార్లు పేర్కొంది. ఆ తర్వాత కోర్టు కార్తికి మార్చి 24 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో పోలీసులు ఆయనను తీహార్ జైలుకు తరలించారు. శనివారంతో జ్యుడీషియల్ కస్టడీ ముగియనుండగా శుక్రవారం ఆయనకు బెయిల్ లభించింది.

ప్రపంచానికి జార్ఖండ్ పర్యాటకం

జార్ఖండ్ పర్యాటక మంత్రి అమర్‌కుమార్ బౌరి



(జార్ఖండ్ నుంచి మన తెలంగాణ ప్రతినిధి అరుణ్)

జార్ఖండ్ రాష్ట్రంలో పర్యాటకం భూగర్భ గనిలో దాగి ఉన్నట్లుగా మారిందని దీనిని వెలికి తీసి ప్రపంచానికి చూపించాల్సిన సమయం ఆసన్నమైందని ఆ రాష్ట్ర పర్యాటక మంత్రి అమర్‌కుమార్ బౌరి అన్నారు. రాజధాని నగరం రాంచిలో శుక్రవారం 'జార్ఖండ్ ట్రావెల్స్ మార్ట్'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. వివిధ రాష్ట్రాలకు పర్యాటక ఏజెన్సీల ప్రతినిధులు ఈ మార్ట్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ప్రకృతి అందాలు కలిగిన జార్ఖండ్ రాష్ట్రాన్ని పర్యాటకంలో మరింత ముందుకు తీసుకువెళ్తామన్నారు. రాంచికి 50 కిలోమీటర్ల దూరంలోనే 11 జలపాతాలు ఉన్నాయని, ప్రతీదానికీ ఒక్కో ప్రత్యేకత ఉందన్నారు. ఒక్క జలపాతంతోనే పర్యాటకులను ఆకట్టుకునే అనేక రాష్ట్రాలు ఉన్నాయని, జార్ఖండ్‌లో అందమైన పదకొండు జలపాతాలతో పర్యాటక ప్రాధాన్యతను ప్రపంచానికి చాటిచెప్పటం గర్వకారణంగా ఉంటుందన్నారు. జార్ఖండ్ రాష్ట్రం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోందన్నారు. విస్తారమైన అడవులు, ఎత్తైన కొండలు జార్ఖండ్‌కు దేవుడు అందించిన ప్రకృతి అందాలన్నారు. వీటిని ప్రపంచానికి చూపించాలని చెప్పారు. దేశంలోని 40% మినరల్ రిజర్వాయర్స్ (ఖనిజ భాండాగారాలు) జార్ఖండ్‌లోనే ఉన్నాయన్నారు. ప్రతి ఏటా సగటున మూడు కోట్ల మంది పర్యాటకులు రాష్ట్రంలోని ప్రాంతాలను, చారిత్రక సంపదను చూడడానికి వస్తున్నారన్నారు. పర్యాటకంలో దేశంలో 9వ స్థానంలో ఉన్నామని, దీనిని మరింత మెరుగుపర్చాల్సి ఉందన్నారు. ఈ ట్రావెల్ మార్ట్ అందుకు ఉపకరిస్తుందని ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జార్ఖండ్ రాష్ట్ర పర్యాటక అధికారులు పాల్గొన్నారు.

త్వరలో మాదిగలకు తీపి కబురు : ఎంపి కవిత



మనతెలంగాణ/ ఖలీల్‌వాడి (నిజామాబాద్ జిల్లా): మాదిగ సామాజిక వర్గం సాధక బాధకాలు తెలిసిన సిఎం కెసిఆర్ త్వరలోనే తీపి కబురు వినిపించనున్నారని పార్లమెంట్ సభ్యురాలు కవిత తెలిపారు. నగరంలోని పులాంగ్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దప్పుచప్పుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపికి డప్పు కళాకారులు, కర్మాచారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కవిత మాదిగలను ఉద్దేశించి మాట్లాడారు. డిమాండ్ల సాధన కోసం ఊరూరా నిరంతర ఉద్యమాలు చేయడం పోరాట స్ఫూర్తికి నిదర్శనమన్నారు. మాదిగ జాతి ఔన్నత్యాన్ని పెంపొందించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సమస్యలపై సిఎం కెసిఆర్ సానుకూలంగా ఉన్నప్పటికీ మరికొంత సమయం సంయమనం పాటించాలని, త్వరలోనే మీరు ఊహించిన ప్రకటన వెలువడుతుందని అన్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఎమ్మార్పీస్ కార్యకర్తలు కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నాంపల్లి భూమన్న, పోసాని, ఇతర కార్యకర్తలు, కళాకారులు పాల్గొన్నారు.

నూతన వేతన సవరణ చేయాలి



మన తెలంగాణ / హైదరాబాద్ : ఆర్‌టిసి యాజమాన్యం, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కార్మికులకు నూతన వేతన సవరణ చేయాలని, లేనట్లయితే కలిసొచ్చే అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ హెచ్చరించింది. కార్మికులకు నూతన వేతన సవరణ, సమస్యల సరిష్కారం కోసం ఐదు రోజుల పాటు రిలే నిరహార దీక్షలు నిర్వహించిన ఎంప్లాయీస్ యూనియన్ శుక్రవారం యూనియన్ కార్యాలయం నుంచి బస్‌భవన్ వరకు ప్రదర్శనను, అనంతరం అక్కడ మహాధర్నాను నిర్వహించింది. ధర్నాను ఉద్దేశించి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు ఎస్.బాబు, ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.వెంకట్‌గౌడ్, కార్యదర్శులు సిహెచ్.నర్సయ్య, కె.రామిరెడ్డి, అహ్మద్, సహాయ కార్యదర్శులు ఎ.జ్యోతి, ఎ.త్రిలోచన, ఎన్.మంగ ప్రసంగించారు. వేతన ఒప్పంద కాలం ముగిసి ఏడాది కావస్తున్నా నేటికీ కార్మికులకు నూతన వేతన ఒప్పందం చేసుకోవడంలో గుర్తింపు సంఘం టిఎంయు విఫలమైందని రాజిరెడ్డి విమర్శించారు. యాజమాన్య కార్మిక వ్యతిరేక చర్యలకు టిఎంయు వంతపాడుతోందని, కార్మికుల ప్రయోజనాలను పణంగా పెడుతోందని విమర్శించారు. ఆర్‌టిసి కార్మికులకు 'సకల జనుల సమ్మె' కాలాన్ని వేతనంతో కూడిన సెలవుగా మంజూరు చేయాలని ఎస్.బాబు డిమాండ్ చేశారు. లాభనష్టాలను బేరీజు వేసుకోకుండా ఆర్‌టిసిని కాపాడే భాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. మోటారు వాహనాల పన్ను, డీజిల్‌పై పన్ను తదితర అన్ని రకాల పన్నుల నుంచి మినహాయింపు ఇవ్వడం ద్వారా ఆర్‌టిసిపై ఆర్థిక భారాన్ని తగ్గించాలన్నారు. అంతకుముందు యూనియన్ కార్యాలయం వద్ద జరిగిన రిలే నిరహర దీక్షలను ఉద్దేశించి శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు పి.ప్రేమ్‌పావని, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎన్.కరుణకుమారి మాట్లాడుతూ ఆర్‌టిసిలో మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సంస్థ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మహిళా కండక్టర్లకు రాత్రి 9 గంటల లోపు పూర్తయ్యే డ్యూటీలను వేయాలని కోరారు. దీక్షా శిబిరంలో శుక్రవారం ఆర్‌టిసి మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్‌టిసి డ్రైవర్లకు ప్రత్యేక వైద్య విధానం

మన తెలంగాణ / హైదరాబాద్ : ఆర్టీసీ డైవర్ల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య పరీక్షా విధానాన్ని అమలు చేస్తున్నామని రవాణా శాఖ మంత్రి మహేందర్ రెడ్డి తెలిపారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రయాణీకుల భద్రతను దృష్టిలో పెట్టుకుని డ్రైవర్ల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం క్రమం తప్పకుండా వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. క్యాన్సర్, గుండెపోటు వంటి ప్రమాదకరమైన వ్యాధులతో పాటు ఇతరత్ర ఆరోగ్య సమస్యలన్నింటి చికిత్స కోసం రాష్ట్రంలో 130 ఆసుపత్రులు ఉన్నాయన్నారు. వీటితో పాటు ప్రముఖ ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ చికిత్స అందించే ఏర్పాట్లు చేశామన్నారు. వారి కుటుంబసభ్యులకు కూడా ఉచితంగానే వైద్యమందిస్తున్నామని తెలిపారు. ఏదేని అసాధారణ పరిస్థితిని కలిగి ఉంటే తార్నాకలోని ఆర్టీసి ఆసుపత్రిలో క్షుణ్ణంగా చికిత్స అందించబడుతుందని చెప్పారు. 45ఏళ్లు వచ్చేవరకు ప్రతి మూడేళ్ల కోసారి ఏ–1 కేటగిరి కింద డ్రైవర్లను వైద్యపరీక్షలకు పంపిస్తామన్నారు. 45 ఏళ్ల వయసు దాటిన వారిని ఏడాదికోసారి వైద్యపరీక్షలకు పంపిస్తామని తెలిపారు.

గీత పనివారల సంఘం హర్షం

మన తెలంగాణ / హైదరాబాద్ : కల్లుగీత సహకార సంఘాల, టిఎఫ్‌టి లైసెన్సు కాలాన్ని 10 ఏళ్లకు పొడిగిస్తామని, టిఎఫ్‌టిలను సొసైటీలుగా మార్చుకునేందుకు అనుమతి, చెట్టు పన్ను రద్దు, 5 ఎకరాలలో గీత భవన నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ప్రకటించడాన్ని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ స్వాగతించారు. వృత్తిదారులు చాలాకాలంగా సహకార సంఘాలకు, టిఎఫ్‌టిలకు శాశ్వత లైసెన్సు, టిఎఫ్‌టిలను సొసైటీలగు మార్చుకునేందుకు అనుమతి కోసం, వృత్తి వనం, ఉపాధి గ్యారంటీతో సమగ్రచట్టం కావాలని చేస్తున్న ఆందోళనకు ముఖ్యమంత్రి ప్రకటన పాక్షిక విజయమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వనంపై గీత వృత్తిదారులకు హక్కు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వన పెంపకానికి 5 ఎకరాల ప్రభుత్వ భూమిని సొసైటీలకు కేటాయించాలనే జిఓ గురించి, ఏజెన్సీ ఏరియాల గీత కార్మికుల సమస్యల పరిష్కారం, రద్దైన పెన్షన్‌ల పునరుద్ధణ, పెన్షన్‌ను వృత్తి పెన్షన్‌గా గుర్తించి రూ.2 వేలుగా ప్రకటించే విషయాల గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించకపోవడం విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గీత వృత్తిదారులు సంక్షేమం కోసం రూ.3 వేలను బడ్జెట్‌లో కేటాయించాలని, వృత్తిని ఆధునీకరించి పరిశ్రమగా ఆధునీకరించి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

సంచారజాతులకు డబుల్ బెడ్ రూమ్‌లు

మన తెలంగాణ/హైదరాబాద్ : సంచారజాతుల వారికి జిల్లా కేంద్రాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని బిసి సంక్షేమశాఖ మంత్రి జోగు రామన్న తెలిపారు. శుక్రవారం మండలిలో ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ సంచార జాతుల కుల సంఘాలతో సమావేశాలు నిర్వహించామని, వారిచ్చిన సమాచారంతో పాటు ప్రభుత్వం చేసిన అధ్యయనం ప్రకారం మొత్తం 36 కులాలు చాలా వెనుకబడినట్లు గుర్తించామన్నారు. వీరి సంఘాల నాయకులతో సమావేశమై వారు ఏ జిల్లా కేంద్రాల్లో నివాసముంటారో జాబితా ఇవ్వమని కోరామని, ఆ జాబితా మేరకు వారికి అక్కడే ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వారి పిల్లలకు విద్యావకాశాలు కల్పిస్తున్నామని, ఇప్పటి వరకు 1200 మందిని పాఠశాలల్లో చేర్పించామన్నారు. వారికి ఎలాంటి ప్రవేశ పరీక్ష లేకుండా బిసి గురుకులాల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. 2016లోనే ఎంబిసి కార్పొరేషన్‌ను ఏర్పాటుచేశామని ఈ సంచార జాతులు దీని పరిధిలోకే వస్తాయన్నారు. వీరిని ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రణాళిక తయారు చేస్తున్నామని చెప్పారు. వీరిని ఓబిసి జాబితాలో చేర్చాలని కేంద్రానికి నివేదిక పంపించామన్నారు.

గడువులోగా మిషన్ భగీరథ పనులు

మన తెలంగాణ / హైదరాబాద్ : ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ణీత గడువు లోపలే పట్టణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ పనులు పూర్తికావాలని, అందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని అధికారులను మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు. పనులు నత్తనడకన నడుస్తూ ఉంటే, ఇబ్బందులు ఎదురవుతున్నట్లయితే తన దృష్టికి తేవాలని, పురపాలక కార్యదర్శి, జిల్లా కలెక్టర్ల సమన్వయంతో పరిష్కారం లభిస్తుందని సూచించారు. పురపాలకశాఖ కార్యదర్శి, సిడిఎంఎ అధికారులు, ఇంజనీర్ ఇన్ ఛీఫ్, వర్కింగ్ ఏజెన్సీ ప్రతినిధులతో మంత్రి శుక్రవారం సిడిఎంఎ కార్యాలయంలో పనుల పురోగతిపై సమీక్ష జరిపారు. త్వరలో పనులు పూర్తయ్యే పట్టణాల జాబితాను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పట్టణంలో ఏయే తేదీల లోపల పనులు పూర్తవుతాయో ఛార్ట్ రూపొందించి తనకు తెలియజేయాలని, గడువులోపల పనులు పూర్తిచేసే వర్కింగ్ ఏజెన్సీలకు ప్రోత్సాహకాలు ఇస్తామని స్పష్టం చేశారు. అమృత్ పథకం కింద ఉన్న పది పట్టణాల్లో జరుగుతున్న పనులను సమీక్షించడంతో పాటు రానున్న వర్షాకాలంకల్లా పనుల్ని తుది దశకు తీసుకురావాలని స్పష్టం చేశారు. అన్ని అమృత్ పట్టణాల్లో పనులు వేగంగా జరుగుతున్నట్లు అధికారులు వివరించారు.

వాట్సాప్‌లో పది ప్రశ్నాపత్రం

- ఏడుగురిపై కేసు నమోదు
- ఆరుగురి అరెస్ట్, పరారీలో టీచర్



మన తెలంగాణ/ఖానాపూర్ : పదవ తరగతి ప్రశ్నపత్రాల లీక్ ఆగడం లేదు. పదవ తగరతి ప్రశ్నాపత్రాలు లీక్ అయి మాస్ కాపీయింగ్ జరుగుతూనే ఉంది. మొన్న ఆదిలాబాద్ జిల్లా తాడిహత్నూర్ కేంద్రంలో, నిన్న జగిత్యాల జిల్లా కొడిమళ్యాలలో, నేడు తాజాగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్ష ప్రారంభమైన అరగంటకే ప్రశ్నాపత్రం లీక్ అయింది. శుక్రవారం పదవ తరగతి సామాన్యశాస్త్రం మొదటి పేపర్ పరీక్ష జరుగుతుండగా పరీక్ష ప్రారంభమైన కొద్ది సమయానికే వాట్సాప్ ద్వారా ప్రశ్నాపత్రం లీక్ అయింది. ఖానాపూర్‌కు చెందిన రమణప్రశాంత్ అనే వ్యాపారి తన బిడ్డ పదవ తరగతి పరీక్షలు రాస్తున్నాడు. పదవ తరగతిలో తన బిడ్డను ఎలాగైనా పాస్ చేసుకోవడానికి తన మిత్రుడైన లక్ష్మణ్‌చాందకు చెందిన మన్మద్‌రెడ్డి అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడిని సహకారం కోరగా ఆయన తన వాట్సాప్ ద్వారా పదవ తరగతి సామాన్యశాస్త్రం మొదటి పేపర్‌ను వాట్సాప్ ద్వారా రమణప్రశాంత్‌కు అంద జేశారు. ప్రశ్నాపత్రం తన వాట్సాప్‌కు రాగానే రమణ ప్ర సాద్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు తనకు వచ్చిన ప్రశ్నాపత్రాన్ని లీక్ చేయగా ఆ పాఠశాలకు చెందిన కొంత మంది ఉపాధ్యాయులు జవాబు పత్రాలను సిద్ధం చేస్తుండగా ఖానాపూర్ సిఐ ఆకుల అశోక్ దాడి చేసి జవాబు పత్రాలు తయారు చేస్తున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయులను పట్టుకున్నారు. ఖానాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షా కేంద్రానికి సమీపంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ప్రశ్నా పత్రాలకు జవాబులు తయారు చేయడం విశేషం. పట్టుకున్న ఉ పాధ్యాయులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. వాట్సాప్ ద్వారా ప్రశ్నాపత్రాలు లీక్ అయి పూర్తి విచారణ జరిపిన సిఐ శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వివరాలను వెల్ల డించారు. రమణప్రశాంత్ అనే వ్యాపారి పదవ తరగ తిలో తన బిడ్డను ఎలాగైనా పాస్ చేయించు కోవడానికి తన మిత్రుడైన మన్మద్ రెడ్డి సహకారంతో ప్రశ్నాపత్రం లీక్ అయిందన్నారు. పదవ తరగతి పశ్నాపత్రానికి వాట్సాప్ ద్వారా లీక్ చేసిన మన్మద్‌రెడ్డిని మొదటి ముద్దాయిగా, రమణప్రశాంత్‌ను రెండోవ ముద్దాయిగా మాస్ కాపీయింగ్‌కు పాల్పడేందుకు జవాబుపత్రాలు రాస్తున్న కృష్ణ టాలెంట్ స్కూల్‌కు చెందిన గంగాధర్, రవికుమార్, ఇప్ప సాయన్న, కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ రాజేందర్‌లపై కేసు నమోదు చేసి నిర్మల్ కోర్టుకు తరలిస్తున్నట్లు సిఐ ఆకుల అశోక్ పోలీస్ స్టేషన్‌లో విలేకరులకు వివరించారు. ప్రశ్నాపత్రం లీక్ ప్రధాన సూత్రధారి అయిన లక్ష్మణచాందకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మన్మద్‌రెడ్డి పరారీలో ఉన్నాడని ఆయన కోసం ప్రత్యేక పోలీసుల బృందం గాలిస్తున్నట్లు సిఐ వివరించారు.

స్కూల్‌పై కఠిన చర్యలు : డిఇఒ

పదవ తరగతి పశ్నాపత్రం లీక్ అయిన సంఘటనల్లో నిర్మల్ డిఇఒ ప్రణీత ఖానాపూర్‌కు వచ్చారు. పోలీస్‌స్టేషన్‌లో పశ్నాపత్రాల లీక్‌పై పోలీసుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసులతో పాటు డిఇఒ కూడా విలేకరులతో మాట్లాడారు. చూసిరాతలను ప్రోత్సహించేందుకు ప్రశ్నాపత్రాలను లీక్ చేసి జవాబు పత్రాలను తయారు చేసిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌పై గట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

బిజెపి నేతల అరెస్టులు

మన తెలంగాణ/సిటీబ్యూరో : రైతు సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లాలని భారతీయ జనతా పార్టీ ఇచ్చిన 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమంలో అడుగడుగునా పోలీసుల అరెస్టుల పర్వం కొనసాగింది. నగరంలో దాదాపు వేయి మంది వరకు భాజపా నాయకులు, కార్యకర్తలు, రైతులు అరెస్టు అయ్యారు. ఈ సందర్భంగా నగర బిజేపీ అధ్యక్షులు ఎన్.రామచంద్రారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తోందని విమర్శించారు. రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ, ప్రభుత్వం గిట్టుబాటు ధర, రుణాల విషయాలపై స్పందించడంలేదని మండిపడ్డారు. ఈ విషయాన్ని అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్దామంటే పోలీసులు అడుగడుగునా అరెస్టులు చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా జరుగుతోన్న కార్యక్రమంపై అణచివేసే ధోరణితో పోలీసులు వ్యవహరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అరెస్టు అయిన వారిలో బిజేపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్, బిజేపి ఎల్పీ నాయకుడు కిషన్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఎన్‌విఎస్ ప్రభాకర్, రాంచెంద్రా రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వికలాంగులను పెళ్లి చేసుకుంటే ఇచ్చే ప్రోత్సాహకం లక్షకు పెంపు

మన తెలంగాణ / హైదరాబాద్ : వికలాంగులను పెళ్ళి చేసుకునే సాధారణ వ్యక్తులకు ఇచ్చే ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం రెట్టింపు చేసింది. ఇదివరకు రూ.50 వేలు ప్రోత్సాహకంగా అందజేసేవారు, ఇపుడు దానిని రూ.లక్ష పెంచింది. మహిళా శిశు సంక్షేమ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

పరకాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు

మన తెలంగాణ/హైదరాబాద్ : వరంగల్ రూరల్ జిల్లాలో కొత్తగా పరకాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటవుతోంది. దీనిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడటానికి సంబంధించిన ఫైల్‌పై సిఎం కెసిఆర్ శుక్రవారం సంతకం చేశారు. పరకాల, ఆత్మకూరు, శాయంపేట, దామెర, నడికుడ మండలాలను కలిపి పరకాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటవుతోంది. ఈ డివిజన్ ఏర్పాటు పట్ల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

టోటెం డైరెక్టర్లు అరెస్టు

మనతెలంగాణ/ సిటీబ్యూరో : బ్యాంకులకు రూ.313 కోట్ల మేర కుచ్చుటోపి పెట్టిన టొటెం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వ్యవహారంపై సిబిఐ దర్యాప్తు కొనసాగుతుంది. ఆ సంస్థ డైరెక్టర్లు ఇళ్లు, కార్యాలయాలపైనా సిబిఐ తనిఖీలు శుక్రవారం కూడా కొనసాగాయి. కాగా టొటెం సంస్థ డైరెక్టర్లు తొట్టెంపూడి సలలిత్, కవితను బెంగళూరులో సిబిఐ అరెస్టు చేసింది. బ్యాంక్‌లను మోసగించారనే అభియోగాలపై గత గురువారం కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ సంస్థ తమను రూ. 313.84 కోట్లు మేర మోసగించిందని పేర్కొంటూ హైదరాబాద్‌లోని యూనియన్ బ్యాంక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టొటెం కంపెనీ, ఇద్దరు డైరెక్టర్లు మరికొందరిపై సిబిఐ కేసులు నమోదు చేసింది. ఈ కంపెనీ మొత్తం ఎనిమిది బ్యాంక్‌లు, ఆర్థిక సంస్థల సమాఖ్యకు రూ.1394.43 కోట్లు మేర బకాయిపడినట్టు సిబిఐ గురువారం వెల్లడించిన విషయం విదితమే. మరిన్ని ఆధారాలను, సమాచారాన్ని సేకరించేందుకు టొటెం సంస్థ కార్యాలయాలు, డైరెక్టర్లకు సంబంధించిన కార్యాలయాలపై సోదాలు సాగనున్నట్టు తెలుస్తోంది. మరికొంతమందిని అదుపులోకి తీసుకుని సిబిఐ విచారించనున్నట్టు సమాచారం.

దక్కన్ క్రానికల్ ఎండిపై కేసు నమోదు....

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపనీకి నష్టం వాటిల్లేలా వ్యవహరించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు దక్కన్ క్రానికల్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డిపై సిబిఐ కేసు నమోదు చేసింది. ఐఆర్‌డిఎ నిబంధనలకు విరుద్ధంగా డిబెంచర్లను కొనుగోలు చేసినట్టు ఫిర్యాదులో యుఐఐ పేర్కొన్నట్టు తెలిసింది. 2011లో డిటిహెచ్‌ఎల్‌లో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ పెట్టుబడులుపెట్టినట్టు వెల్లడించింది. అయితే, డిటిహెచ్‌ఎల్ వ్యవహారంతో ఇన్సూరెన్స్‌కు రూ. 30.54 కోట్లు మేర నష్టం వాటిల్లినట్టు ఆరోపించినట్టు తెలిసింది.

కాంగ్రెస్ పార్టీ అవిశ్వాసం

(మూడవ పేజీ తరువాయి)

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు అవిశ్వాసం పెట్టినా కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలు లోక్‌సభలో అవిశ్వాస తీర్మానానికి స్పీకర్‌కు నోటీసులు ఇచ్చినప్పుడు తాము మద్దతు ప్రకటించామని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వంపై వైఎస్సార్, టీడీపి లు శుక్రవారం లోక్‌సభ సెక్రటరీ జనరల్ స్నేహలతా శ్రీవాస్తవకు మరోసారి నోటీసులు అందచేశారు. శుక్రవారం ఉదయం 11గంటలకు లోక్ సభ ప్రారంభం కాగానే టీఆర్ ఎస్, అన్నాడీఎంకే సభ్యుల ఆందోళనతో సభ మధ్యాహ్నం 12గంటలకు వాయిదా పడింది. తిరిగి 12గంటలకు సభ ప్రారంభం కాగానే .. వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, టీడీపీ ఎంపీ తోట నర్సింహంలు అవిశ్వాస తీర్మానంపై నోటీసులు ఇచ్చారన్న స్పీకర్.. ''సభ సజావుగా సాగినప్పుడు మాత్రమే దానిపై ముందుకు వెళతానని స్పష్టం చేస్తున్నా.. అవిశ్వాసానికి మద్దతు ఇచ్చే ఎంపీలంతా ఒకచోటి వస్తే లెక్కింపునకు సులువుగా ఉంటుంది. ఇదంతా జరగాలంటే ఆందోళన చేస్తోన్న ఎంపీలు తమ తమ స్థానాల్లో కూర్చోవాలి..' అని అన్నారు. కాని అప్పటికే పోడియం వద్దకు చేరుకొని ఆందోళన చేస్తోన్న టీఆర్ఎస్, ఎంపీలు ఎంతకీ వెనక్కి తగ్గకపోవడంతో స్పీకర్ సభను మంగళవారానికి వాయిదావేస్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు రాజ్యసభలోనూ సీన్ అసలు మారలేదు. వారం రోజులుగా ఏం జరుగుతుందో ఇవాళ అదే జరిగింది. కాకపోతే లోక్ సభ ప్రారంభమైన 2, 3 నిముషాల్లోపే వాయిదా పడితే... రాజ్యసభలో కనీసం ఓ 10 నిముషాలు హడావుడి జరిగింది. విపక్షాల నిరసనలతో సభ హోరెత్తింది. టీడీపీ, వైఎస్సార్ కాంగ్రెస్, అన్నాడీఎంకే సభ్యులు రాజ్యసభ ఛైర్మన్ పోడియం వద్దకు చేరుకొని తమ డిమాండ్లపై నిరసన తెలిపారు. ఛైర్మన్ వెంకయ్యానాయుడు ఎంత వారించినా సభ్యులు వినకపోవడంతో సభను సోమవారానికి వాయిదా వేశారు. అనంతరం పలువురు రాజ్యసభ సభ్యులు ఛైర్మన్ వెంక్యనాయుడుని ఆయన కార్యాలయంలో కలసి, సోమవారం లోక్ సభ కు సెలవు ప్రకటించిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రాజ్యసభ కు కూడా సెలవు ప్రకటించాలని కోరారు. వారి విన్నపాన్ని అంగీకరించిన ఛైర్మన్ సభకు సోమవారం సెలవు ప్రకటిస్తూ నిర్ణయాన్ని వెలువరించారు. లోక్ సభ వాయిదా పడిన అనంతరం వైఎస్సార్ పార్టీ ఎంపీలు మాట్లాడుతూ.... అవిశ్వాసంపై ఈ నెల 27న చర్చకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ప్రత్యేక హోదాపై చర్చ జరిగే వరకూ తమ పోరు కొనసాగుతుందని స్పష్టం చేశారు. సభలో చర్చ జరిగే వరకూ నోటీసులు ఇస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ఇంతకు ముందు ఆరుసార్లు ఇచ్చిన నోటీసులపై సభలో చర్చ జరగని సందర్భంగా మళ్లీ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తానని వైసీపీ రాజ్యసభ సభ్యుడు వియసాయిరెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రధాని కార్యాలయాన్ని కించపరుస్తూ చంద్రబాబు వ్యాఖ్యలు చేశారని, రాష్ట్ర శాసనసభలో లేని తన గురించి చంద్రబాబు విమర్శిస్తూ మాట్లాడారని అందుకే సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తానన్నారు. అలాగే కేసుల మాఫీకి ఎన్డీఏతో మళ్లీ కలవాలని తెలుగుదేశం పార్టీ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రాజకీయ పార్టీలు, కూటములకు విడాకులు ఇవ్వడం, మళ్లీ మళ్లీ కలిసిపోవడం చంద్రబాబుకు అలవాటేనని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రులతో టీడీపీ ఎంపీల రహస్య భేటీలు, ప్యాకేజీ సాధన కోసం జరుగుతోన్న ప్రయత్నాలను ఆయన తప్పుపట్టారు. అవినీతి, అక్రమాలు బయటపడతాయనే భయంతోనే తిరిగి బీజేపీతో రీయూనియన్ అయ్యేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారని చెప్పారు. అంతకుముందు పార్లమెంట్ ఆవరణలో టీడీపీ ఎంపీలు ఆందోళనకు దిగారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన హామీలు నెరవేర్చాలంటూ నినాదాలు చేశారు. రోజుకొక వేషధారణతో నిరసన తెలిపే తెలుగుదేశం పార్టీ ఎంపీ శివప్రసాద్ ఇవాళ పోలవరం రైతు అవతారంతో నిరసన వ్యక్తం చేశారు.

పాస్‌పుస్తకాల పంపిణీ

(మూడవపేజీ తరువాయి)

ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని తెలిపారు. భూ రికార్డుల ప్రక్షాళన దాదాపుగా పూర్తి కావచ్చిందని, జగిత్యాలలో వంద శాతం, మహబూబ్‌నగర్‌లో 97 శాతం పూర్తయ్యిందన్నారు. రాష్ట్రంలోని 568 మండలాల పరిధిలో 10 వేల 823 గ్రామాలలో 2.56 కోట్ల (2,56,70,814) ఎకరాల భూములకు గాను ఇప్పటివరకు 2.39 కోట్ల (2,39,81,994) ఎకరాల ప్రక్షాళన క్లియర్ అయ్యిందని, మరో 16.88 లక్షల ఎకరాలు పూర్తి కావాల్సి ఉందన్నారు. కొన్ని చోట్ల సమస్యలున్నా త్వరలోనే పరిష్కారమవుతాయని తెలిపారు. అసైన్డ్ భూములను పేదలకు అమ్మినట్లైతే వారికి పట్టాలిస్తామన్నారు. వక్ఫ్, ఎండోమెంట్ భూములను కబ్జాల నుండి కాపాడేందుకు చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. సాదా బైనామా దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు.

ఆప్ ఖుష్

(మూడవపేజీ తరువాయి)

సంజీవ్ ఖన్నా, చందర్ శేఖర్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వారిపై అనర్హత వేటుకు ఎన్నికల సంఘం విధ్వంసకర సిఫార్సు చేసిందని ధర్మాసనం తెలిపింది. ఈ ఉదంతానికి సంబంధించి సహజన్యాయం ఉల్లంఘన జరిగిందని, ఢిల్లీ అసెంబ్లీ సభ్యత్వాల అనర్హతకు ముందు వారికి కనీసం మౌఖికంగా వివరణ ఇచ్చుకునే అవకాశం ఇవ్వలేదన్నారు. వారి అనర్హత వేటుకు భారత ఎన్నికల సంఘం జనవరిలో వెలువరించిన సిఫార్సులలో ఉటంకించిన అభిప్రాయాలు చట్టవిరుద్ధంగా ఉన్నాయని, నిబంధనలను ఉల్లంఘించినట్లుగా ఉన్నాయన్నారు ఎన్నికైన ప్రజా ప్రతినిధులను అనుచితం గా అనర్హులుగా ప్రకటించారని, ఇది అన్యాయమని, దీనిని హైకోర్టు చక్కదిద్దిందని, ఢిల్లీ ప్రజలకు న్యాయం చేసిందని ఆప్ అధినేత, సిఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఇది ప్రజా విజయం, ప్రజలకే అభినందనలు అని తెలిపారు. ప్రజా ప్రతినిధుల అనర్హత వేటుకు సంబంధించిన కేసులో హైకోర్టు 79 పేజీల తీర్పును వెలువరించింది. ఎన్నికల సంఘం సిఫార్సు చెల్లనేరదని పేర్కొన్న ధర్మాసనం ఎమ్మెల్యేల వాదనలను తిరిగి పరిశీలించాలని ఆదేశించింది.

ట్రీఆర్‌ఎస్

(మూడవ పేజీ తరువాయి)









కోలాహలంగా మారింది. ఉదయం తొమ్మిది గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. టిఆర్‌ఎస్ సభ్యులంతా తెలంగాణ భవన్ నుండి పోలింగ్ ప్రారంభమయ్యే సమయానికి అసెంబ్లీకి చేరుకున్నారు. ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అందరికంటే ముందు ఓటేశారు. తరువాత మంత్రులు మహేందర్‌రెడ్డి, హరీశ్‌రావులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆ తరువాత వరుసగా ఇతర మంత్రులు, టిఆర్‌ఎస్ ఎంఎల్‌ఏలు ఓటు వేశారు. స్పీకర్ ఎస్.మధుసూదనాచారి 9:30 గంటల ప్రాంతంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మధ్యాహ్నం ఓటు వేశారు. ఎంఐఎం శాసనసభాపక్ష నాయకులు అక్బరుద్దీన్ ఓవైసీ ఆధ్వర్యంలో ఆ పార్టీకి చెందిన మొత్తం ఏడుగురు ఎంఎల్‌ఏలు ఓటు వేశారు. మరోవైపు కాంగ్రెస్ సభ్యులంతా ఉదయం పది గంటలకు సిఎల్‌పి చేరుకున్నారు. టిఆర్ ఎస్ ఎంఎల్‌ఎలలో చివరగా నారాయణ్‌పేట్ ఎంఎల్‌ఏ రాజేందర్‌రెడ్డి ఓటేశారు. ఆయన తిరుపతి నుండి నేరుగా శాసనసభకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

మరోవైపు కాంగ్రెస్ ఎంఎల్‌ఏలు ఉదయం పది గంటలకు సిఎల్‌పి కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ నుండి సిఎల్‌పి నేత కె.జానారెడ్డి, పిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంఎల్‌ఏలు మల్లు భట్టి విక్రమార్క, డాక్టర్ జె.గీతారెడ్డి, డి.కె.అరుణ, పద్మావతి, టి.రామ్మోహన్‌రెడ్డిలు కలిసి పోలింగ్ కేంద్రానికి వెళ్ళి ఓటు వేశారు. అనంతరం ఎంఎల్‌ఏలు సి.హెచ్.వంశీ చంద్‌రెడ్డి, డాక్టర్ జి.చిన్నారెడ్డిలు విడివిడిగా వెళ్ళి ఓటేసి వచ్చారు. అందరికంటే చివరగా సిఎల్‌పి ఉపనేత టి.జీవన్‌రెడ్డి మధ్యాహ్నం 3 గంటలకు తన ఓటు వేశారు. టిఆర్‌ఎస్‌కు చెందిన 82, ఎంఐఎంకు చెందిన ఏడుగురు, కాంగ్రెస్‌కు చెందిన 17 మంది, సిపిఐకి చెందిన ఒక్క ఎంఎల్‌ఏ ఓటు హక్కు వినియోగించుకోగా, బిజెపికి చెందిన ఐదుగురు, టిడిపికి చెందిన ముగ్గురు, ఒక్క సిపిఐ(ఎం) సభ్యుడు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. పోలింగ్ సాయంత్రం నాలుగు గంటలకు ముగిసిన తరువాత, ఐదు గంటలకు కౌంటింగ్ ప్రక్రియ చేపట్టారు. రెండు గంటల తరువాత కౌంటింగ్ పూర్తయింది.

చెల్లని దొంతి మాధవరెడ్డి ఓటు

అసెంబ్లీ రికార్డుల్లో స్వతంత్ర ఎంఎల్‌ఏగా ఉన్న దొంతి మాధవరెడ్డి ఓటు వేశాక తన బ్యాలెట్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా ఉన్న రేగా కాంతారావుకు చూపించారు. నిబంధనల ప్రకారం కేవలం పార్టీ టిక్కెట్‌పై గెలిచిన అభ్యర్థులు మాత్రమే ఆ పార్టీ ప్రతినిధికి బ్యాలెట్ చూపించాల్సి ఉంటుంది. ఇండిపెండెంట్ ఎంఎల్‌ఏగా గెలిచిన మాధవరెడ్డి ఓటును కాంగ్రెస్ ప్రతినిధికి చూపడంతో ఎన్నికల అధికారులు ఈ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘంతో సంప్రదించినట్లు తెలిసింది. నిబంధనల ప్రకారం ఆ ఓటు చెల్లదని చెప్పడంతో, దొంతి మాధవరెడ్డి ఓటును కౌంటింగ్‌లో చెల్లనిదిగా పరిగణించారు.

ఏడు ఓట్లపై కాంగ్రెస్ ఫిర్యాదు

మరోవైపు కాంగ్రెస్ టిక్కెట్‌పై గెలిచిన రెడ్యానాయక్, అజయ్‌కుమార్, కోరం కనకయ్య, కాలె యాదయ్య, ఎన్.భాస్కర్‌రావు, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, జి.విఠల్‌రెడ్డిలు విప్‌ను ధిక్కరించి టిఆర్‌ఎస్‌కు ఓటేశారని కాంగ్రెస్ ప్రతినిధి రేగా కాంతారావు రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. వారి ఓటును పరిగణలోకి తీసుకోవద్దని, అలాగే టిఆర్‌ఎస్ అభ్యర్థులకు ఓటేసినందుకు వారిని అనర్హులుగా ప్రకటించాలని కోరారు.
దీనిపై కేంద్ర ఎన్నికల సంఘంతో రిటర్నింగ్ అధికారి సంప్రదించారు.రాజ్యసభ ఎన్నికల నిబంధనల ప్రకారం ఇతర పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా ఓటేసినప్పటికీ తమ పార్టీ ప్రతినిధికి బ్యాలెట్ చూపించినా ఓటు చెల్లుతుందని ఇసి స్పష్టం చేయడంతో ఆ ఏడులు ఓట్లను పరిగణలోకి తీసుకున్నారు.




గ్రూప్–2పై హైకోర్టుకు న్యాయవాదుల కమిటీ నివేదిక

మన తెలంగాణ/ హైదరాబాద్ : గ్రూప్–2 పరీక్షల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయనే ఆరోపణల కేసులో ముగ్గురు సీనియర్ లాయర్లతో కూడిన కమిటీ హైకోర్టుకు నివేదిక అందజేసింది. పార్ట్ ఏలో 120 పత్రాల్లో దిద్దుబాట్లు ఉన్నాయి. ఈ 120 మంది పత్రాల మూల్యాంకనానికి అనుమతి ఇచ్చారు. పార్ట్ బీలో తప్పులు కనబడలేదు. పార్ట్ ఏలో 120 మంది అభ్యర్థుల పత్రాల్లో దిద్దుబాట్లను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సైతం గుర్తించింది. కావాలని ఈ తప్పులు చేశారని చెప్పడానికి ఆధారాలు లేవు. సర్వీస్ కమిషన్ ఉద్దేశపూర్వకంగా చేసిందనే ఆధారాలు కూడా లేవు. పార్ట్ ఏలో తప్పులు చేసిన వాటిని ఆమోదించారు. నిబంధనల ప్రకారం అనుమతించరాదు. ఈ తరహా తప్పులు చేసిన వారిందరి పట్ల ఒకేవిధమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. వివక్ష చూపినట్లుగా కనబడలేదు. ఎంపిక చేసిన 3147 మంది అభ్యర్థుల్లో కొంతమంది పత్రాల్లో దిద్దుబాట్లు ఉన్నాయి. దిద్దుబాట్ల ఆమోదంలో వివక్ష చూపలేదు. ఎంపిక చేసిన ఆ పత్రాలను 1:3 నిష్పత్తిలో ధ్రువీకరణ పత్రాల ఎంపిక చేశారు. వీటిలో ఓఎంఆర్ షీట్లలో దిద్దుబాటు చేసినవి 120 ఉన్నాయి. పార్ట్ ఏలో నెంబర్ వేయడం, రెండు బబ్లింగ్ చేయడం, బుక్‌లెట్‌నెంబర్ తప్పుగా వేయడం వంటి పొరపాట్లు చేశారు. ఇవన్నీ కంగారులో చేసినట్లుగా అనిపిస్తోంది. ఈపొరపాట్లను సరిచేయడం వల్ల నియామక ప్రక్రియపై ప్రభావం ఉందో లేదో హైకోర్టు మాత్రమే తేల్చాలి.

కెసిఆర్ సంకల్పబలం గొప్పది

❑ దాని ముందు కాంగ్రెస్ కుట్రలు పారవు ❑ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం ❑ రైతు ఆత్మహత్యలు 53 శాతం తగ్గాయి : హరీశ్‌రావు



మన తెలంగాణ/హైదరాబాద్ : సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకుంటున్నారని, చనిపోయినవారి పేర్లమీద ఫోర్జరీ సంతకాలతో కేసులు కూడా వేయిస్తున్నారని రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి టి.హరీష్‌రావు విమర్శించారు. శాసనసభలో గురువారం ఆ శాఖ పద్దులపై చర్చ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ నేతల కుట్రల కంటే సిఎం కెసిఆర్ సంకల్పబలం గొప్పదన్నారు. ప్రతిపక్షం ఎన్ని కుట్రలు చేసినా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేసి, తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మారుస్తామని ఉద్ఘాటించారు. పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు అవసరమైన ఇంజినీర్లను నియమించుకుంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ నేతలు న్యాయవాదులకు లక్షల రూపాయల్లో ఫీజులు చెల్లించి ప్రాజెక్టులు అడ్డుకునేందుకు కోర్టుల్లో కేసులు వేయిస్తున్నాయని, ఏ న్యాయవాదికి ఎవరు ఎంత చెల్లించారో తమకు తెలుసని అన్నారు. ఎవరి బ్యాంకు ఖాతాల నుంచి చెల్లింపులు జరిగాయో, విమాన టికెట్లను ఎవరు బుక్ చేశారో తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ నేత హర్షవర్ధన్‌రెడ్డి కోర్టులో కేసు వేసి రంగారెడ్డి జిల్లాలో కాల్వ పనులు తవ్వకుండా ఆపారని, అదే పార్టీకి చెందిన ఎంఎల్ఎ రామ్మోహన్‌రెడ్డి రంగారెడ్డి జిల్లాలో కాల్వ పనులు జరగడం లేదంటూ ధర్నా చేశారని హరీశ్‌రావు గుర్తుచేశారు. మంత్రి కెటిఆర్‌పై పోటీ చేసి ఓడిపోయిన కె.కె.మహేందర్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆరు కేసులు వేశారని, ఓటమిని జీర్ణించుకోలేకనే ఆ పార్టీ నాయకులు ప్రాజెక్టులను అడ్డుకోడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులకు రైతు ప్రయోజనాలకంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని పేర్కొన్నారు. తెలంగాణలో రైతు ఆత్మహత్యలు తగ్గినట్లు స్వయంగా కేంద్ర మంత్రి రాధామోహన్‌సింగ్ పార్లమెంట్‌లో ప్రకటించారని అన్నారు. తమది రైతు ప్రభుత్వం కాబట్టే రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు గత ఏడాది కంటే 53 శాతం తగ్గాయ ని తెలిపారు. బిజెపి పాలనలో ఉన్న మహారాష్ట్రలో రైతు ఆత్మహత్యలు 145 శాతం మేర పెరిగితే కాంగ్రెస్ పాలన లో ఉన్న కర్ణాటకలో 32 శాతం పెరిగాయని, కానీ తెలంగాణలో మాత్రం సానుకూల ఫలితాలు ఉన్నాయని అన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాల వల్ల రైతుల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం పెరిగాయని, దాంతో ఆత్మహత్యలు తగ్గాయని అన్నారు.

వినియోగంలోకి సిరిసిల్ల గుడిచెరువు

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గుడిచెరువు త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి వస్తుందని, మిడ్‌మానేరు రిజర్వాయర్ నుంచి ఎత్తిపోతల ద్వారా నీటిని తరలించనున్నట్లు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. లిఫ్టుల ఏర్పాటుకు రూ.17 కోట్లు విడుదల చేశామని, ఈ ప్రాజెక్టును రూ.74 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పంప్ హౌజ్ నిర్మాణం పనులు జరుగుతున్నాయని, రెండు కిలోమీటర్ల మేర అప్రోచ్ ఛానల్ పనులు పూర్తయ్యాయని తెలిపారు.

కోయిల్ సాగర్ కాలువల ఆధునీకరణ

కోయిల్ సాగర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వలను ఆధునీకరిస్తున్నామని, ఎడమ కాల్వ అభివృద్ధికి రూ.33 కోట్లు మంజూరు చేశామని, కుడి కాల్వ పనులు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద 58 వేల ఎకరాలకు, వరద నీటి కాలువ ద్వారా 11 చెరువులకు నీరు అందనుందని తెలిపారు. కుడి, ఎడమ కాల్వలను రీ ఇంజినీరింగ్ చేసి 630 క్యూసెక్కులు పారే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

వానాకాలం నాటికి ఉదయసముద్రం ప్రాజెక్టు

నల్గొండ జిల్లాలోని ఉదయసముద్రం ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని, వర్షాకాలం నాటికి పనులు పూర్తి చేసి పంటకు నీరందిస్తామని హరీశ్‌రావు స్పష్టంచేశారు. ఈ ప్రాజెక్టు కాంగ్రెస్ హయాంలోనే ప్రారంభమైనా పంప్ హౌస్, టన్నెల్ పనుల జోలికి వెళ్ళలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పనులు ముమ్మరమయ్యాయని, ఇప్పటికే రూ. 125 కోట్ల పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు నుంచి 40 చెరువులను నింపి లక్ష ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు వివరించారు. నకిరేకల్, నల్గొండ, తుంగతుర్తి నియోజకవర్గాలకు ఈ ప్రాజెక్టు ద్వారా తాగు, సాగునీరు అందిస్తామన్నారు.

48 గంటల్లో మ్యుటేషన్ : డిప్యూటీ సిఎం

రాష్ట్రంలో భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఉపముఖ్యమంత్రి మహ్మద్ మహమూద్ అలీ అన్నారు. చాలా సంవత్సరాల తర్వాత భూ రికార్డుల పరిశీలన జరిగిందని, ఇందుకు 1,007 రెవిన్యూ బృందాలు పనిచేశాయని తెలిపారు. భూమి రిజిస్ట్రేషన్ జరిగిన 48 గంటల్లో మ్యుటేషన్ జరిగేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఇరవై ఏళ్ల క్రితం రిజిస్ట్రేషన్ జరిగిన భూములకు కూడా రైతులు ఇప్పుడు మ్యుటేషన్ కోసం వస్తున్నారని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీష్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని సబ్ స్టేషన్లు, లైన్ల మార్పిడి ప్రక్రియ చురుకుగా సాగుతోందని, త్వరలో పనులు పూర్తవుతాయని అన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాలలో విప్పసారా తయారీకి అనుమతి లేదని, అనుమతులు ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

రాజకీయాలను దిగజార్చారు : ఉత్తమ్



మన తెలంగాణ / హైదరాబాద్ : రాష్ట్ర రాజకీయాలను అతి నీచమైన స్థితికి దిగజార్చిన ఘనత ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావుకే దక్కిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద శుక్రవారం రాజ్యసభ అభ్యర్థి బలరామ్ నాయక్, ఎంఎల్‌ఏటి.జీవన్ రెడ్డి, ఎ.రేవంత్ రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా గిరిజన నేత బలరాంనాయక్ పోటీ చేయగా, కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎంఎల్‌ఎలు కాలె యాదయ్య, రెడ్యా నాయక్, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, బిఎస్ రవీంద్ర నాయక్, విఠల్ రెడ్డి, భాస్కర్‌రావు పార్టీ విప్‌ను ధిక్కరించి టిఆర్‌ఎస్‌కు ఓటు వేశారని, ఈ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని, వారి ఓట్లు చెల్లకుండా చూడాలని ఫిర్యాదులో కోరినట్లు ఉత్తమ్ చెప్పారు. గతంలో ఇదే విధంగా జరిగినప్పుడు ఆ ఎంఎల్‌ఎల ఓట్లను తిరస్కరించడం జరిగిందన్నారు. ఇదే అంశంపై సిఎల్‌పి నేత జనారెడ్డి ద్వారా స్పీకర్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. మిర్యాలగూడ ఎంఎల్‌ఏ భాస్కరరావు మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చినందునే ప్రభుత్వం, అధికారులు సహకరించడం లేదని, ఇందుకు స్పీకర్ ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన ఫిర్యాదు అసెంబ్లీ కార్యదర్శి నర్సింహచార్యులకు ఇవ్వగా ఫిర్యాదు తీసుకుంటానని, దానికి అక్నాలెడ్జ్‌మెంట్ ఇవ్వలేనని చెప్పారని ఆయన తెలిపారు. అసెంబ్లీ సెక్రటరీ నర్సింహచార్యులు కూడా ప్రభుత్వ తొత్తుగా మారారని ఆయన ఆరోపించారు. టిఆర్‌ఎస్‌కు ఉన్న 63 మంది ఎంఎల్‌ఎల సంఖ్యాబలంతో ఇద్దరు అభ్యర్థులు మాత్రమే పోటీ చేయాలని, అందుకు విరుద్ధంగా ముగ్గురు అభ్యర్థులను ఎలా పోటీకి పెడతారని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని ముఖ్యమంత్రే స్వయంగా రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు.

మున్సిపాలిటీల స్వయం సమృద్ధికి కృషి

● హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతాం
● శాసనసభలో మంత్రి కెటిఆర్



మన తెలంగాణ/హైదరాబాద్ : మున్సిపాలిటీలు స్వయంసమృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అభివృద్ధికి విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువస్తున్నామని రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కె.తారకరామారావు తెలిపారు. శాసనసభలో గురువారం ఆ శాఖ పద్దులపై జరిగిన చర్చ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ, గతంలో మున్సిపాలిటీలకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరుకాలేదని, చరిత్రలోనే మొట్టమొదటిసారి 43 పట్టణాలలో మౌలిక వసతుల కల్పనకు రూ.వెయ్యి కోట్లకుపైగా నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. మున్సిపాలిటీలపై ఉన్న ప్రధానమైన భారాన్ని ప్రభుత్వమే తీసుకుందని, పట్టణాల్లో పార్కులు, రహదారులు, కూడళ్లకు నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. కాలుష్యం తగ్గించేందుకు అన్ని పట్టణాలకు 'స్వచ్ఛ టిప్పర్ల'ను ప్రభుత్వం సమకూరుస్తోందని, హైదరాబాద్, వరంగల్‌లలో వ్యర్థ పదార్థాల శుద్ధీకరణ ప్లాంట్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అన్ని మున్సిపాలిటీలలో అత్యున్నత ప్రమాణాలతో పౌరసేవా కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. నివాస యోగ్యతకు దేశంలోనే అత్యుత్తమ నగరంగా హైదరాబాద్ వరుసగా నాలుగేళ్ళుగా ఎంపికవుతోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2.65 లక్షల డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపడుతుంటే, అందులో లక్ష ఇళ్లు హైదరాబాద్‌లోనే ఉన్నాయని పేర్కొన్నారు. వీధి దీపాలకు 4 లక్షల ఎల్ఇడి లైట్లను అమర్చామని, విద్యుత్ బిల్లుల్లో నెలకు రూ35 కోట్లు ఆదా అవుతోందని చెప్పారు. హైదరాబాద్‌లో ప్రజా రవాణాను మరింత మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. హైదరాబాద్ మెట్రోలో ప్రస్తుతం రోజుకు 50–60 వేల మంది ప్రయాణిస్తున్నారని, త్వరలోనే మియాపూర్ నుంచి నాగోల్‌కు మెట్రో రైలును ప్రారంభిస్తామని తెలిపారు. నగర ప్రజల కోసం 826 ఆధునిక బస్ షెల్టర్ల నిర్మాణం చేపడుతున్నామని, దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలు తీసుకురావాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. మురికివాడల్లోని ప్రజలకు వైద్యం అందించేందుకు నగరంలోని 18 ప్రాంతాలలో బస్తీ దవాఖానాలను ప్రారంభించబోతున్నామన్నారు. నగరంలో ఒకప్పుడు ఖాళీ కుండల ప్రదర్శన జరిగేదని, ప్రస్తుతం నీటి సరఫరా, విద్యుత్ సరఫరా గణనీయంగా మెరుగుపడిందని తెలిపారు. సరస్సులను సుందరంగా తీర్చిదిద్ది, వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. చార్మినార్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. గండిపేటకు 100 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా రూ.100 కోట్లతో గండిపేట అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి కెటిఆర్ ప్రకటించారు.

ప్రమాదాల నివారణలో ముందంజ

ప్రమాదాల నివారణలో టిఎస్‌ఆర్‌టిసి దేశంలోనే ముందంజలో ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పి.మహేందర్ రెడ్డి అన్నారు. ప్రమాద కారక డ్రైవర్ల మీద కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రమాదాల నివారణకు సిరిసిల్లలో డ్రైవర్ల శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. బడ్జెట్‌లో ఆర్‌టిసి ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలను కేటాయించిందని, రూ.140 కోట్లతో కొత్త బస్సులు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఆర్‌టిసిలో మినీ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టామని తెలిపారు. నష్టాల్లో ఉన్న ఆర్‌టిసిని లాభాల్లోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని,ప్రస్తుతం 27 డిపోలు లాభాల్లోకి వచ్చాయని తెలిపారు.

ఎస్‌సి,ఎస్‌టిలకు ప్రాధాన్యత

46వేల ఎకరాల్లో 53 పారిశ్రామిక పార్కులు


మన తెలంగాణ/హైదరాబాద్ : పారిశ్రామిక వాడల్లో పరిశ్రమల ఏర్పాటుకు ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రాధాన్యత ఇస్తామని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ తెలిపారు. మండలిలో శుక్రవారం సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు రాష్ట్రంలో 46 వేల ఎకరాల్లో 53 పారిశ్రామిక వాడలను ఏర్పాటుచేశామని, 2005 నుంచి 2014 మధ్యకాలంలో రాష్ట్రంలో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదన్నారు. టిఎస్‌ఐపాస్ విధానాన్ని తీసుకువచ్చి పరిశ్రమల ఏర్పాటులో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. పరిశ్రమల కోసం తక్కువ మొత్తానికి లీజుకు అవసరం లేకున్నా ఎక్కువ స్థలాన్ని తీసుకుని దానిని దుర్వినియోగం చేస్తున్న కంపెనీలు, సంస్థలను ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటివరకు పది పెద్ద సంస్థలకు కేటాయించిన భూముల్లో సద్వినియోగంచేసుకోని 1,035ఎకరాలను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకున్నదన్నారు. ఈ ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని చెప్పారు. తెలంగాణ ఏర్పాటు చేయబోతున్న 'ఫార్మా సిటీ' దేశానికే తలమానికమని చెప్పారు. డ్రై పోర్టు ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామని, దీనిపై అధ్యయనం జరుగుతోందన్నారు. దీనికోసం చౌటుప్పల్ , జడ్చర్ల, విజయవాడ హైవేలకు సమీపంలో నగరానికి నాలుగువైపులా నాలుగు ప్రాంతాలను అధ్యయన సంస్థ సూచించిందన్నారు. ఫోర్బ్స్ కంపెనీతో ఎంఓయు కూడా కుదిరిందని తెలిపారు.

రూ.280కోట్లతో 20 చెరువుల శుభ్రం

హైదరాబాద్‌లో మొత్తం 185 చెరువులు ఉన్నాయని, వీటన్నింటిని దశలవారీగా శుభ్రం చేయాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా తొలిదశలో 280 కోట్ల రూపాయలతో 20 చెరువులను శుభ్రం చేయబోతున్నామన్నారు. హుస్సేన్‌సాగర్, సరూర్‌నగర్ చెరువుల వద్ద వివిధ ఏజెన్సీలు వాణిజ్య ప్రకటనలు ప్రదర్శించడానికి హర్డింగ్‌లను ఏర్పాటు చేయడంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. హెచ్ఎండిఎ ఒక ప్రతిపాదన చేసినా జిహెచ్ఎంసి దానికి అనుమతివ్వలేదన్నారు. ప్రకటనలు, హోర్డింగ్‌లతో ఇబ్బందులు తలెత్తుతన్నాయని, వీటిని దూరంచేసేందుకు త్వరలోనే కొత్త ఎడ్వర్టైజింగ్ పాలసీని రూపొందిస్తున్నామన్నారు.

గ్రామ పాలనకు నిధులు, విధులు

○ సర్పంచ్‌లకు అధికారాలను బదలాయించాలి
○ గ్రామాల అభివృద్ధే రాష్ట్రాల అభివృద్ధి
○ శాసనసభలో పలు పద్దులపై చర్చలో సభ్యుల అభిప్రాయం



మన తెలంగాణ / హైదరాబాద్ : గ్రామాల అభివృద్ధే రాష్ట్రాభివృద్ధి అని ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక మైన చర్యలు తీసుకోవాలని ఎంఎల్‌ఏలు విజ్ఞప్తి చేశారు. గ్రామ పాలనను మరింత పటిష్టం చేసేందుకు చట్టాన్ని మరింత పటిష్టం చేయాల్సిన అవసరముందని, నిధులతో పాటు విధులను కూడా కేటాయించాలన్నారు. శాసనసభలో శుక్రవారం పలు డిమాండ్లపై జరిగిన చర్చలో సభ్యులు తమపై సూచనలు చేశారు. ఎంఐఎం శాసనసభ్యుడు జాఫర్ హుస్సేన్ మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకమైన చొరవ చూపాలని, పాతనగరం అభివృద్ధిపై ప్రభుత్వం శీతకన్ను వేసిందని, దీన్ని విడనాడాల్సిన అవసరముందన్నారు. నాలాలు, మురికికాల్వల కారణంగా పాతబస్తీ ప్రజలు దోమల బారిన పడుతున్నారని, దీనివల్ల పలు రకాల వ్యాధులకు కూడా గురవుతున్నారని, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సరైన పార్కులు, మైదానాలు లేవని, ఉన్నవాటి నిర్వహణ సరిగా లేదన్నారు. సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు వారి ఆదాయ వనరులను రెట్టింపు చేయడమే బంగారు తెలంగాణ ధ్యేయమన్నారు. తెలుగుదేశం ఎంఎల్‌ఏ సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాజెక్టు హోదా కల్పించే విషయం, కాళేశ్వరం ప్రాజెక్టుపై మహారాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం, గత ప్రభుత్వం చేపట్టిన 34 ప్రాజెక్టుల పురోగతి, ప్రాజెక్టుల కోసం సేకరించి భూ సేకరణ, నష్టపరిహారం చెల్లింపు తదితర అంశాలపై సమగ్ర సమాచారాన్ని తెలియజేయాలని కోరారు. పౌరుసేవల కింద పనిచేస్తున్న రెవెన్యూ సిబ్బందికి గత కొన్ని నెలలుగా జీతాలు చెల్లించడం లేదని, వీరి జీతభత్యాలపై తగిన వివరణ ఇవ్వాలన్నారు. అసంఘటిత రంగంలోని డ్రైవర్లకు శిక్షణను కల్పించాలన్నారు. కలెక్టర్, ఎంఎల్ఏ కార్యాలయాల నిర్మాణం కోసం చాలా భూములను సేకరించాల్సి ఉందని, దీనికి రైతులు భూములను భారీగా కోల్పోవాల్సి వస్తుందన్నారు. బహిరంగ మార్కెట్‌కు అనుగుణంగా ప్రభుత్వం పరిహారం చెల్లించాలని సూచించారు. జలగం వెంక్రటావ్ మాట్లాడుతూ చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి కోసం గతంలో చేసిన ఒప్పందాలు కొనసాగుతాయో లేదో తెలియజేయాలన్నారు. చెత్త సేకరణ విధానంపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో స్పష్టం చేయాలన్నారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామ పరిపాలనను పటిష్టం చేయాలని, లోపాలు జరగకుండా చట్టాన్ని పటిష్టం చేయాలే తప్ప అవకతవకలు పేరుతో గ్రామ పాలనను నిర్వీర్యం చేయడం సరికాదన్నారు. 29 అంశాలపై సర్పంచ్‌లకు పూర్తిస్థాయిలో అధికారాలను కేటాయించాలన్నారు. ఇందుకు రాజ్యాంగ సవరణ జరిగినా పాలకులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. చివరగా సీపీఎం సభ్యులు సున్నం రాజయ్య మాట్లాడుతూ ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలకు నిధులు, విధులను కేటాయించాల్సిన అవసరముందన్నారు. గిరిజనులు నిర్వహించుకునే వివిధ రకాల ఫంక్షన్లకు విప్పపువ్వు సారాను వినియోగించడం అనవాయితీ అని, దీనికి అనుమతించాలని ప్రభుత్వాన్ని కోరారు.

గ్రామాలు స్వయం సమృద్ధికి కొత్త చట్టం

గ్రామాలు స్వయం సమృద్ధి సాధించేలా కొత్త పంచాయతీ రాజ్ చట్టం తీసుకురాబోతున్నామని, స్థానిక సంస్థలకు అధికారాలు, నిధులు ఇచ్చేలా ఈ చట్టం ఉండబోతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. శాసనసభలో ఆర్థిక పద్దులపై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కొత్త చట్టంతో గ్రామ సర్పంచ్‌ల అధికారాలు పెరుగుతాయన్నారు. గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గడిచిన మూడున్నరేళ్లలో రాష్ట్రంలోని గ్రామాలలో పరిస్థితుల్ని మెరుగుపర్చామని, ఏడు దశాబ్దాలలో జరగని అభివృద్ధి మూడున్నరేళ్లలోనే కనిపిస్తోందన్నారు. ప్రభుత్వం ఆసరా పథకం కింద రూ.5,300 కోట్లతో 39 లక్షల మందికి పింఛన్లు ఇస్తోందన్నారు. ఎలాంటి తారతమ్యాలు లేకుండా గ్రామాలలో రోడ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశంలో ఏడు వేల డంప్‌యార్డ్స్‌ను మంజూరు చేశామని, గ్రామాల్లో చెత్తను తరలించేందుకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశామని పేర్కొన్నారు.

జిఎస్‌టితో రాష్ట్రానికి తగ్గిన ఆదాయం



మన తెలంగాణ / హైదరాబాద్ : జిఎస్‌టి అమలు అనంతరం రాష్ట్రానికి గతంలో కొంత మేరకు ఆదాయం తగ్గినప్పటికీ ప్రస్తుతం ఆదాయ స్థిరీకరణ జరిగిందని రాష్ట్ర మంత్రి కడియం శ్రీహరి శాసనసభలో చెప్పారు. ప్రస్తుతం జిఎస్‌టి ద్వారా స్థిరంగా 19.5% రెవిన్యూ వృద్ధిరేటు నమోదైందని ఆయన తెలిపారు. శాసనసభలో శుక్రవారం వాణిజ్య పన్నుల శాఖ పద్దులపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు తరపున మంత్రి కడియం శ్రీహరి సమాధానమిచ్చారు. జిఎస్‌టి అమలు అనంతరం పన్నుల ఆదాయం విషయంలో రెండవ త్రైమాసికంలో కొంత ఇబ్బందులు వచ్చాయని మంత్రి కడియం అన్నారు. రాష్ట్ర మంత్రి టి.హరీష్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపాలిటీలను బలోపేతం చేసేందుకు, అందుకు అవసరమైన నిధులను కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు.

మరో 3వేల ఆలయాలకు ధూపదీపం



మన తెలంగాణ / హైదరాబాద్ : రాష్ట్రంలో కొత్తగా మరో 3 వేల ఆలయాలకు ధూప, దీప, నైవేద్య పథకాన్ని వర్తింపచేయనున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఇతర సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ మూడువేల ఆలయాలకుగాను 5,289 దరఖాస్తులు వచ్చాయని, ఆయా జిల్లాల్లో జాయింట్ కలెక్టర్ల నేతృత్వంలో పరిశీలన ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ప్రస్తుతం 1,805 దేవాలయాలకు ధూప దీప నైవేద్య పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి నెల రూ. 1.08 కోట్లు ఖర్చు చేస్తోందని, కొత్తగా మూడు వేల ఆలయాలను కలిపితే రూ.2.88 కోట్లకు చేరుకోవచ్చని అన్నారు.

స్కూళ్లకు ఉచిత కరెంటివ్వలేం



మన తెలంగాణ/హైదరాబాద్ : ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంట్ ఇవ్వలేమని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఇలా అడిగినదానికల్లా ఉచిత కరెంట్ ఇస్తూ పోతే డిస్కంలు దివాలా తీస్తాయన్నారు. మిగిలిన కేటగిరీల మాదిరి కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక టారిఫ్ ఉందని చెప్పారు. ఇప్పటికే డిస్కంలకు చెందిన రూ. 8923 కోట్ల రుణభారాన్ని ప్రభుత్వం తీసుకుందన్నారు. వివిధ రూపాల్లో ఇప్పటికే రూ. 470 కోట్ల సబ్సిడీ ఇచ్చామన్నారు. 'ఉదయ్' పథకంలో చేరిన తర్వాత నష్టాలు వచ్చాయని చెప్పారు. రూ. 16010కోట్ల భారం ఉందని, అయినా మన డిస్కంలకు మాత్రం ఇబ్బందిలేదని అన్నారు. వ్యయసాయ సబ్సిడీ ఇంకా తేలలేదని, ఏడాది పూర్తయిన తర్వాత తెలుస్తుందన్నారు. 2015–16లో ఒక సారి పరిశ్రమల టారిఫ్ 5 శాతం రివిజన్ జరిగిందన్నారు.

గుడుంబా తయారీ అరికట్టాం



మన తెలంగాణ / హైదరాబాద్ : రాష్ట్రంలో గుడుంబా తయారీని పూర్తిగా అరికట్టామని, గుడుంబా విక్రేతలకు పునరావాసం, ప్రత్యామ్నయ జీవనోపాధిని కూడా కల్పిస్తున్నామని మద్య నిషేధ, ఆబ్కారీ శాఖ మంత్రి పద్మారావు తెలిపారు. శుక్రవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు సోలిపేట రామలింగారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ గ్రామాల్లో తాటి, ఈత చెట్ల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నామని, ప్రత్యామ్నాయ జీవనోపాధి కోసం ఒక్కొక్క కుటుంబానికి 100 శాతం సబ్సిడీతో రూ.2 లక్షలు రుణం మంజూరు చేశామని తెలిపారు. ఈ పథకంలో వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చామని, ఇప్పటివరకు 7,886 మందిని అర్హులుగా గుర్తించామని 6,180 మంది లబ్ధిదారులకు పునరావాసం కల్పించినట్లు తెలిపారు.

'అభయహస్తం' విస్తరిస్తాం : జూపల్లి

మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో సుమారు 78.86 లక్షల మంది లబ్ధిపొందేలా 'అభయహస్తం' పథకాన్ని విస్తరింపచేస్తామని పంచాయతిరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఇప్పటి వరకు సహజ మరణం, ప్రమాద మరణం, పాక్షిక వికలాంగత్వం వంటి వాటికి ఇచ్చే మొత్తం సరిపోవడం లేదని, సహజ, ప్రమాదవశాత్తూ జరిగిన మరణాలకు రెండు లక్షల రూపాయలు చొప్పున సాయం చేస్తామన్నారు. ఆక్సిడెంటల్ మరణం బాధిత కుటుంబాలకు మొత్తం నాలుగు లక్షల రూపాయలు (సహజ, ఆక్సిడెంటల్ కలిపి) అందుతాయని చెప్పారు. 65 సంవత్సరాల వయసు పైబడిన వారిని ఆసరా పథకంలోకి మార్చామన్నారు. వీరు కార్పస్ ఫండ్ చెల్లించనవసరం లేదన్నారు. ఇప్పటికే చెల్లించిన వారికి అది తిరిగి ఇచ్చే ప్రక్రియ చేపట్టబోతున్నామన్నారు. 60 నుంచి 65 సంవత్సరాల మధ్య వారు, 65 ఏళ్లు పైబడినప్పటికి ఆసరాలో చేరని వారు మొత్తం 97,002 మంది అభయ హస్తంలో ఉన్నారని చెప్పారు.

241 'అమ్మఒడి' అంబులెన్స్‌లు

మన తెలంగాణ / హైదరాబాద్ : ప్రసవానికి ముందు, ఆ తర్వాత గర్భిణులను ఆసుపత్రికి తరలించడంలో సహాయపడటానికి రాష్ట్రంలో 241 'అమ్మ ఒడి 102 అంబులెన్స్'లు సేవలను అందిస్తున్నాయని, ఇప్పటివరకు 47,121 మంది మహిళలు ఈ సేవలను వినియోగించుకున్నారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా. లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అజ్మీరా రేఖ, కొండా సురేఖ తదితరుల ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, ప్రసవ పూర్వ చెకప్‌లు, ప్రసవాల అనంతరం తిరిగి వారిని ఇళ్ళకు చేర్చడం, టీకాల కోసం గర్భిణీల రాకపోకలకు '102 రిఫరల్ రవాణా సర్వీసు'ను ప్రవేశపెట్టినట్లు మంత్రి వెల్లడించారు. .

అజ్మీర్‌కు చాదర్ పంపిన కాంగ్రెస్



మన తెలంగాణ/ హైదరాబాద్: పవిత్ర అజ్మీర్ షరీఫ్ ధర్గాకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నుంచి చాదర్‌ను పంపించారు. గాంధీభవన్‌లో మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎం.ఎల్.ఎ జీవన్‌రెడ్డి, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పెన్షన్, హౌజింగ్‌పై జీవన్‌రెడ్డి సలహాకమిటీఃవచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో పెట్టేందుకు ఉత్తమ పెన్షన్, గృహ నిర్మాణ పథకాలను సూచించేందుకు సిఎల్‌పిఉప నేత టి.జీవన్ రెడ్డి నేతృత్వంలో టిపిసిసి సలహా కమిటీని నియమించారు. ఈ మేరకు టిపిసిసి ఛీఫ్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాలు జారీచేశారు.

అఖిల్ మూడవ సినిమాకు సంగీతం



అక్కినేని అఖిల్ సినిమాకు మరోసారి తమన్ సంగీతాన్ని అందించనున్నాడు. ఈ యంగ్ హీరో తొలి సినిమాకు అతను గెస్ట్ కంపోజర్‌గా పనిచేశాడు. ఇప్పుడు అఖిల్ మూడవ సినిమాకు తమన్ పూర్తిస్థాయిలో సంగీతాన్ని సమకూర్చనున్నాడు. 'మహానుభావుడు' చిత్రం నుంచి తమన్ వరుసగా హిట్‌లు అందుకుంటున్నాడు. ఇటీవల అతను సంగీతాన్ని అందించిన 'తొలిప్రేమ' చిత్రం మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. అదేవిధంగా 'భాగమతి' బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌కు మంచి పేరు వచ్చింది. ఇక 'తొలిప్రేమ' సినిమాను తెరకెక్కించిన వెంకీ అట్లూరి దర్శకత్వంలో అఖిల్ తన మూడవ సినిమాను చేయబోతున్నాడు. ఈ సినిమాకు తమన్ సంగీతాన్ని అందిస్తాడు. ఈ విషయాన్ని వెంకీ అట్లూరి తన ట్విట్టర్ అక్కౌంట్‌లో షేర్ చేశాడు. ఈ చిత్రానికి తమన్ ఎలాంటి పాటలు ఇస్తాడో చూడాలి. ఈ సినిమాకు పనులు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయి. స్టోరీలైన్ మాత్రమే ఒకే అయింది. పూర్తి స్క్రిప్ట్ సిద్ధం కావాలి. ప్రీ ప్రొడక్షన్ పనులు జరగాలి. అప్పుడే సినిమా సెట్స్‌పైకి వెళ్తుంది. బహుశా ఈ ఏడాది చివరలో ఈ సినిమా షూటింగ్ మొదలయ్యే అవకాశం ఉంది.

రేపే తొలి పాట



సూపర్‌స్టార్ మహేశ్‌బాబు, టాప్ డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో శ్రీమతి డి.పార్వతి సమర్పణలో డి.వి.వి. ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై దానయ్య డి.వి.వి. నిర్మిస్తున్న చిత్రం 'భరత్ అనే నేను'. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇటీవల ఉగాది పండుగ సందర్భంగా విడుదల చేసిన పంచెకట్టుతో ఉన్న మహేష్ పోస్టర్ ప్రేక్షకులు, అభిమానులను ఎంతగానో అలరించింది. అయితే ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు సినిమాలోని తొలి పాటను ఫిల్మ్‌మేకర్స్ విడుదల చేయనున్నారు. ఈ చిత్రం కొత్త షెడ్యూల్ ఆదివారం నుంచి స్పెయిన్‌లో మొదలుకానుంది. మహేష్, కైరా అద్వాని, ప్రకాష్‌రాజ్, శరత్‌కుమార్‌లతో పాటు ప్రముఖ తారాగణం నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతంః దేవిశ్రీ ప్రసాద్, పాటలుః రామజోగయ్య శాస్త్రి, సినిమాటోగ్రఫీః రవి కె.చంద్రన్, ఎస్.తిరునవుక్కరసు, ఎడిటింగ్ః శ్రీకర్ ప్రసాద్.

మాఫియా డాన్ పాత్రలో..?

'జైసింహా' చిత్రం తర్వాత నందమూరి బాలకృష్ణ... ఎన్టీఆర్ బయోపిక్‌లో నటించనున్నాడు. ఈ చిత్రం తర్వాత బోయపాటి సినిమా చేయాల్సి ఉంది. అయితే 'పైసా వసూల్' చిత్రం చేసిన పూరి జగన్నాథ్‌తో బాలయ్యకు మరో సినిమా కమిట్‌మెంట్ కూడా ఉంది. ఇన్ని సినిమాల మధ్య ఈ సీనియర్ స్టార్ మరో సినిమాకు ఓకే చెప్పాడని సమాచారం. కన్నడలో హిట్ అయిన 'ముఫ్టీ' సినిమా తెలుగు రీమేక్‌లో బాలకృష్ణ నటించనున్నాడట. కన్నడలో స్టార్ హీరో శివరాజ్ కుమార్ చేసిన ఈ సినిమా సూపర్‌హిట్ అయింది. క్రైమ్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ సినిమాను బాలకృష్ణ ఓకే చేశాడని తెలిసింది. ఈ రీమేక్ సబ్జెక్ట్ గురించి బాలయ్యతో దర్శకుడు కె.ఎస్.రవికుమార్ మాట్లాడాడు. ఇందులో హీరోది మాఫియా డాన్ పాత్ర. అక్కడక్కడ కాస్త నెగటివ్ షేడ్స్ కూడా ఉంటాయి. ప్రస్తుతం సినిమా చర్చలు జరుగుతున్నాయి. జూన్ 10న తన పుట్టినరోజు సందర్భంగా బాలయ్య స్వయంగా ఈ సినిమా గురించి ప్రకటించే అవకాశం ఉంది. ఇక బాలకృష్ణకె.ఎస్.రవికుమార్‌ల కాంబినేషన్‌లో 'జైసింహా' వచ్చిన విషయం తెలిసిందే. ఇక తేజ దర్శకత్వంలో తెరకెక్కే ఎన్టీఆర్ బయోపిక్ విషయానికి వస్తే ఈ సినిమా ఈనెల 29న ప్రారంభమవుతుంది. దీనికి బాలయ్యే స్వయంగా ముహూర్తం పెట్టాడు. ద్విఘ్నం ఉండకూడదనే ఉద్దేశంతో ఈనెల 30న ఒక రోజు రెగ్యులర్ షూటింగ్ చేయబోతున్నారు. ఒక్క రోజు షూటింగ్ చేసి సినిమాను పక్కనపెడతారు. జూలై నుంచి పూర్తిస్థాయిలో మూవీని పట్టాలపైకి తీసుకొస్తారు. ఈ గ్యాప్‌లో వెంకీతో సినిమా పూర్తిచేస్తాడు దర్శకుడు తేజ.



బాలకృష్ణ

వేసవి కానుకగా రాజుగాడు



రాజ్‌తరణ్, అమైరా దస్తూర్

రాజ్‌తరుణ్ కథానాయకుడిగా ఎ.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న చిత్రం 'రాజుగాడు'. సంజనారెడ్డి దర్శకురాలిగా పరిచయమవుతున్న ఈ చిత్రంలో రాజ్‌తరుణ్ సరసన అమైరా దస్తూర్ కథానాయికగా నటిస్తోంది. హిలేరియస్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం టీజర్‌కు మంచి స్పందన రావడంతో సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి. ఈ చిత్రాన్ని వేసవి కానుకగా మే 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు దర్శకనిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత రామబ్రహ్మం సుంకర మాట్లాడుతూ "రాజ్‌తరుణ్ మా బ్యానర్‌లో చేస్తున్న నాలుగో చిత్రమిది. దర్శకురాలు సంజనారెడ్డి చాలా చక్కగా సినిమాను తెరకెక్కిస్తున్నారు. రాజ్‌తరుణ్ క్యారెక్టరైజేషన్, రాజేంద్రప్రసాద్ కామెడీ ప్రత్యేక ఆకర్షణలుగా నిలవనున్నాయి. విడుదలైన టీజర్, పోస్టర్స్‌కు మంచి స్పందన లభించింది. మే 11న ఈ చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నాం. త్వరలోనే ఆడియోను విడుదల చేస్తాం"అని అన్నారు. నాగినీడు, రావురమేష్, సిజ్జు, పృథ్వీ, కృష్ణ భగవాన్, సుబ్బరాజు, రాజా రవీంద్ర, ప్రవీణ్, సత్యా, ఖయ్యూమ్, పూజిత, సితార తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథః ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, మూల కథః మారుతి, మాటలుః వెలిగొండ శ్రీనివాస్, పాటలుః రామజోగయ్య శాస్త్రి, భాస్కరభట్ల, ఫైట్స్ః డ్రాగన్ ప్రకాష్, రియల్ సంతోష్, కొరియోగ్రఫీః రఘు, విజయ్, ఆర్ట్ః కృష్ణ మాయ.



అమలాపాల్

థ్రిల్లర్ మూవీలో అమలాపాల్

హీరోయిన్‌లు క్లిక్ అయితే వారిని ఆపడం ఎవరి తరం కాదు. గ్లామర్‌తో వరుసగా హిట్స్ అందుకుంటే వాళ్లు అడిగినంత రెమ్యునరేషన్ ఇవ్వకతప్పదు. హీరోలు ఏడాదిలో ఒక సినిమా చేస్తే హీరోయిన్‌లు నాలుగు సినిమాల్లో కనిపించినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఒక్క హిట్టు మహిమ కెరీర్‌నే మార్చివేస్తుంది. ఆవిధంగా ప్రస్తుతం సౌత్‌లో దూసుకుపోతున్న అందాల భామ అమలాపాల్. కథ, అందులో తన పాత్ర నచ్చితే చాలు అమల వెంటనే సినిమాకు ఓకే చెప్పేస్తోంది. గత కొంతకాలంగా సినిమాల రిజల్ట్‌తో సంబంధం లేకుండా ఆమె అవకాశాలను అందుకుంటోంది. ప్రస్తుత ఈ భామ చేతిలో నాలుగు ప్రాజెక్టులు ఉన్నాయి. అంతేకాకుండా ఈమధ్య ఒక థ్రిల్లర్ కథను కూడా ఓకే చేసింది. ఈ సినిమాలో ఇంతకుముందే నలుగురు హీరోయిన్లను ఎంపికచేశారు. ఐదవ హీరోయిన్‌గా అమలాపాల్ ఎంపికైంది. ఐదవ స్థానం అంటే ఏదో గెస్ట్ రోల్ కాదట. సినిమాలో ఆ పాత్రే హైలైట్ అని తెలిసింది. ఎందుకంటే పూర్తిగా విలన్ పాత్రలో ఆమె కనిపిస్తుందట. 1950 దశకం నాటి కాలంలో ఆ పాత్ర కొనసాగుతుందని సమాచారం. నందిత శ్వేత, అదితి ఆర్య, శ్రద్ధ శ్రీనాథ్, అనీషా ఆంబ్రోస్ వంటి హాట్ బ్యూటీలు సినిమాలో హీరోయిన్లుగా నటించబోతున్నారు. సినిమాటోగ్రాఫర్ నిజర్ షఫీ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం కానున్నాడు. అతను ఇంతకుముందు మారుతి దర్శకత్వంలో వచ్చిన భలే భలే మగాడివోయ్, మహానుభావుడు సినిమాలకు సినిమాటోగ్రఫీని అందించి మంచి పేరుతెచ్చుకున్నాడు.



లావణ్య త్రిపాఠి

వాళ్లే నాకు స్ఫూర్తి

'చిన్నప్పుడు నేను టామ్‌బాయ్‌లాగా ఉండేదాన్ని. మాటలు కూడా వెనుకా ముందు ఆలోచించకుండా మాట్లాడేస్తా. ఏదైనా మొహం మీదే చెప్పడం అలవాటు. అందుకే నన్ను అల్లరిపిల్ల అంటారు. ఇప్పటికీ నేను చీరలో కనిపించినా ఇంట్లో నన్ను టామ్‌బాయ్ అనే అంటుంటారు. ఇంట్లో బాగా అల్లరిచేస్తా. అందరి మీద జోక్స్ వేస్తుంటా"అని అంటోంది యంగ్ బ్యూటీ లావణ్య త్రిపాఠి. ఇటు తెలుగు, అటు తమిళ్‌లో మంచి అవకాశాలను అందుకుంటూ ఆమె యువ కథానాయికగా దూసుకుపోతోంది. ఈ భామ మాట్లాడుతూ "నటనకు ప్రాధాన్యం ఉన్న సినిమాలు చెయ్యడానికి నేను ఎక్కువగా ఇష్టపడతా. కథానాయికల్లో శ్రీదేవి, మాధురిదీక్షిత్‌లు నాకు స్ఫూర్తి. తెలుగు సినిమాల విషయానికొస్తే అనుష్కలా లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చెయ్యాలనుంది. అటువంటి ఆఫర్ వస్తే మాత్రం వదులుకోను. పాత్ర డిమాండ్ చేస్తే లిప్‌లాక్, స్కిన్‌షోకి రెడీ. బికినీ, ఐటమ్‌సాంగ్స్‌కు మాత్రం దూరం. ఇక తెలుగు, తమిళ్‌లో పలు హిట్ సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించడం ఆనందంగా ఉంది. స్టార్ హీరోలతో కూడా సినిమా అవకాశాలు వస్తున్నాయి. అయితే సినిమాల ఎంపికలో ప్రస్తుతం జాగ్రత్తగా ఉంటున్నాను. కథలో నా పాత్రకు ప్రాధాన్యత ఉన్న సినిమాలనే ఎంపికచేసుకుంటున్నాను"అని అన్నారు.



మెహరీన్

ట్యాక్సీవాలా ఫస్ట్‌గేర్ వేశాడు

'అర్జున్‌రెడ్డి' చిత్రంతో యూత్‌లో విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న విజయ్ దేవరకొండ చేస్తున్న తాజా చిత్రం 'ట్యాక్సీవాలా'. కొన్ని వారాల క్రితం ఫస్ట్‌లుక్‌ని రిలీజ్ చేసిన తర్వాత ఇప్పుడు ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు. ఇది టీజర్‌లాగా అనిపించలేదు. కేవలం హీరో, ట్యాక్సీని మాత్రమే పరిచయం చేశారంతే. బహుశా అందుకే కాబోలు టీజర్ అనే పదం వాడకుండా ట్యాక్సీవాలా ఫస్ట్‌గేర్ అనే పేరు పెట్టారు. ట్యాక్సీవాలా ఫస్ట్ గేర్ వేసుకొని రోడ్డు మీద రయ్ రయ్‌మని దూసుకుపోతూ ఆకట్టుకున్నాడు. ఇందులో విజయ్ దేవరకొండ స్టయిలిష్ లుక్‌తో దర్శనమిచ్చాడు. హీరో పాత్ర గురించి ఇప్పటికే క్లారిటీ వచ్చేయగా ఇప్పుడు ట్యాక్సీ నడుపుతున్న విజయ్‌ను చూపించేందుకే ఈ టీజర్‌ను విడుదల చేశారనిపించింది.



విజయ్‌దేవరకొండ

యాప్ ద్వారా బ్యూటీ టిప్స్!

రంగుల ప్రపంచంలో సంపాదించిన డబ్బు శాశ్వతం కాదు. అందుకే ఎప్పటికప్పుడు ఎంతో కొంత పొదుపు చేసుకోవాలి. ప్రస్తుతం చాలా మంది హీరోహీరోయిన్లకు స్థిరాస్తులు ఉన్నాయి. కొందరు వివిధ వ్యాపారాల్లో పెట్టుబడులు కూడా పెట్టి మంచి లాభాలను అందుకుంటున్నారు. బాలీవుడ్‌లో గ్లామరస్ తారగా రాణిస్తున్న సన్నీలియాన్ కూడా వివిధ వ్యాపారాలు చేస్తోంది. డ్రెస్సులు, పర్‌ఫ్యూమ్‌లకు సంబంధించిన బిజినెస్‌లలో అమ్మడు రాణిస్తోంది. ఇకపోతే ఇప్పుడు ఆమె మరో బిజినెస్ కూడా ప్రారంభించడానికి సిద్ధమవుతోంది. అది కూడా ఇంటర్నెట్ ప్రపంచంలో ఒక యాప్ ద్వారా తన టాలెంట్‌తో ఆదాయాన్ని సంపాదించాలని చూస్తోంది. సాధారణంగా అమ్మాయిలు అందరూ అందంగా కనిపించాలని తహతహలాడుతుంటారు. అలాంటి వారికి తన యాప్ ద్వారా బ్యూటీ టిప్స్ ఇస్తుందట సన్నీలియాన్. ఎలాంటి డ్రెస్‌కు ఎలాంటి మేకప్ అవసరం, లిప్‌స్టిక్ నుంచి కాటుక, హెయిర్‌స్టైల్ వరకు అన్నీ ఎలా ఉండాలి అనే విషయాలను ఆమె తన స్టైల్‌లో వివరిస్తుందట. సన్నీ వంటి టాప్ సెలెబ్రిటీ వివరించే బ్యూటీ టిప్స్‌ను అమ్మాయిలు తప్పకుండా అనుసరిస్తారు. దీంతో యాప్ ద్వారా సన్నీలియాన్ బాగానే సంపాదించే అవకాశం ఉంది.



సన్నీలియోన్

'నర్తనశాల'లో మెహరీన్

కెరీర్ ప్రారంభంలో మంచి హిట్స్ అందుకొని యంగ్ హీరోయిన్‌గా మంచి పేరుతెచ్చుకుంది మెహరీన్. అయితే వరుసగా రెండు ఫ్లాపులు వచ్చినా ఈ బ్యూటీ హవా ఏమాత్రం తగ్గలేదు. టాలీవుడ్‌లో ఆమెకు అవకాశాలు వస్తూనే ఉన్నాయి. విజయ్ దేవరకొండ ద్విభాషా చిత్రం 'నోటా'లో హీరోయిన్‌గా ఎంపికైన ఈ భామ తాజాగా మరో మంచి అవకాశాన్ని దక్కించుకుంది. నాగశౌర్య సరసన హీరోయిన్‌గా ఆమె ఎంపికైంది. 'ఛలో' సక్సెస్‌తో ఊపు మీదున్న ఈ యంగ్ హీరో తన సొంత బ్యానర్‌లోనే 'నర్తనశాల' సినిమాను ప్రారంభించాడు. ఈసారి చక్రవర్తి అనే కొత్త దర్శకుడిని పరిచయం చేయబోతున్నాడు. ఈ సినిమాలో హీరోయిన్‌గా మెహరీన్‌ను తీసుకున్నారు. నాగశౌర్యమెహరీన్ కాంబినేషన్‌లో వస్తున్న తొలి చిత్రమిది. ఏప్రిల్ 12 నుంచి ఈ సినిమా సెట్స్‌పైకి రానుంది. ఇక కేరాఫ్ సూర్య, జవాన్ సినిమాలు ఫ్లాప్ అయిన తర్వాత మెహరీన్‌కు అవకాశాలు కష్టమని అంతా అనుకున్నారు. స్టార్ హీరోలు ఆమెను పట్టించుకోకపోయినా యంగ్ హీరోలు మాత్రం ఆమెకు అవకాశాలు ఇస్తూనే ఉన్నారు. విజయ్ దేవరకొండ, నాగశౌర్య సినిమాలతో పాటు త్వరలోనే మరో రెండు కొత్త ప్రాజెక్టులను ప్రకటించబోతోంది ఈ బ్యూటీ.



11 ఏళ్ల కనిష్టానికి యుబిఐ షేరు విలువ

న్యూఢిల్లీ: టొటెమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మోసం కేసు నేపథ్యంలో ప్రభుత్వరంగ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(యుబిఐ) షేరు విలువ 11 ఏళ్ల కనిష్టానికి పడిపోయింది. ఎనిమిది బ్యాంకుల కన్సార్టియంను టొటెమ్ ప్రమోటర్లు సుమారు రూ.14 వేల కోట్ల మేరకు మోసం చేశారనే ఆరోపణలపై సిబిఐ కేసు నమోదు చేసింది. ఈ మోసం వెలుగుచూసిన తర్వాత రుణాలు ఇచ్చిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేరు స్టాక్‌మార్కెట్‌లో భారీగా పతనమవుతూ వస్తోంది. ఇంతకు ముందే చాలామేరకు పతనమైన ఈ యుబిఐ షేరు.. ఈ స్కామ్‌తో రోజు రోజూ మరింతగా నష్టపోతోంది. శుక్రవారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో యుబిఐ షేరు 8.76 శాతం పతనమైంది. రూ.86.40 వద్ద షేరు విలువ ఉంది. సిబిఐ కేసు నమోదు చేసిన తర్వాత బ్యాంక్ విలువ 11 ఏళ్ల కనిష్ఠ స్థాయికి పతనమైంది. ఇప్పటికే పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో నీరవ్ మోదీ కుంభకోణం నేపథ్యంలో బ్యాంకింగ్ క్లిష్ట పరిస్థితిలో కూరుకుపోయింది. నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీలు పిఎన్‌బికి దాదాపు రూ.13 వేల కోట్ల రుణాలు తీసుకుని మోసం చేశారు. ఈ పరిస్థితుల్లో తాజా కుంభకోణంతో బ్యాంక్ షేర్లు మరింతగా నష్టపోతున్నాయి.

వాణిజ్య యుద్ధం భయాలు



అమెరికా–చైనా వాణిజ్య యుద్ధం(ట్రేడ్ వార్) భయాలు మార్కెట్లను కుప్పకూల్చాయి. సూచీలు భారీగా 1 శాతానికి పైగా పతనమవడంతో దలాల్ స్ట్రీట్‌పై బేర్స్ పట్టు బిగిసింది. చమురు ధరలు పెరగడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను కృంగదీసింది. వారాంతం కావడంతో ఇన్వెస్టర్లు భారీ పొజిషన్ చేపట్టకుండా జాగ్రత్త వహించడంతో కొనుగోళ్ల మద్దతు కరువైంది. దీంతో నిఫ్టీ–50 కీలక 10 వేల మార్క్ దిగువకు పడిపోయింది. 2017 అక్టోబర్ 11 నుంచి తొలిసారిగా నిఫ్టీ కీలక మద్దతుస్థాయి నుంచి దిగువకు చేరింది. ఐటి రంగం మినహా అన్ని రంగాల సూచీలు నష్టాల్లోనే ముగిశాయి. ఐటి సెక్టార్ మాత్రం 0.4 శాతం మేర లాభడింది. మెటల్స్, పిఎస్‌యు బ్యాంక్, రియల్టీ, నిఫ్టీ బ్యాంక్ సూచీలు అత్యంతగా 2 నుంచి 3 శాతం మేరకు నష్టపోయాయి. ఒక్క రోజులోనే రూ.1.5 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద తుడిచిపెట్టుకుపోయింది.

- కుప్పకూలిన స్టాక్‌మార్కెట్ సూచీలు
- కీలక 10 వేల మార్క్ దిగువకు నిఫ్టీ పతనం
- ఐటి మినహా అన్ని రంగాల సూచీలు నష్టాలు
- ఒక్క రోజులోనే రూ.1.5 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

న్యూఢిల్లీ: చైనా దిగుమతులపై దిగుమతి సుంకం విధించాలనే ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ సంతకం చేయడం, దీనికి ప్రతిగా చైనా కూడా అమెరికా దిగుమతులపై సుంకాల్ని ప్రకటించడంతో వాణిజ్య యుద్ధం భయాలు మొదలయ్యాయి. దీంతో ప్రపంచ మార్కెట్లు దారుణంగా పడిపోయాయి. ఈ ట్రెండ్‌ను అనుసరిస్తూ శుక్రవారం బిఎస్‌ఇ సెన్సెక్స్ చివరకు 410 పాయింట్ల భారీనష్టంతో 32,596 వద్ద ముగిసింది. నిఫ్టీ ట్రేడింగ్ ప్రారంభంలో 10,000 పాయింట్ల స్థాయిని కోల్పోయి 9,951 పాయింట్ల కనిష్టస్థాయికి తగ్గింది. చివరకు 117 పాయింట్ల నష్టంతో 9,998 వద్ద స్థిరపడింది.

ఎదురీదిన ఐటి రంగం

వాణిజ్య భయాలతో అన్ని రంగాల షేర్లు పతనమవగా.. ఒక్క ఐటి రంగం మాత్రం నిలబడింది. మిగతా అన్ని రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ప్రధానంగా మెటల్, రియల్టీ, బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. నిఫ్టీ మెటల్, రియల్టీ ఇండెక్స్‌లు 3 శాతంపైగా పతనమయ్యాయి. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 1.9 శాతం వరకూ పడిపోయింది. ఈ సూచి 23,670 పాయింట్ల సమీపంలో ముగిసింది. ఇది నెలల కనిష్టస్థాయి. నిఫ్టీ ఐటీ సూచీ మాత్రం 0.4 శాతం పెరుగుదలతో ముగిసింది.

భారీగా నష్టపోయిన మెటల్

మెటల్ షేర్లు భారీగా పతనమయ్యాయి. వీటిలో హిందాల్కో, వేదాంతలు 5 శాతం క్షీణించాయి. ఇక టాటా స్టీల్ 3 శాతం తగ్గుదలతో రూ.563 వద్ద ముగిసింది. బ్యాంకింగ్ షేర్లలో ఐసిఐసిఐ బ్యాంక్, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంక్, యస్ బ్యాంక్‌లు 24 శాతం మధ్య తగ్గాయి. వీటిలో ఎస్‌బిఐ 52 వారాల కనిష్టస్థాయి రూ.231 వద్దకు క్షీణించింది. లుపిన్, బజాజ్ ఆటో, ఎల్ అండ్ టిలు 2–3 శాతం మధ్య తగ్గాయి. ఇక ఐటి షేర్లలో హెచ్‌సిఎల్ టెక్ 2.6 శాతం పెరగ్గా, టెక్ మహింద్రా, ఇన్ఫోసిస్, విప్రోలు పెరిగాయి.

సెన్సెక్స్	32596.54	-1.24%
నిఫ్టీ	9998.05	-1.15%
బ్యాంకు నిఫ్టీ	23670.40	-1.95%

ప్రపంచ మార్కెట్లు పతనం..

ట్రంప్ తీసుకున్న దిగుమతి సుంకం ప్రభావం ప్రపంచ మార్కెట్లపై భారీగా పడింది. అమెరికా సూచీలు 3 శాతం వరకూ నష్టపోగా, శుక్రవారం ఆసియాలోని జపాన్ నికాయ్ అత్యధికంగా 4.5 శాతం పతనమైంది. చైనా షాంఘై సూచి 3 శాతం కోల్పోయింది. హాంకాంగ్ హాంగ్ సెంగ్ సూచి 2.5 శాతం, సింగపూర్ స్ట్రయిట్‌టైమ్స్ 2 శాతం, తైవాన్ వెయిటెడ్ సూచి 3 శాతం డౌన్ అయ్యాయి. యూరప్‌లో ప్రధాన మార్కెట్లయిన బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ సూచీలు శుక్రవారం సాయంత్రం నష్టాలతో ట్రేడయ్యాయి.

పిఎస్‌యు బ్యాంక్ సూచీ 3 శాతం డౌన్..

ప్రధానంగా నిఫ్టీ పిఎస్‌యు బ్యాంకింగ్ 3 శాతం పడిపోయింది. ఎస్‌బిఐ 2.5 శాతం నష్టపోగా, ఓరియంటల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్‌లు 6 శాతంపైగా పతనమయ్యాయి. ఆంధ్రాబ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, సిండికేట్ బ్యాంక్ ఐడిబిఐ బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్‌లు 35 శాతం మధ్య క్షీణించాయి. ప్రైవేటు బ్యాంకింగ్ షేర్లలో యాక్సిస్ బ్యాంక్, యస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్‌లు 2–3 శాతం మధ్య తగ్గాయి. అలాగే చాలా షేర్లు 52 వారాల కనిష్ట స్థాయికి పతనమయ్యాయి. అదాని పవర్, అంబూజా సిమెంట్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, బిహెచ్‌ఇఎల్, బాష్, ఎరోస్ ఇంటర్నేషనల్, జిఎస్‌కె ఫార్మా, హెచ్‌సిసి, హెచ్‌డిఐఎల్, ఎస్‌బిఐ, పిఎఫ్‌సి, టాటా మోటార్స్, యూనియన్ బ్యాంక్‌లు ఈ జాబితాలో వున్నాయి.

కొన్ని ఇంకా చౌక కాదు..

మార్కెట్ గరిష్టస్థాయి నుంచి 10 శాతం క్షీణించింది. అయినప్పటికీ ప్రస్తుత విలువల్లో కూడా కొన్ని ఈక్విటీ షేర్లు చౌకగా ఏమీ లేవని మార్కెట్ విశ్లేషకులు అంటున్నారు. ఇతర వర్ధమాన దేశాలతో పోలిస్తే భారత్ మార్కెట్ హైవాల్యుయేషన్‌లో ఉండడంతో.. విదేశీ ఇన్వెస్టర్లు చైనా వంటి మార్కెట్లవైపు మొగ్గుచూపవచ్చని విశ్లేషకులు అంటున్నారు. కార్పొరేట్ లాభాలు బాగా మెరుగుపడితేనే విదేశీ పెట్టుబడులు వస్తాయని, డాయిష్ బ్యాంక్ ఈక్విటీస్ హెడ్ ప్రాతిక్ గుప్తా అన్నారు. కనీసం ఈ మార్చి త్రైమాసికంలో కార్పొరేట్‌లాభాలు మెరుగ్గా వుంటే మార్కెట్లో ర్యాలీ పునర్‌ప్రారంభమవుతుందని తెలిపారు.

మరో భారీ పతనం ఉండేనా..

ఇప్పటివరకూ దేశీయంగా మ్యూచువల్ ఫండ్స్‌లో తరలి వస్తున్న పెట్టుబడులు మార్కెట్లో భారీ దిద్దుబాటు జరక్కుండా రక్షిస్తున్నాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. వరుసగా మార్కెట్ పడుతూవుంటే ఇన్వెస్టర్ల వ్యవహార శైలి ఎలా వుంటుందో ఇంకా తెలియాల్సివుందని, ప్రస్తుతానికైతే విదేశీ ఇన్వెస్టర్లు అడపాదడపా పెట్టుబడులు పెడుతూనే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. సభవిష్యత్తులో నిఫ్టీ 9,920–9,950 మద్దతుశ్రేణిని కోల్పోతే మరో విడత అమ్మకాలు జరగవచ్చని నిపుణులు అంటున్నారు.



వెంటనే స్పందించలేను.. అందుకే ట్విట్టర్‌లో చేరలేదు

ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్



న్యూఢిల్లీ: ఈ రోజుల్లో సెలబ్రిటీలకు సామాజిక వెబ్‌సైట్లలో అకౌంట్లు సాధారణమయ్యాయి. అయితే ప్రముఖ ఆర్థికవేత్త, ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్‌కు ఇప్పటివరకు ట్విట్టర్ అకౌంట్ లేకపోవడం విశేషం.. ఆర్‌బిఐ(భారతీయ రిజర్వు బ్యాంక్)కు 2012 జనవరి నుంచి ట్విటర్ అకౌంట్ ఉన్నప్పటికీ రాజన్‌కు మాత్రం ఇప్పటి వరకు మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ లేదు. తాను ఎందుకు ట్విటర్ అకౌంట్‌లో చేరలేదో రాజన్ చెప్పారు. కొచ్చిలో ఫ్యూచర్ గ్లోబల్ డిజిటల్ సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. తాను త్వరగా స్పందించలేనని, అందుకే ట్విట్టర్ అకౌంట్ తీసుకోలేదని అన్నారు. 'నాకు సమయం లేదు. ఒకవేళ దానిలో నిమగ్నం కావాలంటే నిరంతరం దానిలో ఉనికిలో ఉండాలనేది నా అభిప్రాయం. వెంటనే ఆలోచించే సామర్థ్యం నాలో లేదు. 20 నుంచి 30 సెకన్లలో 140 క్యారెక్టర్ ట్వీట్ ద్వారా నేను స్పందించలేను' అని రాజన్ చెప్పారు. ప్రస్తుతం రాజన్ యూనివర్సిటీ ఆఫ్ చికాగో బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఫైనాన్స్ ప్రొఫెసర్‌గా చేస్తున్నారు. కేరళ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఫ్యూచర్ డిజిటల్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరుగుతున్న ఈ సదస్సుకు సిఇఒలు, పరిశ్రమలకు చెందిన నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పినరాయి విజయన్ దీన్ని ప్రారంభించారు. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నిలేకని, సిస్కో హరీష్ కృష్ణన్, హార్వడ్ యూనివర్సిటీ గీతా గోపినాథ్ వంటి పలువురు ప్రముఖులు కూడా ఈ సదస్సుకు రానున్నారు.

ఐసిఐసిఐ సెక్యూరిటీస్ ఐపిఒ రెండో రోజు 36 శాతం సబ్‌స్క్రిప్షన్



న్యూఢిల్లీ: ఐసిఐసిఐ సెక్యూరిటీ ఐపిఒ ఈనెల 22న వచ్చింది. రూ.4,017 కోట్ల సమీకరణతో వచ్చిన ఈ ఐపిఒ రెండో రోజు 36 శాతం సబ్‌స్క్రిప్షన్ నమోదైంది. మొత్తం 4.42 కోట్ల షేర్లకు గాను 1.59 కోట్ల షేర్లు సబ్‌స్క్రిపన్ వచ్చింది. ఈనెల 26(సోమవారం) ఐసిఐసిఐ సెక్యూరిటీ ఐపిఒ ముగుస్తుంది.

స్టాక్ మార్కెట్

ఈరోజు మార్కెట్	ముగింపు	మార్పు	%
సెన్సెక్స్	32596.54	–409.73	–1.24%
నిఫ్టీ	9998.05	–116.70	–1.15%

కరెన్సీ మారక రేట్లు

అమెరికన్ డాలర్	63.28
యూరో	76.12
బ్రిటిష్ పౌండ్	85.87
ఆస్ట్రేలియన్ డాలర్	49.75
కెనెడియన్ డాలర్	50.98
ఎమిరేట్ దిర్హామ్	17.23
స్విస్ ఫ్రాంక్	64.89
చైనీస్ యువాన్	9.75
మలేషియన్ రింగిట్	15.83
న్యూజిలాండ్ డాలర్	45.36
హాంగ్‌కాంగ్ డాలర్	8.09
జపనీస్ యెన్	0.56
కువైట్ దినార్	209.96
సౌతాఫ్రికన్ రాండ్	5.14

బులియన్




బంగారం ధర

నగరం	ధర (రూ / 10 గ్రాములు)		
	22 క్యారట్	24 క్యారట్	మార్పు(%)
చెన్నై	29390	31433.16	0.55%
ముంబై	29980	32064.17	0.64%
ఢిల్లీ	29950	32032.09	0.34%
కోల్‌కతా	30360	32470.59	1.67%
కేరళ	28300	30267.38	0%
బెంగళూరు	28450	30427.81	0.18%
హైదరాబాద్	29390	31433.16	0.55%
గల్ఫ్	1412.32	1510.50	0.02%

వెండి ధర (రూ./ కిలో)

నగరం	శుక్రవారం	గురువారం	మార్పు (%)
చెన్నై	41100.00	41300.00	–0.48
ముంబై	41100.00	41300.00	–0.48
ఢిల్లీ	41100.00	41300.00	–0.48
కోల్‌కతా	41100.00	41300.00	–0.48
హైదరాబాద్	41100.00	41300.00	–0.48



కోడిగుడ్లు (100కు) నెక్ రేటు

హైదరాబాద్	315	విశాఖపట్నం	325
వరంగల్	317	చిత్తూరు	363
విజయవాడ	315	చెన్నై	370
గోదావరి	315	బెంగళూరు	350

టాటా చేతికి భూషణ్ స్టీల్



న్యూఢిల్లీ: భూషణ్ స్టీల్‌ను కొనుగోలు చేయాలనే టాటా స్టీల్ ఆశలు ఫలించాయి. అప్పుల ఊబిలో కూరుకుపోయిన భూషణ్ స్టీల్‌ను కొనుగోలు చేసేందుకు విజయవంతమైన రిసొల్యూషన్ అప్లికంట్‌గా తాము ఎంపికయ్యామని శుక్రవారం టాటా స్టీల్ ప్రకటించింది. టాటా స్టీల్ సంస్థ బిడ్‌ను గెలుచుకుందని గురువారం భూషణ్ స్టీల్ రుణదాతల కమిటీ వెల్లడించింది. ఈమేరకు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో టాటా స్టీల్ పేర్కొంది. అయితే ఈ నెల ప్రారంభంలో భూషణ్ సంస్థలో వాటా కొనుగోలు చేసేందుకు హైయ్యెస్ట్ బిడ్డర్‌గా టాటా స్టీల్ ముందు వరుసలో ఉంది. రూ.50వేల కోట్ల రుణభారంతో కొట్టుమిట్టాడుతున్న భూషణ్ స్టీల్ దివాలా చట్ట పరిధిలోకి చేరగా, దీనిని కొనుగోలు చేసేందుకు పలు సంస్థలు పోటీ పడ్డాయి. టాటా స్టీల్‌తో పాటు మరో దేశీయ స్టీల్ దిగ్గజం జెఎస్‌డబ్ల్యు. భూషణ్ స్టీల్‌ను సొంతం చేసుకోవాలని తీవ్రంగా ప్రయత్నించింది. కానీ టాటా స్టీల్ ఎక్కువ బిడ్‌తో ముందు వరుసలో నిలిచింది. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్(ఎన్‌సిఎల్‌టి), కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ) తదితర నియంత్రణ సంస్థల నుంచి తగిన అనుమతులు లభించాల్సి ఉందని టాటాస్టీల్ పేర్కొంది. రుణ చెల్లింపుల్లో విఫలంకావడంతో భూషణ్ స్టీల్‌పై బ్యాంకులు దివాలా చర్యలు చేపట్టాయి. భూషణ్ స్టీల్ కొనుగోలుకి పలు సంస్థలుఆసక్తి చూపగా.. టాటా స్టీల్ రూ. 35వేల కోట్ల బిడ్‌తో ముందుకొచ్చింది.


'వాటర్ డిస్పెన్సరీ' ఇచ్చిన పిఎన్‌బి

మనతెలంగాణ/హైదరాబాద్ : హైదరాబాద్ సర్కిల్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సిఎస్‌ఆర్) కింద సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లోని పద్మావతి ఎడ్యుకేషనల్ రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ(స్ప్రెడ్స్) అనే స్వచ్ఛంద సంస్థకు వాటర్ డిస్పెన్సరీని అందజేసింది. ఈ కార్యక్రమానికి బ్యాంక్ డిప్యూటీ సర్కిల్ హెడ్ డి.ఎన్.అంబేద్కర్, ఛీఫ్ మేనేజర్ వి.నీలిమ, మేనేజర్ ఆర్.సాయి శ్రీనివాస్ హాజరయ్యారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్, హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో వివిధ బ్రాంచిలలో వివిధ తేదీలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. బుధవారం సనత్‌నగర్, సోమాజిగూడ బ్రాంచిలలో వైద్య శిబిరాలు నిర్వహించామన్నారు. ఖాతాదారులు సమీప బ్రాంచిలలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.



జనవరిలో జియోలోకి 83 లక్షల కొత్త కస్టమర్లు

న్యూఢిల్లీ: టెలికామ్ రంగంలోకి ప్రవేశించిన కొద్ది కాలంలోనే ఎక్కువ మంది కస్టమర్లను సొంతం చేసుకున్న రిలయన్స్ జియో తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. జియో. అతి తక్కువ కాలంలోనే 10కోట్ల మంది వినియోగదారులను సొంతం చేసుకుంది. తాజాగా ఈ ఏడాది జనవరిలో జియో సంస్థలో 83 లక్షల మంది కొత్త కస్టమర్లు చేరారు. ఇదే వ్యవధిలో ఎయిర్‌టెల్, ఐడియా, వొడాఫోన్‌లకు మొత్తంగా 39.3 లక్షల మంది కొత్త వచ్చి చేరారు. ఈమేరకు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) వివరాలను వెల్లడించింది. దీంతో టెలికాం మార్కెట్‌లో 14 శాతం వాటా జియో సొంతమైంది. అదే సమయంలో భారతీ ఎయిర్‌టెల్‌లోకి 15 లక్షలు, వొడాఫోన్ 12 లక్షలు, ఐడియా సెల్యులార్‌లోకి 11 లక్షల మంది కొత్త వినియోగదారులు వచ్చి చేరారు. మార్కెట్‌లో జియో వాటా స్థిరంగా కొనసాగడమే కాకుండా వేగంగా వృద్ధిని సాధిస్తోంది. గతేడాది సెప్టెంబరులో 11.72 శాతంగా ఉన్న జియో మార్కెట్ వాటా జనవరి నాటికి 14.62 శాతానికి చేరినట్లు ట్రాయ్ పేర్కొంది. అయితే అత్యధిక మంది వినియోగదారులు కలిగిన నెట్‌వర్క్‌గా ఎయిర్‌టెల్ తొలిస్థానంలో కొనసాగుతోంది. ఎయిర్‌టెల్‌కు దేశవ్యాప్తంగా 291.61 మిలియన్ల మంది కస్టమర్లు ఉన్నారు. ఆ తర్వాతి స్థానంలో వొడాఫోన్‌కు 213.81 మిలియన్లు, ఐడియా 197.64 మిలియన్లతో రెండు, మూడు స్థానాల్లో ఉండగా, 168.39 మిలియన్ల యూజర్లతో జియో నాలుగో స్థానంలో ఉంది. ప్రభుత్వ రంగ బిఎస్‌ఎన్‌ఎల్‌కు 0.39 మిలియన్ల యూజర్లు మాత్రమే ఉన్నారు.



టాప్ గెయినర్స్ (+)

కంపెనీ పేరు	గరిష్టం	కనిష్టం	ముగింపు ధర	క్రితం ముగింపు	మార్పు	లాభం %
హెచ్‌సిఎల్ టెక్	960.55	903.55	957.40	930.55	26.85	2.89
భారతి ఇన్‌ఫ్రాటెల్	344.90	329.00	342.50	335.20	7.30	2.18
జీ ఎంటర్‌టైన్	572.35	551.40	569.40	559.20	10.20	1.82
అదానీ పోర్ట్స్	367.00	350.45	362.40	358.25	4.15	1.16
పవర్‌గ్రిడ్ కార్ప్	195.25	191.00	194.25	192.70	1.55	0.80
టెక్ మహీంద్ర	625.00	604.75	623.35	619.05	4.30	0.69
ఇన్ఫోసిస్	1,173.80	1,142.35	1,167.60	1,161.30	6.30	0.54
ఎసియన్ పెయింట్స్	1,120.00	1,093.05	1,112.65	1,107.10	5.55	0.50
ఎంఅండ్ఎం	737.30	721.20	732.90	730.85	2.05	0.28
గెయిల్	442.70	429.60	439.60	438.40	1.20	0.27

టాప్ లూజర్స్ (-)

కంపెనీ పేరు	గరిష్టం	కనిష్టం	ముగింపు ధర	క్రితం ముగింపు	మార్పు	నష్టం %
వేదాంత	285.50	274.30	276.00	291.80	15.80	5.41
హిందాల్కో	210.70	204.30	206.10	216.80	10.70	4.94
ఎస్ బ్యాంకు	293.05	285.00	286.65	298.25	11.60	3.89
యాక్సిస్ బ్యాంకు	510.25	496.00	499.50	518.20	18.70	3.61
లుపిన్	752.95	731.45	734.50	758.50	24.00	3.16
ఎస్‌బిఐ	239.65	232.35	234.80	241.55	6.75	2.79
ఐసిఐసిఐ బ్యాంకు	277.85	273.55	275.55	283.25	7.70	2.72
టాటాస్టీల్	568.80	553.50	566.50	580.90	14.40	2.48
లార్సెన్	1,283.30	1,261.50	1,267.90	1,296.25	28.35	2.19
టాటామోటార్స్	334.80	329.60	330.85	338.20	7.35	2.17

ఆకర్షణీయమైన బి.యస్.ఎన్.ఎల్ మొబైల్ టారిఫ్ ప్లాన్స్

BSNL Connecting India Faster

బి.యస్.ఎన్.ఎల్ (తెలంగాణ సర్కిల్) పోస్ట్ పెయిడ్ టారిఫ్ ప్లాన్స్

టారిఫ్ ప్లాన్ వివరాలు

క్రమం	సేవల వివరాలు	వివరాలు	ప్లాన్ - 99	ప్లాన్ - 225	ప్లాన్ - 325	ఘర్ వాపసీ ప్లాన్	ప్లాన్ - 525	ప్లాన్ - 725	ప్లాన్ - 799	ప్లాన్ - 1125	ప్లాన్ - 1525	ఆర్.టి.పి.ఎఫ్.ఆర్ 149
1	రిజిస్ట్రేషన్ చార్జీలు రూ॥లలో		లేవు	లేవు	లేవు	లేవు	లేవు	లేవు	లేవు	లేవు	లేవు	లేవు
2	యాక్టివేషన్ చార్జీలు రూ॥లలో		100	100	100	100	100	100	100	100	100	100
3	సెక్యూరిటీ డిపాజిట్ (తిరిగి ఇవ్వబడని ఏమైనా) ఉంటే రూ॥లలో	లోకల్ / యస్.టి.డి	500	500	500	500	500	500	500	500	500	500
		అంతర్జాతీయ రోమింగ్	5000	5000	5000	5000	5000	5000	5000	5000	5000	5000
4	నెలవారి రెంట్ / కనీస బిల్లింగ్ రుసుము, మొ॥ రూ॥లలో		99	225	325	399	525	725	799	1125	1525	149
5	ఉచిత/డిస్కౌంట్ కాల్స్ / ఎస్.ఎమ్.ఎస్/ అనుమతించబడిన డాటా ట్రాన్స్‌ఫర్ (వర్తించబడిన షరతులు ఏమైనా) / వాడకపు విలువ	లోకల్	లేవు	లేవు	లేవు	అన్‌లిమిటెడ్	లేవు	అన్‌లిమిటెడ్ *	అన్‌లిమిటెడ్	అన్‌లిమిటెడ్	అన్‌లిమిటెడ్	100 ని॥
		యస్.టి.డి	లేవు	లేవు	లేవు	అన్‌లిమిటెడ్	లేవు	1200 ని॥*	అన్‌లిమిటెడ్	అన్‌లిమిటెడ్	అన్‌లిమిటెడ్	
		రోమింగ్‌లో ఉచిత అవుట్ గోయింగ్ కాల్స్ నిలలో	లేవు	లేవు	లేవు	అన్‌లిమిటెడ్	లేవు	100 ని॥	అన్‌లిమిటెడ్	అన్‌లిమిటెడ్	అన్‌లిమిటెడ్	లేవు
		ఎస్.ఎం.ఎస్	లేవు	లేవు	లేవు	లేవు	లేవు	500	లేవు	250	250	100
		డాటా	500 MB	3000 MB	7000 MB	30GB	15000 MB	30 GB	60 GB	90 GB	ఎలాంటి ఆంక్షలు లేని అన్‌లిమిటెడ్ స్పీడ్	500 MB
		వాడకపు విలువ	రు.50	రు.180	రు.270	లేవు	రు. 450	లేవు	లేవు	లేవు	లేవు	లేవు
6	పల్స్ రేటు		60 సె॥	1 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥

7 కాల్ చార్జీలు (రూ॥లలో)

		ప్లాన్ - 99 వాయిస్	వీడియో	ప్లాన్ - 225 వాయిస్	వీడియో	ప్లాన్ - 325 వాయిస్	వీడియో	ఘర్ వాపసీ వాయిస్	వీడియో	ప్లాన్ - 525 వాయిస్	వీడియో
ఎ) లోకల్	బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్	0.7/ని॥	0.7/ని॥	0.011/ సె॥	0.7/ని॥	0.3/ ని॥	0.7/ ని॥	0	0.7/ని॥	0.3/ని॥	0.7/ని॥
	ఇతర నెట్‌వర్క్	0.7/ని॥	0.7/ని॥	0.013/ సె॥	0.7/ని॥	0.5/ని॥	0.7/ ని॥	0	0.7/ని॥	0.3/ని॥	0.7/ని॥
బి) యస్.టి.డి	బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్	1/ని॥	1/ని॥	0.013/ సె॥	1/ని॥	0.5/ని॥	1/ ని॥	0	1/ని॥	0.4/ని॥	1/ని॥
	ఇతర నెట్‌వర్క్	1/ని॥	1/ని॥	0.013/ సె॥	1/ని॥	0.5/ని॥	1/ ని॥	0	1/ని॥	0.4/ని॥	1/ని॥
సి) ఐ.యస్.డి		పి.ఎస్.టి.ఎన్. చార్జీల ప్రకారం PSTN									

		ప్లాన్ - 725 వాయిస్	వీడియో	ప్లాన్ - 799 వాయిస్	వీడియో	ప్లాన్ - 1125 వాయిస్	వీడియో	ప్లాన్ - 1525 వాయిస్	వీడియో	ఆర్.టి.పి.ఎఫ్.ఆర్ 149 వాయిస్	వీడియో
ఎ) లోకల్	బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్	0	0.7/ని॥	0	0.7/ని॥	0	0.7/ని॥	0	0.7/ని॥	1	1/ని॥
	ఇతర నెట్‌వర్క్	0.4/ని॥	0.7/ని॥	0	0.7/ని॥	0	0.7/ని॥	0	0.7/ని॥	1	1/ని॥
బి) యస్.టి.డి	బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్	0.4/ని॥	1/ని॥	0	1/ని॥	0	1/ని॥	0	1/ని॥	1	1.5/ని॥
	ఇతర నెట్‌వర్క్	0.5/ని॥	1/ని॥	0	1/ని॥	0	1/ని॥	0	1/ని॥	1	1.5/ని॥
సి) ఐ.యస్.డి		పి.ఎస్.టి.ఎన్. చార్జీల ప్రకారం PSTN									

క్రమం	సేవల వివరాలు	వివరాలు	ప్లాన్ - 99	ప్లాన్ - 225	ప్లాన్ - 325	ఘర్ వాపసీ ప్లాన్	ప్లాన్ - 525	ప్లాన్ - 725	ప్లాన్ - 799	ప్లాన్ - 1125	ప్లాన్ - 1525	ఆర్.టి.పి.ఎఫ్.ఆర్ 149
8	ఎస్.ఎం.ఎస్ (రూ॥లలో)	లోకల్	1	0.5	0.5	0.5	0.3	0.0 onnet/0.3 Offnet	0.5	0.5	0.5	1.00
		నేషనల్	1	0.5	0.5	0.5	0.5	0.4	0.5	0.5	0.5	1.00
		ఇంటర్‌నేషనల్	5	5	5	5	5	5	5	5	5	5.00
9	డాటా (రూ॥లలో)	హోమ్	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	0	రు.0.01/10KB
		రోమింగ్	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	రు.0.01/10KB	0	రు.0.01/10KB

10 జాతీయ-రోమింగ్‌లో చార్జీలు (రూ॥లలో)

	ప్లాన్ - 99 వాయిస్	వీడియో	ప్లాన్ - 225 వాయిస్	వీడియో	ప్లాన్ - 325 వాయిస్	వీడియో	ఘర్ వాపసీ వాయిస్	వీడియో	ప్లాన్ - 525 వాయిస్	వీడియో
లోకల్ అవుట్ గోయింగ్	0.80/ని॥	1.5/ని॥	0.012/ సె॥	1.5/ని॥	0.5/ ని॥	1.5/ ని॥	0	1.5/ ని॥	0.5/ని॥	1.5/ని॥
యస్.టి.డి. అవుట్ గోయింగ్	0.80/ని॥	1.5/ని॥	0.012/ సె॥	1.5/ని॥	0.5/ని॥	1.5/ని॥	0	1.5/ ని॥	0.5/ని॥	1.5/ని॥
ఇన్‌కమింగ్	0	1/ని॥	0	1/ని॥	0	1/ ని॥	0	1/ ని॥	0	1/ని॥
ఎస్.ఎమ్.ఎస్ (లోకల్/ఎస్.టి.డి/ఐ.ఎస్.డి)	0.25/0.25/ 5		0.25/0.25/ 5		0.25/0.25/ 5		0.25/0.25/ 5		0.25/0.25/ 5	

	ప్లాన్ - 725 వాయిస్	వీడియో	ప్లాన్ - 799 వాయిస్	వీడియో	ప్లాన్ - 1125 వాయిస్	వీడియో	ప్లాన్ - 1525 వాయిస్	వీడియో	ఆర్.టి.పి.ఎఫ్.ఆర్ 149 వాయిస్	వీడియో
లోకల్ అవుట్ గోయింగ్	0.5/ని॥	1.5/ని॥	0	1.5/ని॥	0	1.5/ని॥	0	1.5/ని॥	0.8/ని॥	1.5/ని॥
యస్.టి.డి. అవుట్ గోయింగ్	0.5/ని॥	1.5/ని॥	0	1.5/ని॥	0	1.5/ని॥	0	1.5/ని॥	0.8/ని॥	1.5/ని॥
ఇన్‌కమింగ్	0	1/ని॥	0	1/ని॥	0	1/ని॥	0	1/ని॥	0	1/ని॥
ఎస్.ఎమ్.ఎస్ (లోకల్/ఎస్.టి.డి/ఐ.ఎస్.డి)	0.25/0.25/ 5		0.25/0.25/ 5		0.25/0.25/ 5		0.25/0.25/ 5		0.25/0.25/ 5	

11 2018 యొక్క బ్లాక్ అవుట్ రోజులు (5 రోజులు): • జనవరి 1 నూతన సంవత్సరం • మార్చి 2 హోలి • నవంబరు 5 దీపావళి ముందు రోజు • నవంబరు 6 దీపావళి రోజు • డిసెంబరు 31 సంవత్సరం చివరి రోజు

12 బి.యస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్ కాల్స్ వర్తించును* — ఫైనాన్షియల్ ఇంప్లికేషన్ (రూ॥)

	ప్లాన్ - 99	ప్లాన్ - 225	ప్లాన్ - 325	ఘర్ వాపసీ ప్లాన్	ప్లాన్ - 525	ప్లాన్ - 725	ప్లాన్ - 799	ప్లాన్ - 1125	ప్లాన్ - 1525	ఆర్.టి.పి.ఎఫ్.ఆర్ 149
ఎ) 100 నిమిషాలు	147	262	377	వర్తించవు	607	862	వర్తించవు	1297	1757	175
బి) 200 నిమిషాలు	235	262	377	వర్తించవు	607	887	వర్తించవు	1297	1757	290
సి) 500 నిమిషాలు	498	476	377	వర్తించవు	607	961	వర్తించవు	1297	1757	635
డి) 1000 నిమిషాలు	937	897	549	వర్తించవు	607	1084	వర్తించవు	1297	1757	1210

For any service details or complaints : Dial our 24 X 7 Mobile Call Centre 1800 180 1503 or 1503 (from BSNL Numbers)

బి.యస్.ఎన్.ఎల్ (తెలంగాణ సర్కిల్) ప్రీ - పెయిడ్ టారిఫ్ ప్లాన్స్

టారిఫ్ ప్లాన్ వివరాలు

క్రమం	సేవల వివరాలు	నేస్తం	పర్ సెకండ్ ప్లాన్	పర్ మినిట్ ప్లాన్	ప్రతిభా ప్లాన్	మైక్రోమాక్స్ ప్లాన్ *	జై జవాన్	అమూల్య
1	ఒకసారి చార్జీలు (MRP ప్లాన్ ఓచర్)	రు. 29	రు. 36	రు. 37	రు. 49	రు. 97	రు. 113	రు. 119
2	ఉచిత కాల్స్ / ఎస్.ఎమ్.ఎస్/ డాటా ట్రాన్స్‌ఫర్, ఏదైనా (ఒకసారి చార్జీతో పొందినవి) రూ॥లలో	ఫ్రీ వాయిస్ కాల్స్ 600 సె బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్ & 600 సె ఇతర నెట్‌వర్క్ SMSలు నెలకు 60 50MB ఫ్రీ డాటా/నెల మొదటి మూడు నెలలకు	లేవు	లేవు	రూ.20 వాడుక ధర . 30 రోజులకు 300 SMS లు & 1GB డేటా /నెలకు చొప్పున 3 నెలలకు	అపరిమిత వాయిస్ కాల్స్ నేషనల్ రోమింగ్ లో పూర్తిస్థాయిలో కూడా (ముంబాయి & ఢిల్లీ మినహాయించి) + అపరిమిత డేటా (5GB తరువాత 80 kbps కు పరిమితం చేయబడుతుంది)+10 SMS లు,28 రోజులకు	2700 సె లోకల్ ఎస్.టి.డి, 2700 సె ఇతర ఎ.పి 30 రోజుల లోగా వినియోగించుకోవచ్చును.	రూ.100 టాక్ వేల్యూ & ఉచిత 10GB డేటా 30 రోజుల లోగా వినియోగించుకోవచ్చును
3	సిమ్ రూ॥ / అకౌంట్ చెల్లుబాటు కాలం రోజులలో	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు
4	టారిఫ్ చెల్లుబాటు కాలం (ప్రారంభ / ప్రచార/ బేస్)	లైఫ్‌టైమ్	180 రోజులు	180 రోజులు	180 రోజులు	365 రోజులు	30 రోజులు	180 రోజులు
5	ప్లాన్ కాలపరిమితి పెరుగుటకు	ప్రతి 180 రోజులకు రూ. 200ల టాప్‌అప్	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా
6	పల్స్ రేటు	1 సె॥	1 సె॥	60 సె॥	1 సె॥	60 సె॥	1 సె॥	1 సె॥

క్రమం	సేవల వివరాలు	ప్లాన్ - 186	ఆర్.టి.పి.ఎఫ్.ఆర్ -199	ప్లాన్ - 429	ప్లాన్ - 485	ప్లాన్ -సిక్సర్	మహా ప్లాన్ - 949	ప్లాన్ మాక్సిమమ్ - 999
1	ఒకసారి చార్జీలు (MRP ప్లాన్ ఓచర్)	రు. 186	రు. 199	రు. 429	రు. 485	రు. 666	రు. 949	రు. 999
2	ఉచిత కాల్స్ / ఎస్.ఎమ్.ఎస్/ డాటా ట్రాన్స్‌ఫర్, ఏదైనా (ఒకసారి చార్జీతో పొందినవి) రూ॥లలో	అపరిమిత వాయిస్ కాల్స్ నేషనల్ రోమింగ్ లో పూర్తిస్థాయిలో కూడా (ముంబాయి & ఢిల్లీ మినహాయించి) + 1GB డేటా/రోజుకు +100 SMS లు/రోజుకు , 28 రోజులకు .	బి.యస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్ పై 2000 సె. ఉచిత వాయిస్ కాల్స్ & 2000 సె.ఆఫ్ నెట్ వాయిస్ కాల్స్ ని 30 రోజులలోగా వినియోగించుకోవచ్చును.	అపరిమిత వాయిస్ కాల్స్ నేషనల్ రోమింగ్ లో పూర్తిస్థాయిలో కూడా (ముంబాయి & ఢిల్లీ మినహాయించి) + 1 GB డేటా/రోజుకు +100 SMS లు/రోజుకు , 81 రోజులకు .	అపరిమిత వాయిస్ కాల్స్ నేషనల్ రోమింగ్ లో పూర్తిస్థాయిలో కూడా(ముంబాయి & ఢిల్లీ మినహాయించి) + 1.5 GB డేటా/ రోజుకు +100 SMS లు/రోజుకు, 90 రోజులకు .	అపరిమిత వాయిస్ కాల్స్ నేషనల్ రోమింగ్ లో పూర్తిస్థాయిలో కూడా (ముంబాయి & ఢిల్లీ మినహాయించి) + 1.5GB డేటా/రోజుకు +100 SMS లు/రోజుకు ,129 రోజులకు.	అపరిమిత వాయిస్ కాల్స్ నేషనల్ రోమింగ్ లో పూర్తిస్థాయిలో కూడా (ముంబాయి & ఢిల్లీ మినహాయించి) + అపరిమిత డేటా (10GB/రోజుకు తరువాత వేగం 40kbps కు పరిమితం చేయబడుతుంది) + 100 SMS లు/రోజుకు ,157 రోజులకు	అపరిమిత వాయిస్ కాల్స్ నేషనల్ రోమింగ్ లో పూర్తిస్థాయిలో కూడా (ముంబాయి & ఢిల్లీ మినహాయించి) + అపరిమిత డేటా (10GB/రోజుకు తరువాత వేగం 40 kbps కు పరిమితం చేయబడుతుంది) +100 SMS లు/రోజుకు , 181 రోజులకు
3	సిమ్ రూ॥ / అకౌంట్ చెల్లుబాటు కాలం రోజులలో	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు	10/7 రోజులు
4	టారిఫ్ చెల్లుబాటు కాలం (ప్రారంభ / ప్రచార/ బేస్)	180 రోజులు	180 రోజులు	180 రోజులు	180 రోజులు	180 రోజులు	365 రోజులు	365 రోజులు
5	ప్లాన్ కాలపరిమితి పెరుగుటకు	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా	ప్లాన్ ఓచర్ ద్వారా
6	పల్స్ రేటు	60 సె॥	1 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥	60 సె॥

7 కాల్ చార్జీలు (ప్రారంభ / ప్రచార / బేస్, ఏదైనా ఉంటే రూ॥)

		నేస్తం వాయిస్	వీడియో	పర్ సెకండ్ వాయిస్	వీడియో	పర్ మినిట్ వాయిస్	వీడియో	ప్రతిభా వాయిస్	వీడియో	మైక్రోమాక్స్ వాయిస్	వీడియో	జై జవాన్ వాయిస్	వీడియో	అమూల్య వాయిస్	వీడియో
(a) లోకల్ (రూ॥)	బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్	0.012/ సె॥	0.04/ సె॥	0.02/ సె॥	0.04/ సె॥	1/ని॥	2/ని॥	0.01 సె॥	0.04/ సె॥	1/ని॥	2/ని॥	0.012/ సె॥	1.5/ని॥	0.012/ సె॥	0.04/ సె॥
	ఇతర నెట్‌వర్క్	0.015/సె॥	0.04/ సె॥	0.02/ సె॥	0.04/ సె॥	1/ని॥	2/ని॥	0.01 సె॥	0.04/ సె॥	1/ని॥	2/ని॥	0.015/ సె॥	1.5/ని॥	0.012/ సె॥	0.04/ సె॥
	ఫిక్స్‌డ్ / బిల్	బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్ 0.012/సె॥ ఇతర నెట్‌వర్క్ 0.015/సె॥	వర్తించవు	0.02/ సె॥	వర్తించవు	1/ని॥	వర్తించవు	0.01 సె॥	వర్తించవు	1/ని॥	వర్తించవు	[illegible]	వర్తించవు	0.012/సె॥	వర్తించవు
(b) యస్.టి.డి (రూ॥)	బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్	0.012/సె॥	0.04/ సె॥	0.024/ సె॥	0.04/ సె॥	1.3/ని॥	2/ని॥	0.01 సె॥	0.04/ సె॥	1/ని॥	2/ని॥	0.012/ సె॥	1.5/ని॥	0.012/సె॥	0.04/ సె॥
	ఇతర నెట్‌వర్క్	0.015/సె॥	0.04/ సె॥	0.024/ సె॥	0.04/ సె॥	1.3/ని॥	2/ని॥	0.01 సె॥	0.04/ సె॥	1/ని॥	2/ని॥	0.015/ సె॥	1.5/ని॥	0.012/సె॥	0.04/ సె॥
	ఫిక్స్‌డ్ / బిల్	బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్ 0.012/సె॥ ఇతర నెట్‌వర్క్ 0.015/సె॥	వర్తించవు	0.024/ సె॥	వర్తించవు	1.3/ని॥	వర్తించవు	0.01 సె॥	వర్తించవు	1/ని॥	వర్తించవు	[illegible]	వర్తించవు	0.012/సె॥	వర్తించవు

		ప్లాన్-186 వాయిస్	వీడియో	ఆర్.టి.పి.ఎఫ్.ఆర్-199 వాయిస్	వీడియో	ప్లాన్-429 వాయిస్	వీడియో	ప్లాన్-485 వాయిస్	వీడియో	సిక్సర్ వాయిస్	వీడియో	మహా-949 వాయిస్	వీడియో	మాక్సిమమ్-999 వాయిస్	వీడియో
(a) లోకల్ (రూ॥)	బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్	1/ని॥	2/ని॥	0.015/ సె॥	0.04/ సె॥	0.50/ని॥	2/ని॥	1/ని॥	2/ని॥	0.50/ని॥	2/ని॥	0.60/ని॥	2/ని॥	0.60/ని॥	2/ని॥
	ఇతర నెట్‌వర్క్	1/ని॥	2/ని॥	0.015/ సె॥	0.04/ సె॥	0.50/ని॥	2/ని॥	1/ని॥	2/ని॥	0.50/ని॥	2/ని॥	0.60/ని॥	2/ని॥	0.60/ని॥	2/ని॥
	ఫిక్స్‌డ్ / బిల్	1/ని॥	వర్తించవు	0.015/ సె॥	వర్తించవు	0.50/ని॥	వర్తించవు	1/ని॥	వర్తించవు	0.50/ని॥	వర్తించవు	0.60/ని॥	వర్తించవు	0.60/ని॥	వర్తించవు
(b) యస్.టి.డి (రూ॥)	బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్	1/ని॥	2/ని॥	0.015/ సె॥	0.04/ సె॥	0.50/ని॥	2/ని॥	1/ని॥	2/ని॥	0.50/ని॥	2/ని॥	0.60/ని॥	2/ని॥	0.60/ని॥	2/ని॥
	ఇతర నెట్‌వర్క్	1/ని॥	2/ని॥	0.015/ సె॥	0.04/ సె॥	0.50/ని॥	2/ని॥	1/ని॥	2/ని॥	0.50/ని॥	2/ని॥	0.60/ని॥	2/ని॥	0.60/ని॥	2/ని॥
	ఫిక్స్‌డ్ / బిల్	1/ని॥	వర్తించవు	0.015/ సె॥	వర్తించవు	0.50/ని॥	వర్తించవు	1/ని॥	వర్తించవు	0.50/ని॥	వర్తించవు	0.60/ని॥	వర్తించవు	0.60/ని॥	వర్తించవు

(c) ఐ.యస్.డి. — ISD టారిఫ్ కొరకు visit : www.bsnl.co.in

క్రమం	సేవల వివరాలు		నేస్తం	పర్ సెకండ్	పర్ మినిట్	ప్రతిభా	మైక్రోమాక్స్	జై జవాన్	అమూల్య	ప్లాన్-186	ఆర్.టి.పి.ఎఫ్.ఆర్-199	ప్లాన్-429	ప్లాన్-485	సిక్సర్	మహా-949	మాక్సిమమ్-999
(d)	ఎస్.ఎం.ఎస్ (రూ॥)	లోకల్	0.5	0.8	0.8	0.4	0.8	06 బియస్ఎన్ఎల్ నెట్‌వర్క్ / 07 ఇతర నెట్‌వర్క్	0.4	0.8	1.0	0.25	0.8	0.25	0.25	0.25
		నేషనల్	0.6	1.2	1.2	0.4	1.2	06 బియస్ఎన్ఎల్ నెట్‌వర్క్ / 07 ఇతర నెట్‌వర్క్	0.4	1.2	1.5	0.35	1.2	0.35	0.35	0.35
		ఇంటర్‌నేషనల్	5	5	5	5	5	5	5	5	5	5	5	5	5	5
8	డాటా (రూ॥)	హోమ్ / రోమింగ్	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB	0.03/10 KB

9 జాతీయ-రోమింగ్ చార్జీలు (రూ॥లలో)

	నేస్తం వాయిస్	వీడియో	పర్ సెకండ్ వాయిస్	వీడియో	పర్ మినిట్ వాయిస్	వీడియో	ప్రతిభా వాయిస్	వీడియో	మైక్రోమాక్స్ వాయిస్	వీడియో	జై జవాన్ వాయిస్	వీడియో	అమూల్య వాయిస్	వీడియో
లోకల్ అవుట్ గోయింగ్	0.8/ని॥	0.05/ సె॥	0.8/ని॥	0.05/ సె॥	0.8/ని॥	2/ ని॥	0.8/ని॥	0.05/ సె॥	0.8/ని॥	2/ ని॥	0.8/ని॥	0.05/ సె॥	0.8/ని॥	0.05/ సె॥
యస్.టి.డి అవుట్ గోయింగ్	1.15/ని॥	0.05/ సె॥	1.15/ని॥	0.05/ సె॥	1.15/ని॥	2/ ని॥	1.15/ని॥	0.05/ సె॥	1.15/ని॥	2/ ని॥	1.15/ని॥	0.05/ సె॥	1.15/ని॥	0.05/ సె॥
ఇన్‌కమింగ్	0.00	0.05/ సె॥	0.00	0.05/ సె॥	0.00	1/ ని॥	0.00	0.05/ సె॥	0.00	1/ ని॥	0.00	0.05/ సె॥	0.00	0.05/ సె॥
ఎస్.ఎం.ఎస్ (లోకల్/యస్.టి.డి./ఐ.ఎస్.డి) (రూ॥)	0.25/0.38/ /5		0.25/0.38/ /5		0.25/0.38/ /5		0.25/0.35/ /5		0.25/0.35/ /5		0.25/0.38/ /5		0.25/0.35/ /5	

	ప్లాన్-186 వాయిస్	వీడియో	ఆర్.టి.పి.ఎఫ్.ఆర్-199 వాయిస్	వీడియో	ప్లాన్-429 వాయిస్	వీడియో	ప్లాన్-485 వాయిస్	వీడియో	సిక్సర్ వాయిస్	వీడియో	మహా-949 వాయిస్	వీడియో	మాక్సిమమ్-999 వాయిస్	వీడియో
లోకల్ అవుట్ గోయింగ్	0.8/ని॥	2/ ని॥	0.0133/ సె॥	0.05/ సె॥	0.5/ని॥	2/ ని॥	0.8/ని॥	2/ ని॥	0.50/ని॥	2/ ని॥	0.60/ని॥	2/ ని॥	0.60/ని॥	2/ ని॥
యస్.టి.డి అవుట్ గోయింగ్	1.15/ని॥	2/ ని॥	0.019/ సె॥	0.05/ సె॥	0.5/ని॥	2/ ని॥	1.15/ని॥	2/ ని॥	0.50/ని॥	2/ ని॥	0.60/ని॥	2/ ని॥	0.60/ని॥	2/ ని॥
ఇన్‌కమింగ్	0.00	1/ ని॥	0.00	0.05/ సె॥	0	1/ ని॥	0.00	1/ ని॥	0	1/ ని॥	0	1/ ని॥	0	1/ ని॥
ఎస్.ఎం.ఎస్ (లోకల్/యస్.టి.డి./ఐ.ఎస్.డి) (రూ॥)	0.25/0.38/ /5		0.25/0.38/ /5		0.25/0.35/ /5		0.25/0.38/ /5		0.25/0.35/ /5		0.25/0.35/ /5		0.25/0.35/ /5	

10 స్పెషల్ బెనిఫిట్స్ ఏదైనా

ప్లాన్	స్పెషల్ బెనిఫిట్స్
నేస్తం	1. తగ్గించబడిన లోకల్ వాయిస్ కాల్స్ చార్జీలు 5 నెంబర్లకు (రూ 0.15/ని బి.ఎస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్ మరియు రూ 0.30/ని ఇతర నెట్‌వర్క్)
పర్ సెకండ్ ప్లాన్	[illegible]
పర్ మినిట్ ప్లాన్	[illegible]
ప్రతిభా ప్లాన్	1. ఒక లోకల్ బి.యస్.ఎన్.ఎల్ నెట్‌వర్క్ నెంబర్ కు అపరిమిత ఉచిత కాలింగ్ 2. ఫుల్ టాక్ విలువ టాప్-అప్ రూ. 200 నుండి రూ.1100 ల టాప్-అప్ లపై మరియు రూ.1500 , రూ.2000 ,రూ.2200 ,రూ.2500 & రూ.3000.
మైక్రోమాక్స్ ప్లాన్	ఈ ప్లాన్ లో ప్రత్యేక STV -97 అనుమతించబడి, FRC - 97 కి వర్తించు ఫ్రీ బీస్ పొందవచ్చును. గమనిక: ఈ ప్లాన్ మైక్రోమాక్స్ భారత్-1 హ్యాండ్ సెట్ కొనుగోలు చేయు వినియోగదారులకు మాత్రమే వర్తించును.
జై జవాన్	1. రెండు BSNL లోకల్ నంబర్స్ మీద వాయిస్ కాల్ చార్జెస్ రూ.0.4 /ని తగ్గించబడ్డాయి . 2. రెండు BSNL నంబర్స్ కు ఉచితంగా రోజుకు 20 ని కలుపబడ్డాయి.
అమూల్య	ఫుల్ టాక్ విలువ టాప్-అప్ రూ. 200 నుండి రూ.1100 ల టాప్-అప్ లపై మరియు రూ.1500 , రూ.2000 , రూ.2200 , రూ.2500 & రూ.3000. నైట్ కాలింగ్ చార్జీలు (రా.9 గం నుండి ఉ 7 గం) ఏ నెట్ కాల్ కైనా@ 25 /ని. లోకల్ /STD .
ప్లాన్ - 186	లేవు
ఆర్.టి.పి.ఎఫ్.ఆర్ -199	లేవు
ప్లాన్ - 429	ఫుల్ టాక్ విలువ టాప్-అప్ రూ. 500 నుండి రూ.1100 ల టాప్-అప్ లపై మరియు రూ.1500 , రూ.2000 ,రూ.2200 ,రూ.2500 & రూ.3000.
ప్లాన్ - 485	లేవు
ప్లాన్ -సిక్సర్	ఫుల్ టాక్ విలువ టాప్-అప్ రూ. 500 నుండి రూ.1100 ల టాప్-అప్ లపై మరియు రూ.1500 , రూ.2000 ,రూ.2200 ,రూ.2500 & రూ.3000.
మహా ప్లాన్ - 949	లేవు
ప్లాన్ మాక్సిమమ్ - 999	లేవు

11 2018 యొక్క బ్లాక్ అవుట్ రోజులు (5 రోజులు): • జనవరి 1 నూతన సంవత్సరం • మార్చి 2 హోలి • నవంబరు 5 దీపావళి ముందు రోజు • నవంబరు 6 దీపావళి రోజు • డిసెంబరు 31 సంవత్సరం చివరి రోజు



స్లెడ్జింగ్‌కు దూరం: అజింక్య రహానె

ముంబయి: తనకు స్లెడ్జింగ్ అంటే ఇష్టముండదని టీమిండియా స్టార్ ఆటగాడు అజింక్య రహానె స్పష్టం చేశాడు. ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రహానె మీడియాతో మాట్లాడాడు. ఇతర క్రికెటర్లతో పోల్చితే తాను కాస్త భిన్నంగా ఉంటానని తెలిపాడు. అయితే మైదానంలో మాత్రం మెరుగ్గా ఆడేందుకు ప్రయత్నిస్తానన్నాడు. ప్రత్యర్థి ఆటగాళ్లను రెచ్చగొట్టాలని తాను ఎప్పుడు భావించనన్నాడు. స్లెడ్జింగ్ అంటే తనకు ఏమాత్రం ఇష్టముండదన్నాడు. సాదాసీదాగా ఉండడమే తనకు ఇష్టమన్నాడు. కాగా, డ్రైవింగ్ చేసేటప్పుడూ కూడా ఎంతో జాగ్రత్తగా ఉంటానన్నాడు. అంతేగాక వాహనం నడిపేటప్పుడూ హారన్ కొట్టనని, అవసరమైతే ముందుండే వాహనం వెళ్లేవరకు అలాగే ఓపికతో వేచి చూస్తానని తెలిపాడు. తప్పనిసరి పరిస్థితి ఎదురైతేనే హారన్ కొడుతానన్నాడు. మరోవైపు శబ్ద కాలుష్యం అంటే కూడా తనకు పడదన్నాడు. డ్రైవింగ్ చేసేటప్పుడూ పూర్తి ఏకాగ్రతతో వ్యవహరిస్తానన్నాడు. కాగా, రానున్న ఐపిఎల్ కోసం ఆతృతతో ఎదురు చూస్తున్నానని, సొంత జట్టు రాజస్థాన్ రాయల్స్ తరపున మళ్లీ బరిలోకి దిగనుండడం ఎంతో ఆనందం కలిగిస్తుందన్నాడు. ఇదిలావుండగా మహారాష్ట్ర రవాణా శాఖ రహదారి భద్రత, శబ్ద కాలుష్యంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న క్రికెట్ మ్యాచ్‌లో రహానెతో పాటు యువరాజ్ సింగ్ తదితరులు పాల్గొంటున్నారు.

అఫ్ఘాన్‌కు ప్రపంచకప్ బెర్త్

కీలక మ్యాచ్‌లో ఐర్లాండ్‌కు షాక్



హరారే : పసికూన అఫ్గానిస్థాన్ జట్టు వచ్చే ఏడాది ఇంగ్లాండ్‌లో జరిగే వన్డే ప్రపంచకప్‌కు అర్హత సాధించింది. శుక్రవారం జరిగిన సూపర్‌సిక్స్ మ్యాచ్‌లో అఫ్గాన్ ఐదు వికెట్ల తేడాతో పటిష్టమైన ఐర్లాండ్‌ను ఓడించి వరల్డ్‌కప్ బెర్త్‌ను దక్కించుకుంది. లీగ్ దశలో వరుసగా మూడు మ్యాచ్‌లు ఓడిన ఆసియా సంచలనం అఫ్గాన్ తర్వాత అసాధారణ ఆటతో వరుస విజయాలు సాధించి ప్రపంచకప్‌కు అర్హత సాధించింది. ఇంతకుముందు విండీస్ కూడా వరల్డ్‌కప్ బెర్త్‌ను దక్కించుకున్న విషయం తెలిసిందే. తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన అఫ్గాన్ మరో ఐదు బంతులు మిగిలివుండగానే 5వికెట్ల నష్టానికి లక్ష్యాన్ని అందుకుంది. వరల్డ్‌కప్‌కు అర్హత సాధించాలంటే కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో ఐర్లాండ్, అఫ్గాన్‌లు అద్భుతంగా పోరాడాయి. అయితే చివరి వరకు నిలకడైన ఆటతో ఆకట్టుకున్న అఫ్గాన్ ప్రపంచకప్ బెర్త్‌ను దక్కించుకుంది. సునాయాస లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన అఫ్గాన్‌కు ఓపెనర్లు మహ్మద్ షాజాద్, గుల్బాదిన్ నైబ్ శుభారంభం అందించారు.ఇద్దరు ఐర్లాండ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ ముం దుకు సాగారు. నైబ్ సమన్వయంతో బ్యాటింగ్ చేయగా, షాజాద్ తన మార్క్ షాట్లతో అలరించాడు. దూకుడుగా ఆడుతూ స్కోరును పరిగెత్తించాడు. ఈ జోడీని విడగొట్టేందుకు ఐర్లాండ్ బౌలర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కీలక ఇన్నిం గ్స్ ఆడిన షాజాద్ 50 బంతుల్లోనే ఆరు ఫోర్లు, మరో రెండు భారీ సిక్సర్లతో 54 పరుగులు చేశాడు. ఇదే క్రమంలో తొలి వికెట్‌కు 86 పరుగులు జోడించాడు. వన్‌డౌన్‌లో వచ్చిన రహమత్ షా నిరాశ పరిచాడు. 12 పరుగులు మాత్రమే చేసి వెనుదిరిగాడు. ఆ వెంటనే నైబ్ కూడా ఔటయ్యాడు. సమన్వయంతో బ్యాటింగ్ చేసిన నైబ్ 91 బంతుల్లో మూడు బౌండరీతో 45 పరుగులు చేశాడు. వీరిద్దరూ వెంటవెంటనే ఔట్ కావడంతో విండీస్ 117 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టా ల్లో పడినట్టు కనిపించింది. ఈ దశలో ఇన్నింగ్స్‌ను కుదుట పరిచే బాధ్యతను సమీవుల్లా తనపై వేసుకున్నాడు. ఇక, జట్టును ఆదుకుంటాడని భావించిన సీనియర్ ఆటగాడు మహ్మద్ నబి 12 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద పెవిలియన్ చేరాడు. అయితే కెప్టెన్ అష్ఘర్‌తో కలిసి సమీవుల్లా ఇన్నింగ్స్‌ను కుదుట పరిచాడు. అయితే 27 పరుగులు చేసిన సమీవుల్లాను మెక్‌కార్తి వెనక్కి పంపాడు.మరోవైపు అష్ఘర్ కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో అఫ్ఘాన్‌ను విజయతీరానికి చేర్చాడు. కీలక ఇన్నింగ్స్ ఆడిన అష్ఘర్ 29 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. నజీబుల్లా జర్దాన్ 17(నాటౌట్) తనవంతు పాత్ర పోషించాడు. ప్రత్యర్థి జట్టులో సిమి సింగ్ అద్భుత బౌలింగ్‌ను కనబరిచి మూడు వికెట్లు పడగొట్టాడు. షాజాద్‌కు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు లభించింది.అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్‌ను ఓపెనర్ పాల్ స్టిర్లింగ్ ఆదుకున్నాడు. అఫ్గాన్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న స్టిర్లింగ్ మూడు ఫోర్లు, ఒక సిక్స్‌తో 55పరుగులు చేశాడు. మరో ఓపెనర్, కెప్టెన్ పోర్టర్‌ఫీల్డ్ (20)తో కలిసి తొలి వికెట్‌కు 53 పరుగులు జోడించాడు. వికెట్ కీపర్ నీల్ ఓబ్రియాన్ 36 పరుగులు సాధించాడు. చివ ర్లో స్టార్ ఆటగాడు కెవిన్ ఓబ్రియాన్ దూకుడైన బ్యాటింగ్‌ను కనబరిచాడు. ధాటి గా ఆడిన కెవిన్ మూడు ఫోర్లు, ఒక సిక్స్‌తో 41పరుగులు చేశాడు.దీంతోఐర్లాం డ్ స్కోరు 209కి చేరింది. అఫ్ఘాన్ జట్టులో రషీద్ ఖాన్ మూడు, దౌలత్ జర్దాన్ రెం డు వికెట్లు పడగొట్టారు. కాగా,ఆదివారం జరిగే ఫైనల్లో విండీస్‌తో అఫ్గాన్ తలపడుతుంది. ఈ రెండు జట్లు ఇప్పటికే ప్రపంచకప్‌కు అర్హత సాధించిన విషయం తెలిసిందే.

ఇంగ్లాండ్ ఘన విజయం

ముంబయి: ముక్కోణపు మహిళల ట్వంటీ–20 క్రికెట్ టోర్నమెంట్‌లో ఇంగ్లాండ్ శుభారంభం చేసింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 8 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించింది. తొలి మ్యాచ్‌లో భారత్‌పై ఆస్ట్రేలియా విజయం సాధించిన విషయం తెలిసిందే. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియాను ఇంగ్లాండ్ బౌలర్లు 149 పరుగులకే కట్టడి చేశారు. కెప్టెన్ రాచెల్ హెన్స్ దూకుడైన బ్యాటింగ్‌తో ఆసీస్‌ను ఆదుకుంది. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన రాచెల్ 45 బంతుల్లోనే 8ఫోర్లు, ఒక సిక్స్‌తో 65 పరుగులు చేసింది. ఓపెనర్ అలీసా హీలి (31), అశిగ్ గార్డ్నర్ (28) తప్ప మిగతావారు విఫలమయ్యారు. ఇంగ్లాండ్ జట్టులో జెని గున్ మూడు, స్కివర్ రెండు వికెట్లు పడగొట్టారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ 17 ఓవర్లలోనే కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. ఓపెనర్లు బ్రియోని స్మిత్ (1), డానిల్లి వ్యాయ్ (18) నిరాశ పరిచారు. అయిఏత వికెట్ కీపర్ టామి బ్యూమౌంట్, నాటలి స్కివర్ దూకుడైన బ్యాటింగ్‌తో జట్టును గెలిపించారు. టామి 44 బంతుల్లోనే 8 ఫోర్లతో 58 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. మరోవైపు ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన స్కివర్ 43 బంతుల్లోనే 10 బౌండరీలు, మరో రెండు సిక్సర్లతో అజేయంగా 68 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ విజయాన్ని అందుకుంది.



ఐపిఎల్ టిక్కెట్ల విక్రయం షురూ!

మన తెలంగాణ/ హైదరాబాద్: క్రికెట్ ప్రేమికులకు శుభవార్త. రానున్న ఐపిఎల్ మ్యాచ్‌ల కోసం హైదరాబాద్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ తన మ్యాచ్‌లకు సంబంధించిన టిక్కెట్ల విక్రయాన్ని శుక్రవారం ప్రారంభించింది. టిక్కెట్లు పొందాలనుకునే వారు sunrisershydreabad.in వెబ్‌సైట్‌లో సంప్రదించాల్సి ఉంటుంది. హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే ఏడు మ్యాచ్‌లకు సంబంధించిన టిక్కెట్లను ఈ వెబ్‌సైట్ ద్వారా అభిమానులకు అందుబాటులో ఉంచారు. అంతేగాక అభిమానుల కోసం ఫ్రాంచైజీ యాజమాన్యం ప్రత్యేక ఆఫర్లను సైతం ప్రకటించింది. సన్‌రైజర్స్‌కు చెందిన జెర్సీని ఐదు నుంచి పది శాతం డిస్కౌంట్‌తో అభిమానులకు అందించేందుకు ముందుకు వచ్చింది. కాగా, ఐపిఎల్ మ్యాచ్‌ల టిక్కెట్ల ధరలను వివిధ కేటగిరీలుగా విభజించారు.

రూ.500, రూ.781.25, రూ.976.56, రూ.1,171.88, రూ.2,734.38, రూ.3,906.25 ధరలతో టిక్కెట్లను విక్రయించనున్నారు. అంతేగాక నగరంలోని 15 ఔట్ లెట్ల ద్వారా కూడా టిక్కెట్లను విక్రయించేందుకు చర్యలు తీసుకున్నారు. కాగా, హైదరాబాద్‌లో తొలి మ్యాచ్ ఏప్రిల్ 9న జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌తో రాజస్థాన్ తలపడుతుంది.

రెండో రోజూ బౌలర్లదే!

● ఆసీస్ 245/9 ● సఫారీతో మూడో టెస్టు



కేప్‌టౌన్: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టులో ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 245 పరుగులు చేసింది. శుక్రవారం రెండో రోజూ కూడా బౌలర్ల హవా కొనసాగింది. శుక్రవారం మరో 11 వికెట్లు పడ్డాయి. 266/8 ఓవర్ నైట్ స్కోరుతో శుక్రవారం రెండో రోజు బ్యాటింగ్ చేపట్టిన సౌతాఫ్రికా 311 పరుగులకు ఆలౌటైంది. ఎల్గర్ 141 పరుగులతో అజేయంగా నిలిచాడు. మరోవైపు రబడా 22 పరుగులు సాధించాడు. కాగా, ఆస్ట్రేలియా బౌలర్లలో కమిన్స్ నాలుగు, హాజిల్‌వుడ్, లియాన్ రెండేసి వికెట్లు పడగొట్టారు. తర్వాత తొలి ఇన్నింగ్స్ చేపట్టిన ఆస్ట్రేలియాకు ఓపెనర్లు మెరుగైన ఆరంభాన్ని ఇచ్చారు. డేవిడ్ వార్నర్ విధ్వంసక ఇన్నింగ్స్‌తో చెలరేగిపోయాడు. సౌతాఫ్రికా బౌలర్లను హడలెత్తించిన వార్నర్ 14 బంతుల్లోనే ఐదు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 30 పరుగులు చేశాడు. అయితే ప్రమాదకరంగా కనిపించిన వార్నర్‌ను రబడా క్లీన్‌బౌల్డ్ చేశాడు. దీంతో 43 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత వచ్చిన బ్యాట్స్‌మెన్ తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరారు. మోర్నీ మోర్కెల్ అద్భుత బౌలింగ్‌తో ఆసీస్‌ను కట్టడి చేశాడు. అతని ధాటికి ఉస్మాన్ ఖ్వాజా (5), కెప్టెన్ స్మిత్ (5) పెవిలియన్ చేరారు. ఒక వైపు వికెట్లు పడుతున్నా మరో ఓపెనర్ బెన్‌క్రాఫ్ట్ పోరాటం కొనసాగించాడు. 14 ఫోర్లతో 77 పరుగులు చేశాడు. షాన్ మార్ష్‌తో కలిసి నాలుగో వికెట్‌కు కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. షాన్ మార్ష్ 28 పరుగులు సాధించాడు. వికెట్ కీపర్ పైన్ 33 పరుగులతో క్రీజులో ఉన్నాడు. మరోవైపు నాథన్ లియాన్ చిరస్మరణీయ బ్యాటింగ్‌తో ఆస్ట్రేలియాను ఆదుకున్నాడు. కీలక ఇన్నింగ్స్ ఆడిన లియాన్ 8 ఫోర్లతో వేగంగా 47 పరుగులు చేశాడు. కాగా, ఈ మ్యాచ్‌లో మోర్నీ మోర్కెల్ టెస్టుల్లో 300వ వికెట్‌ను జమ చేసుకున్నాడు.

రాశి ఫలాలు



యత్నకార్యసిద్ధి. నూతన వ్యక్తులు పరిచయం. శుభ వర్తమానాలు. అదనపు ఆదాయం. సన్నిహితులతో వివాదాల సర్దుబాటు. వాహనసౌఖ్యం. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగస్తులు అనుకోని ప్రమోషన్లు పొందుతారు. కళాకారులకు సత్కారాలు.



స్నేహితులతో తగాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. కొన్ని కార్యక్రమాలు మధ్యలోనే విరమమిస్తారు. అనారోగ్యం. వ్యాపారులు ఆచితూచి ముందుకు సాగాలి. ఉద్యోగస్తులకు చికాకులు. రాజకీయ వర్గాల ప్రయత్నాలలో అవాంతరాలు.



సన్నిహితులతో సఖ్యత. ఇంటిలో శుభకార్యాలు. ఆదాయం సమకూరుతుంది. వస్తులాభాలు. పాత స్నేహితులను కలుసుకుంటారు. వ్యాపారులకు అధిక లాభాలు. ఉద్యోగస్తులకు ఒడిదుడుకులు తొలగుతాయి. కళాకారులకు పురస్కారాలు.



కష్టం తప్ప ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు నెలకొనే సూచనలు. బంధువులతో విభేదాలు. ఆరోగ్య సమస్యలు. వ్యాపారులకు చిక్కులు. ఉద్యోగులకు అదనపు పనిభారం. పారిశ్రామికవేత్తలకు సమస్యలు.



కొత్త విషయాలు తెలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో కష్టసుఖాలు పంచుకుంటారు. దేవాలయ దర్శనాలు. వ్యాపారులకు అంచనాలు నిజం కాగలవు.



కొన్ని సమస్యల నుంచి బయటపడతారు. ఆదాయం ఉత్సాహాన్నిస్తుంది.వస్తులాభాలు. స్నేహితులతో వివాదాలు తీరి ఉపశమనం పొందుతారు. వ్యాపారులకు నూతన పెట్టుబడులు.ఉద్యోగస్తులకు ఒత్తిడులు తొలగుతాయి.



అప్పులు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటిలో వివాదాలు. అనారోగ్యం. చేపట్టిన కార్యక్రమాలలో అవాంతరాలు. ఖర్చులు పెరుగుతాయి. వ్యాపారులు నిదానంగా సాగాలి. ఉద్యోగులకు శ్రమాధిక్యం. పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు.



కొన్ని కార్యక్రమాలు ముందుకు సాగవు. ఆలోచనలు నిలకడగా ఉండవు.ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. బంధువులతో వివాదాలు. వ్యాపారులకు పెట్టుబడులు అందవు. ఉద్యోగులు పైస్థాయి వారితో సమస్యలు ఎదుర్కొంటారు. కళాకారులకు ఒత్తిడులు.



అప్పులు తీరతాయి. ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు. వాహనసౌఖ్యం. కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు. విద్యావకాశాలు. వ్యాపారులకు అధిక లాభాలు. ఉద్యోగులు తమ సత్తా చాటుకుంటారు. పారిశ్రామికవేత్తల ప్రయత్నాలు సఫలం.



కొత్త కార్యక్రమాలు చేపడతారు. బంధువులతో కష్టసుఖాలు పంచుకుంటారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు.బాకీలు వసూలవుతాయి.వ్యాపారులు మరింత ఉత్సాహంగా గడుపుతారు.ఉద్యోగులకు ఉన్నతహోదాలు. రాజకీయవేత్తలకు శ్రమ ఫలిస్తుంది.



కార్యక్రమాలలో ఆటంకాలు. కొత్తగా అప్పులు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. కుటుంబసభ్యులతో తగాదాలు. వ్యాపారులకు నిరుత్సాహం. ఉద్యోగులకు అదనపు పనిభారం. రాజకీయవేత్తలకు పర్యటనలు వాయిదా.



స్నేహితులతో తగాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. కార్యక్రమాలు ముందుకు సాగవు. ఆరోగ్యసమస్యలు. వ్యాపారులకు ఒడిదుడుకులు. ఉద్యోగులకు బాధ్యతలు మీదపడతాయి. పారిశ్రామికవేత్తలకు పర్యటనలు వాయిదా.

అగ్ని ప్రమాదంలో 13మంది మృతి

హోచిమన్ : వియత్నాంలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. హోచిమిన్ నగరంలోని ఓ నివాస సముదాయంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి 13 మంది మృతి చెందారు. మరో 27 మంది తీవ్రంగా గాయపడ్డారు. అగ్నిప్రమాదం జరిగిన మూడు భవనాల్లో 700 అపార్ట్‌మెంట్లు ఉన్నాయని, వీటిని ఆరు సంవత్సరాల క్రితమే నిర్మించారని అధికారులు తెలిపారు. మృతుల్లో ఎక్కువమంది పొగ కారణంగా ఊపిరాడకపోవడంతో భవనం పైనుంచి దూకడంతో తీవ్ర గాయాలపాలై మృతిచెందినట్టు వెల్లడించారు. భవనం కింద వాహనాలు నిలిపి ఉంచే స్థలంలో ఈ ప్రమాదం చోటుచేసుకోవడంతో ప్రమాద తీవ్రత ఎక్కువైందని తెలిపారు. భవనం పైఅంతస్తులో ఉన్నవారిని క్రేన్ల సాయంతో కాపాడారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

600మందిని యాసిడ్‌లో ముంచి చంపాడు

మెక్సికో : 650 మంది హత్యల కేసులకు సంబంధించి మెక్సికో పోలీసులు సంచలన విషయాలు వెల్లడించారు. ఈ కేసులో హత్యా ఆరోపణలు ఎదుర్కొంటున్న శాన్‌టియాగో మెజా లోపెజ్ అలియాస్ సోప్ మేకర్ ఈ హత్యలను చేసినట్లు తెలిపారు. సినాలోవా డ్రగ్ కార్టెల్ అనే డ్రగ్స్ ముఠాలో లోపెజ్ ఒకడు. తనకు అడ్డొచ్చిన 650 మందిని యాసిడ్‌లో ముంచి చంపినట్లు వివరించారు. భారీ డ్రమ్ముల్లో యాసిడ్ ఉంచి అందులో బాధితులను వేసి మూత పెట్టి అతి క్రూరంగా చంపేవాడని చెప్పారు.అలా బాధితుల శరీరాలు యాసిడ్‌లో కరిగిపోగా మిగిలిన పదార్థాలను గుంతల్లో పూడ్చిపెట్టాడని తెలిపారు. 2009లో సోప్ మేకర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతను ఇచ్చిన సమాచారం ప్రకారం ఇప్పటివరకూ 240 మంది బాధితుల ఆనవాళ్లను మెక్సికోలోని పలు ప్రాంతాల నుంచి తవ్వి తీశారు.

వైమానిక దాడుల్లో 37 మంది మృతి

బీరూట్: డమాస్కస్ సమీపంలోని తూర్పుగౌటకు చెందిన అర్బిన్ ప్రాంతంలో గురువారం అర్థరాత్రి రష్యా జరిపిన వైమానిక దాడుల్లో 37 మంది పౌరులు మృతి చెందారు. తిరుగుబాటుదారులుండే ఈ ప్రాంతంలో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చే ముందు రష్యా వైమానిక దాడులు చేసిందని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ తెలిపిం ది. బాంబు దాడుల్లో మంటలు అంటుకోవడం, ఊపిరి ఆడక పౌరులు మృతి చెందినట్లు సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు రమి అబ్దెల్ రహమాన్ తెలిపారు. తూర్పు గౌట ప్రాంతంపై ప్రత్యక్ష దాడుల్లో తమ ప్రమేయాన్ని రష్యా తిరస్కరించింది.

కాబోయే ప్రధాని రాహుల్ గాంధీనే

విలేకర్ల సమావేశంలో ఓవర్సీస్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్రవంత్ పోరెడ్డి



మనతెలంగాణ/మిర్యాలగూడ : 2019 ఎన్నికల్లో రాహుల్ ప్రధాని కావడం తథ్యమని ఓవర్సీస్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్రవంత్ పోరెడ్డి అన్నారు. శుక్రవారం రాజీవ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ గాలి వస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా సమాజాన్ని చైతన్యపరుస్తున్నామని, స్పిరిట్ ఆఫ్ తెలంగాణ అనే వెబ్ పేజీతో టిఆర్‌ఎస్ తీరును నెట్టింట్లో ఉంచుతామన్నారు. పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు. పార్టీ ప్లీనరీ అట్టహాసంగా జరిగిందని, శ్రేణులన్నీ అత్యంత ఉత్సాహంగా ఉన్నాయన్నారు. నాయకత్వ లోపంతో పట్టణానికి నష్టం వాటిల్లిందని, అన్ని విధాల అభివృద్ధి చెందిన మిర్యాలగూడ ప్రాంతాన్ని జిల్లా చేయడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకొస్తే మిర్యాలగూడను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తామన్నారు. ఇటీవల కాలంలో అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యుల పట్ల ప్రభుత్వం అనుసరించిన తీరుపై అమెరికాలో నిరసన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. టిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పార్టీకి రానున్న రోజుల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో ఎన్‌ఎస్‌యూఐ నేషనల్ జనల్ సెక్రటరీ శ్రవణ్ రావు, కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షులు ఎంఎ.కరీం, యువజన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సలీం, మండలాధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, ఆరీఫ్, చిరంజీవి, సత్యనారాయణ, వెంకన్న, పర్వేజ్, భాస్కర్, జాని పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం



మన తెలంగాణ/సూర్యాపేట: ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న దామోదర్‌రెడ్డి కుటుంబంపై తన కోడలు సంధ్య గృహ హింస నిర్భంద కేసును ఈ నెల 16న రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. విచారణలో భాగంగా రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై లవకుమార్ దామోదర్‌రెడ్డి కుటుంబ సభ్యులను స్టేషన్‌కు పిలిపించాడు. వివరణ తెలుసుకుంటూ నే దామోదర్‌రెడ్డిపై ఎస్సై చేయి చేసుకున్నాడు.ఘటన జరిగిన అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్‌లో సిఐ శివ శంకర్‌కు ఫిర్యాదు చేశాడు. ఎస్సై లవకుమార్ కూడా పట్టణ పోలీస్ స్టేషన్‌లో మరో ఫిర్యాదు చేశాడు. రెండు ఫిర్యాదులను స్వీకరించిన సిఐ ఉన్నతాధికారులకు సమాచారం అందించాడు. అదే శాఖ కావడంతో వాస్తవాన్ని విచారణ చేయాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశించారు. వారం రోజులు కావడంతో ఇంత వరకు ఎటువంటి వాస్తవాన్ని తేల్చలేకపోవడంతో శుక్రవారం కుటుంబ సభ్యులతో గొడవ పడ్డట్లు చెప్పారు. తీవ్ర మనస్తాపానికి గురైన దామోదర్‌రెడ్డి మధ్యాహ్నం రెండు గంటలకు డ్యూటీ ఉండడంతో స్టేషన్‌కు వస్తూనే బయట పురుగుల మందు తాగి స్టేషన్‌కు వచ్చినట్లు తెలిపారు.డ్యూటికి వెళ్లే సమయంలో నోటి నుండి నురగలు రావడంతో సమీపంలో ఉన్న కానిస్టేబుల్ దామోదర్‌రెడ్డిని ప్రశ్నించడంతో పురుగుల మందు తాగానని చెప్పాడు. దీనితో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంట నే ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి హైదరాబాద్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపా రు. దామోదర్‌రెడ్డి ఆత్మహత్యకు బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు. దామోదర్‌రెడ్డి కుమారుడు విక్రమ్ రెడ్డి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు.

పంచాయతీ కార్మికుల ధర్నా

మన తెలంగాణ / హైదరాబాద్ : రాష్ట్రంలోని పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, చట్టబద్ధ హక్కులను వెంటనే అమలు చేయాలని పంచాయతీ, మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికు ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చే స్తూ పంచాయతీ, మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు శుక్రవారం యూనియన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధానకార్యదర్శి ఎస్.బాల్‌రాజ్,కార్యదర్శులు బి. చంద్రయ్య, ఎం.డి.యూసుఫ్,పంచాయతీ వర్క ర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.రవిచందర్, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు కె.ఏసురత్నం,కార్యదర్శి పి.శ్రీనివాస్‌తదితరులు ప్రసంగించారు. పంచాయితీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, ఇయస్ఐ, ఇపిఎఫ్, ప్రభుత్వ పండుగ సెలవులు, వారంతపు సెలవులు, చట్టబద్ధ హక్కులు అమలుకు నోచుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎస్.బాల్‌రాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



Printed and published by K Sreenivas Reddy, Printed at M/s. JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press, D-75 & C-52, Industrial Estate (APIE), Balanagar-500037, R.R.Dist., TELANGANA and Published from H.No.12-1-493/VA, Giriprasad Bhavan,Opp:Rajiv Swagruha Offices Complex, Bandlaguda Main Road, Nagole, R.R. Dist. and owned by M/s. Moveon Media Private Limited, **Editor: K. Sreenivas Reddy,** RNI Regn. No.TELTEL/2012/42234, Phone No/Fax:040-27655666, e-mail : editor@manatelangana.org.